# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 231 | ఆదివారం 17 -08 -2025 | పేజీలు : 12 | వెల-3




## కరువు తీరింది



ఖరీఫ్ సాగు పుంజుకుంది

వరుస అల్పపీడనాలతో దంచుతున్న వానలు

24 నుంచి 8.6 శాతానికి తగ్గిన వాన లోటు

సీమలో మెరుగైన వర్షపాతం..

కోస్తాలో జోరుగా వరి నాట్లు

2లో

బంగాళాఖాతంలో వరుస అల్పపీడనాలతో రాష్ట్రంలో జోరుగా వర్షాలు పడుతున్నాయి. భారీ వర్షాలతో కోస్తాంధ్రలో వాన లోటు తీరింది. రాయలసీమలోనూ వర్షపాతం మెరుగైంది. ఖరీఫ్ సాగు ఊపందుకుంది. గతనెలాఖరు వరకు 24 శాతం ఉన్న వాన లోటు ఇప్పుడు 8.6 శాతానికి తగ్గింది. జూన్1 నుం చి ఈ నెల 16 వరకు 316.4 మిల్లీమీటర్ల వాన పడాల్సి ఉండగా, 346.1 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. దీంతో గుంటూరు, కర్నూలు, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో సాధారణం కంటే ఎక్కువగా, నం ద్యాల, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి, విజయనగరం, మన్యం, అల్లూరి, అనకాపల్లి, కాకినాడ, తూర్పుగోదావరి, ఏలూరు, క ృషా?, బాపట్ల,




ఆర్టీసీ బస్సుల్లో మహిళల సందడి

జీరో టికెట్లు అందిస్తున్న కండెక్టర్లు

'స్త్రీ శక్తి'ని సద్వినియోగం చేసుకుంటున్న మహిళలు

జిల్లాలో తొలి రోజు 15వేల మందికి పైగా ప్రయాణం

చిన్నచిన్న సమస్యలున్నా 95 శాతం సక్సెస్

వివరాలు 2లో

సార్..! నేను రోజు మా ఊరి నుంచి ఎమ్మిగనూరుకు వచ్చి.. ఇక్కడి నుంచి పల్లెపల్లెకు వెళ్లి సిల్వరు, ప్లాస్టిక్ సామాన్లు అమ్ముకొని జీవనం సాగిస్తున్నా. ప్రతి రోజూ రూ.150-200 వరకు చార్జీల కోసం ఖర్చు చేయాల్సి వచ్చేది. చంద్రన్న ఉచిత బస్సు ప్రయాణం వల్ల నాకు రోజుకు సగటున రూ.150 చొప్పున నెలకు రూ.4,500 చార్జీల రూపంలో ఆదా అవుతుంది. ఇక నుంచి ఆ డబ్బు కుటుంబ ఖర్చులకు వస్తుంది. చంద్రబాబు చల్లంగుండాలయ్యా..! అంటూ సి.బెళగల్ గ్రామానికి చెందిన సూరమ్మ సంతోషం వ్యక్తం చేశారు. ఆమె ఒక్కటే కాదు.. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం సాగించిన ఏ మహిళను కదిపినా ఉచిత బస్సు ప్రయాణంపై ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

కర్నూలు,నంది పత్రిక

## నేడు పాలకొల్లుకు మంత్రి లోకేశ్



రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆదివారం పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో పర్యటించనున్నారు.

2లో

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆదివారం పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో పర్యటించనున్నారు. జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు కుమార్తె శ్రీజ నిశ్చితార్థ కార్యక్రమంలో మంత్రి లోకేశ్ పాల్గొంటారని మంత్రి నిమ్మల కార్యాలయం తెలిపింది. మంత్రి లోకేశ్‌తో పాటు స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కూడా ఈ కార్యక్రమానికి హాజరవుతారని పేర్కొంది.



బీహార్ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. ఓటర్ల జాబితా నుంచి పేర్లను అక్రమంగా తొలగిస్తున్నారని ఆరోపిస్తూ, దీనిని 'ఓట్‌బందీ'గా అభివరి?స్తూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆందోళన బాట పట్టారు. ఎన్నికల సంఘం (ఈసీ) తీరుకు నిరసనగా ఆయన శనివారం 'ఓట్ అధికార్ యాత్ర'ను ప్రారంభించారు.

## బీహార్ లో 'ఓట్ అధికార్ యాత్ర' చేపట్టిన రాహుల్ గాంధీ

బీహార్‌లో రాహుల్ గాంధీ 'ఓట్ అధికార్ యాత్ర' ప్రారంభం

ఓటర్ల జాబితాలో అక్రమాలపై కాంగ్రెస్ తీవ్ర నిరసన

16 రోజుల పాటు రాష్ట్రంలోని 23 జిల్లాల్లో యాత్ర

యాత్రకు మద్దతు ప్రకటించిన మహాగఠ్‌బంధన్ మిత్రపక్షాలు

ఓట్ల తొలగింపును 'ఓట్‌బందీ'గా అభివరి?చిన విపక్షాలు

రాహుల్ ఆరోపణలను తీవ్రంగా ఖండించిన ఎన్నికల సంఘం

2లో



## సూపర్ సిక్స్... సూపర్ ఫ్లాప్: షర్మిల



ముఖ్యమంత్రి చంద్రబాబు నేత ృత్వంలోని కూటమి ప్రభుత్వంపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఎన్నికల ముందు ఎంతో ఆరాటంగా ప్రకటించిన 'సూపర్ సిక్స్' పథకాలు 'సూపర్ ఫ్లాప్' అయ్యాయని, ఇది ప్రజలను ఘరానా మోసం చేయడమేనని ఆమె ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా, ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. "సూపర్ సిక్స్ సూపర్ హిట్ ఎలా అయ్యింది సీఎం చంద్రబాబు గారూ? 20 లక్షల ఉద్యోగాలు అన్నారు... ఒక్కరికైనా ఇచ్చారా? నెలకు రూ.3 వేల భృతి ఏ ఒక్క నిరుద్యోగికైనా అందిందా? 18 ఏళ్లు నిండిన ఒక్క మహిళకైనా నెలకు

సీఎం చంద్రబాబు ప్రజలను ఘోరంగా మోసం చేశారని షర్మిల ఆరోపణ

ఏడాది పాలనలో హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని ధ్వజం

ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి, మహిళలకు సాయం హామీలు గాలికి

తల్లికి వందనం, రైతు పథకాలకు కోతలు పెట్టారని ఆరోపణ

14 నెలల తర్వాత బస్సు ఫ్రీ ఇచ్చి గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటు

## లచ్చన్న జీవితం ఆదర్శం

గీత కార్మికులకు ఆదరణ

3.0 ద్వారా మోపెడ్లు

హార్టీకల్చర్ కేంద్రంలో తాటి ఉత్పత్తుల తయారీ

లచ్చన్న జయంత్యుత్సవంలో మంత్రి ఎస్. సవిత

2లో



## భారీ వర్షాలున్నాయ్.. జాగ్రత్త!

అన్ని శాఖల అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలి

లోతట్టు ప్రాంతాల ప్రజలను సహాయక శిబిరాలకు తరలించాలి

సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు

2లో

రాష్ట్రంలో భారీ వర్షాలు పడతాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్రాణ, ఆస్తి నష్టం చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్, వికారాబాద్, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందన్న వాతావరణ శాఖ సూచనల మేరకు సీఎం శనివారం ఉదయం ఉన్నతాధికారులతో మాట్లాడారు. వర్షాల ప్రభావం ఎక్కువగా ఉండే జిల్లాల్లో ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బ ృందాలను ముందుగానే మోహరించామని, వారు కలెక్టర్లతో సమన్వయం చేసుకుంటూ సహాయక చర్యలు చేపడతారని తెలిపారు. జిల్లా అధికారులు లోతట్టు ప్రాంతాల్లోని కుటుంబాలను సహాయక శిబిరాలకు తరలించాలని ఆదేశించారు.

# నారీలోకం.. హర్షాతిరేకం..!

స్త్రీశక్తి పేరిట సీఎం చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం ప్రారంభించిన ఉచిత బస్సు ప్రయాణంపై మహిళాలోకం హర్షాతిరేకాలు వ్యక్తంచేస్తుంది. ఆధార్, రేషన్‌కార్డు వంటి గుర్తింపు కార్డు చూపిస్తే.. కండక్టర్లు జీరో టికెట్ ఇస్తున్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించే 'స్త్రీ శక్తి' పథకానికి సీఎం చంద్రబాబు శుక్రవారం సాయంత్రం శ్రీకారం చుట్టారు. జిల్లాలో మంత్రి టీజీ భరత్, ఆయా నియోజకవర్గాల్లో ఎంపీ, ఎమ్మెల్యేలు ప్రారంభించారు. శనివారం ఉదయం నుంచే మహి ళలు పెద్దసంఖ్యలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకున్నారు. క ృషా?ష్టమి సెలవు కావడంతో మహిళా ఉద్యోగుల సంఖ్య తగ్గింది. జిల్లాలో తొలిరోజు దాదాపుగా 15వేల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం సద్వినియోగం చేసుకుంటారని ఆర్టీసీ అధికారులు అంచనా వేస్తున్నారు. ఉచిత బస్సు ప్రయాణంపై 'ఆంధ్రజ్యోతి' క్షేత్రస్థాయిలో పలువురు మహిళలను పలకరించింది. ఎవరిని కదిపినా ఒకటే మాట.. చంద్రన్నా.. నీవు చల్లంగా ఉండాల య్యా..! అంటూ దీవిస్తున్నారు.

**తొలి రోజు చిన్నపాటి ఇబ్బందులు** జిల్లాలో కర్నూలు, ఎమ్మిగనూరు, కోడుమూరు, పత్తికొండ, ఆలూరు, ఆదోని, మంత్రాలయం ఆర్టీసీ బస్టాండుల్లో ఉచిత బస్సు ప్రయాణం అమలు తీరును 'ఆంధ్రజ్యోతి' పరిశీలించింది. పలువురు మహిళలను పలకరించి అమలు తీరు ఎలా ఉందో అడిగి తెలుసుకుంది. తొలిరోజు కావడంతో టికెట్ల జారీ, గుర్తింపు కార్డులు చూపించడంలో చిన్నిచిన్న ఇబ్బందులు తలెత్తినా 95 శాతం సూపర్ సక్సెస్ అయ్యింది. మహిళలు కూడా సంత ృప్తి వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా గ్రామాలు, పట్టణాలకు వెళ్లి కూరగాయాలు, పాలు పెరుగు, దుస్తులు, వంట సామగ్రి.. వంటివి విక్రయిస్తూ జీవనం సాగించే చిరు వ్యాపారాలు చేసే మహిళల్లో రెట్టింపు ఆనందోత్సాహం కనిపించింది. రోజుకు రూ.100-200కు పైగా చార్జీల రూపంలో ఖర్చులు భరించాల్సి వచ్చేది. ఉచిత ప్రయాణం వల్ల నెలకు సరాసరి రూ.2,500 నుంచి రూ.4,500కు పైగా ఆదా అవుతుంది. ఉచిత బస్సు ప్రయాణం రూపంలో ఏడాదికి రూ.25-50వేలు వరకు కూటమి ప్రభుత్వం ఆర్థిక చేయూత అందించినట్లే అని కోడుమూరు మండలం పాలకుర్తి గ్రామానికి చెందిన కూరగాయల వ్యాపారి రామలక్ష్మమ్మ పేర్కొన్నారు. మాది కర్నూలు.. గోనెగండ్ల మండలంలో ఓ గ్రామ సచివాలయంలో పని చేస్తున్నా. రోజు ఆర్టీసీ బస్సులో వెళ్లి రావడం వల్ల రానుపోనూ చార్జీలు రూ.150-200కు పైగా అవుతుంది. గోనెగండ్లలో స్టాప్ లేదంటే ఎమ్మిగనూరు చార్జీ తీసుకోవాల్సి వచ్చేంది. ఉచిత బస్సు ప్రయాణంతో ఎంత తక్కువ కాదన్న రూ.5వేల వరకు ఆదా అవుతుందని, 'స్త్రీశక్తి' మహిళా ఉద్యోగులకు ఓ వరమని సచివాలయ మహిళా ఉద్యోగి ఒకరు పేర్కొన్నారు. అన్ని వర్గాల మహిళలు ఉచిత బస్సు ప్రయాణంపై ఆనందోత్సాహం వ్యక్తం చేశారు.

**నిబంధనలు సడలించి శ్రీశైలం ఘాట్ రూట్లో..** ఘాట్ రూట్లో ఉచిత బస్సు ప్రయాణం లేదనే నిబంధన మొదట్లో పెట్టారు. శ్రీశైలం వెళ్లే మహిళా భక్తులకు ఉచిత ప్రయాణ సౌకర్యం లేదని ఆర్టీసీ అధికారులు తెలిపారు. స్త్రీశక్తి ప్రారంభోత్సవ సభలో మహిళా భక్తులు ఉచితంగా శ్రీశైలం వెళ్లి మల్లన్నను దర్శించుకొని రావొ చ్చని సీఎం చంద్రబాబు ప్రకటించారు. దీంతో నిబంధనలు సడలించి శ్రీశైలం ఘాట్ రూట్లో కూడా భద్రత ద ృష్ట్యా పరిమితి (సీటింగ్ కెపాసిటీ)కి మించకుండా వరకు ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించారు. దీంతో జిల్లాలో ఉచిత ప్రయాణం కల్పించే పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల 231నుంచి 250కి చేరాయి. స్పెషల్ బస్సుల్లో కూడా ఉచిత ప్రయాణం కల్పిస్తారు. క ృషా?ష్టమి సెలవు రోజు కావడంతో తొలిరోజు స్వల్పంగా మహిళా ప్రయాణికుల సంఖ్య తగ్గినా, సరాసరి 15వేల మందికిపైగా ఉచిత ప్రయాణ సౌకర్యం సద్వినియోగం చేసుకున్నారని ఆర్టీసీ ఆర్ఎం శ్రీనివాసులు తెలిపారు. ఉచిత ప్రయాణంపై మహిళలకు అవగాహ న కల్పించారు. కర్నూలు నుంచి ఆదోని, ఎమ్మిగనూరు, మంత్రాల యం, ఆలూరు వెళ్లే ప్రయాణీకులు ముప్పాతిక శాతం ఉన్నారు. కర్నూలు-ఆదోని వయా కోడుమూరు, ఎమ్మిగనూరు మీదుగా నడిపే సింగిల్, టూ, త్రీ స్టాప్ బస్సుల్లో కూడా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తుండడంపై మహిళలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

**గుర్తింపు కార్డులు తప్పనిసరి** 'స్త్రీ శక్తి'లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించేందుకు 250 బస్సులు సిద్ధం చేశాం. అన్నిరకాల సర్వీసు బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం సౌకర్యం ఉంటుంది. ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, ఓటరు గుర్తింపు కార్డుల్లో ఏదో ఒక గుర్తింపు కార్డును మహిళలు తప్పక చూపించాలి. ప్రభుత్వ మహిళా ఉద్యోగులు ఆ సంస్థ ఇచ్చే గుర్తింపు (ఐడీ) కార్డు, విభిన్న ప్రతిభావంతులైన మహిళలు సంబంధిత సంక్షేమ శాఖ ఇచ్చే గుర్తింపు కార్డు చూపించినా అనుమతి ఇస్తారు.

**టి శ్రీనివాసులు, ఆర్ఎం, రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ), కర్నూలు**

రాఘవేంద్ర స్వామి దర్శించుకున్నా ప్రభుత్వం మహిళల కోసం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని కల్పించటం మంచిదే. మొదటి సారి ఉచిత బస్సులో ప్రయాణించి పుణ్యక్షేత్రం మంత్రాలయం రాఘవేంద్ర స్వామిని దర్శించుకున్నాం.

**సౌమ్య, ఆదోని**

**మహిళలకు దక్కిన గౌరవం** ప్రభుత్వం మహిళలకు గౌరవం కల్పించింది. ఉచిత బస్సు పథకం మహిళలకు ఎంతో ఉప యోగ పడుతుంది. ఏదైనా ఆసుపత్రికి వచ్చినా, కుటుంబ అవసరాలకై పట్టణానికి వచ్చినా కూడా ఉచి తంగా రావడం అనేది చాలా ఆనందం వేస్తుంది. బస్సుకి ఇచ్చే చార్జీలకు అయ్యే ఖర్చు పిల్లలకు పండ్లు తీసుకెళ్లొచ్చు.

**సరస్వతి, గోనెగండ్ల**

**చంద్రబాబు మంచి పని..**

ఆడోళ్లకు సీఎం చంద్రబాబు మంచి పని చేశారు. కొడుకులను దుడ్లు అడిగే పని లేదు. మాకేమి ఏదైనా అడ్రస్ కార్డు ఉంటే చాలు. బస్సు ఎక్కుతాము పోయి పని చూసుకుంటాం. మరి అదే బస్సుకు వస్తాం. నాకేం పింఛన్ కూడా వస్తుంది. వారికి నేనే ఇస్తాను. చంద్రబాబు మాట ఇచ్చాడు. దాని ప్రకారం నడుచుకున్నాడు.

# కరువు తీరింది

పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో సాధారణ స్థాయిలో, శ్రీకాకుళం, విశాఖ, కోనసీమ, పశ్చిమగోదావరి, నెల్లూరు జిల్లాల్లో సాధారణం కంటే తక్కువగా వర్షపాతం నమోదయ్యింది.

అయితే వాతావరణ శాఖ ప్రకటించినవిధంగా ఈ నెల 18న ఏర్పడే అల్పపీడనంతో భారీ వర్షాలు కురిస్తే.. అన్ని జిల్లాల్లో వాన లోటు పూర్తిగా తీరిపోతుంది. కాగా ఈ ఏడాది ముందే వచ్చిన నైరుతి రుతుపవనాలు నెల రోజులపైగా మందగించి అన్ని ప్రాంతాల్లో సరైన వర్షాలు పడలేదు. కానీ గత నెలాఖరు, ఈ వారం భారీ వర్షాలు కురవడంతో మెట్ట ప్రాంతాల్లో ఖరీఫ్ సాగు ఊపందుకుం ది.ప్రస్తుతం పత్తి, అపరాలు, వేరుశనగ సాగు పుంజుకుంది. ఎగువ రాష్ట్రాల్లో కురిసిన భారీ వర్షాలకు క ృషా?, గోదావరి, తుంగభద్ర, వంశధార నదులకు వరదలు రావడం, ప్రభుత్వం కాలువల మరమ్మతులు కూడా చేపట్టడంతో చివరి భూములకూ నదీ జలాలు పారుతున్నాయి. దీంతో డెల్టా ప్రాంతాల్లోని మాగాణి భూముల్లో రైతులు వరి సాగు చేపట్టారు.చాలాచోట్ల వరి నాట్లు ముమ్మరంగా వేస్తున్నారు.

# భారీ వర్షాలున్నాయ్.. జాగ్రత్త!

నీటి పారుదల శాఖ అధికారులు, సిబ్బంది రిజర్వాయర్లు, చెరువులు, కుంటల నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ నీటి విడుదలపై ముందుగానే కలెక్టర్లు, క్షేత్ర స్థాయి సిబ్బందికి సమాచారం ఇవ్వాలన్నారు. రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో, లోలెవల్ బ్రిడ్జిలు, కాజ్‌వేలపై నుంచి రాకపోకలు పూర్తిగా నిషేధించాలని పోలీసులు, రెవె న్యూ అధికారులు వాటి సమీపంలో బారికేడ్లు ఏర్పాటు చేసి పర్యవేక్షించాలని సూచించారు. వరద నీరు నిలిచి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదమున్నందున పారిశుధ్య పనులు చేపట్టాలని ఆదేశించారు. వైద్యారోగ్య శాఖ అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. రెవెన్యూ, విద్యుత్తు, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, వైద్యారోగ్య, పురపాలక, పోలీస్, అగ్నిమాపక శాఖలు, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది సమన్వయంతో సాగాలని సూచించారు. కాగా, భారీ వర్షాల నేపథ్యంలో ఆర్ అండ్ బీ శాఖలోని సిబ్బందికి సెలవులు రద్దు చేయాలని అధికారులను మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశించారు.

# బీహార్ లో 'ఓట్ అధికార్ యాత్ర' చేపట్టిన రాహుల్ గాంధీ

ఈ యాత్ర రాష్ట్రవ్యాప్తంగా 16 రోజుల పాటు సాగనుంది.ఆదివారం నుంచి లాంఛనంగా ప్రారంభం కానున్న ఈ యాత్ర 23 జిల్లాల మీదుగా కొనసాగనుంది. ససారామ్‌లో ఈ యాత్రను ప్రారంభించారు. ఈ నిరసన కార్యక్రమానికి మహాగఠ్‌బంధన్ మిత్రపక్షాలు కూడా పూర్తి మద్దతు ప్రకటించాయి. కాంగ్రెస్‌తో కలిసి తాము కూడా ప్రజలను సమీకరిస్తామని ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ తెలిపారు.బీహార్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఈసీ చేపట్టిన ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై విపక్షాలు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి. ఈసీ, బీజేపీతో కుమ్మక్కై ఓట్లను తొలగిస్తోందని ఆగస్టు 7న రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. దీనికి ఆధారంగా కరా?టకలోని మహదేవపుర అసెంబ్లీ సెగ్మెంట్ డేటాను ఆయన ప్రస్తావించారు. అయితే, ఈ ఆరోపణలను ఎన్నికల సంఘం తీవ్రంగా ఖండించింది. అఫిడవిట్ రూపంలో ఫిర్యాదు చేయాలని కోరగా, తాను రాజ్యాంగంపై ప్రమాణం చేసినందున ఆ అవసరం లేదని రాహుల్ బదులిచ్చారు. "ప్రతి వ్యక్తికి ఒక ఓటు అనేది ప్రాథమిక ప్రజాస్వామ్య హక్కు. దానిని కాపాడేందుకే ఈ పోరాటం. రాజ్యాంగ పరిరక్షణ కోసం బీహార్‌లో మాతో కలవండి" అని రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా పిలుపునిచ్చారు. మరోవైపు, తేజస్వీ యాదవ్ ఈ యాత్ర కోసం ఒక ప్రచార గీతాన్ని విడుదల చేశారు. "ఏ ఒక్క ఓటరు పేరు జాబితా నుంచి పోకూడదు. ప్రజల్లో చైతన్యం తేవడమే మా లక్ష్యం" అని ఆయన స్పష్టం చేశారు. బీహార్‌లో 65 లక్షల ఓట్లు తొలగించారని సుప్రీంకోర్టు పేర్కొన్న విషయాన్ని కూడా విపక్షాలు ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాయి.

# సూపర్ సిక్స్... సూపర్ ఫ్లాప్: షర్మిల

రూ.15 వందలు అకౌంట్ లో పడ్డాయా? అన్నదాత సుఖీభవ కింద సొంతగా రూ.20 వేలు ఇస్తామని మాట మార్చారు. కేంద్రం ఇచ్చే రూ.6 వేలతో లింక్ పెట్టారు. 30 లక్షల మంది రైతులకు పథకం దక్కకుండా పంగనామాలు పెట్టారు. తల్లికి వందనం కింద 20 లక్షల మంది బిడ్డలకు పథకంలో కోత పెట్టారు. రూ.15 వేలు ఇస్తామని రూ.13 వేలకు సరిపెట్టారు. మూడు సిలిండర్లు ఎంత మందికి అందుతున్నాయో అర్థంకాని పరిస్థితి! 14 నెలల తర్వాత ఫ్రీ బస్సు అమలు చేసి, సూపర్ సిక్స్ హామీలను ఉద్ధరించామని చెప్పుకోవడం నిజంగా సిగ్గుచేటు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అనడం హాస్యాస్పదం. చంద్రబాబు గారు రాష్ట్ర ప్రజలకు చేసింది ఘరానా మోసం. రాష్ట్రంలో సంక్షేమం సన్నగిల్లింది. అభివ ృద్ధి అటకెక్కింది. సుపరిపాలన కొండెక్కింది. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో హామీలు ఘనం... అమలు మాత్రం అరచేతిలో వైకుంఠం" అంటూ షర్మిల తీవ్రస్థాయిలో విమర్శనాస్త్రాలు సంధించారు.

# జ్ఞాన విస్తరణకు పుస్తకాలు కీలకం

## సమగ్రత లేని విజయం నిజమైనది కాదు

## వీఐటీ 40వ స్నాతకోత్సవంలో సుప్రీం జడ్జి జస్టిస్ మహదేవన్

'జ్ఞాన విస్తరణకు పుస్తకాలు ఎంతో కీలకం.విద్యార్థులు తమ సామర్థ్యాన్ని పెంపొందించుకునేందుకు అభ్యాసాన్ని కొనసాగించాలి' అని సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఆర్.మహదేవన్ సూచించారు.శనివారం వేలూరులోని వేలూరు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (వీఐటీ) 40వ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ...'వీఐటీ తన విద్య,పరిశోధన,పరిపాలనా విధుల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అనుసంధానించింది.డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం,తిరుక్కురళ్ గురించి ప్రస్తావించిన విషయాన్ని ఉటంకిస్తూ..నిపుణులుగా మారడానికి విలువల పరిజ్ఞానం చాలా అవసరం. సమగ్రత లేని విజయం నిజమైన విజయం కాదు' అని అన్నారు.

**అవినీతి నిర్మూలనకు విద్యార్థులు పోరాడాలి:కులపతి విశ్వనాథన్** 'భారత జీడీపీలో 6 శాతం విద్యకు కేటాయించాలన్నది దీరకాలిక డిమాండ్.ప్రస్తుతం జీడీపీలో కేవలం 3 శాతం మాత్రమే వ్యయం చేస్తున్నారు.కేంద్రం తన రూ.55 లక్షల కోట్ల బడ్జెట్‌లో విద్యకు కేవలం 2.5 శాతం మాత్రమే కేటాయిస్తోంది' అని వీఐటీ వ్యవస్థాపకులు, చాన్స్‌లర్ డాక్టర్ జి.విశ్వనాథన్ అన్నారు.కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆయన మాట్లాడుతూ, 'ప్రస్తుతం ఉన్నతవిద్యలో 4.3 కోట్ల మంది విద్యార్థులు చేరారు.కొత్త విద్యావిధానం 50 శాతం స్థూల నమోదు నిష్పత్తి సాధించడం లక్ష్యంగా పెట్టుకుంది. దీని వలన విద్యార్థుల సంఖ్య 8 కోట్లకు పెరుగుతుంది.పన్ను ఎగవేత వల్ల ఏటా రూ.8-9 లక్షల కోట్లు, అవినీతి వల్ల రూ.6 లక్షల కోట్లు కోల్పోతున్నాం. ఈ సమస్యలను నిర్మూలించడానికి విద్యార్థి సమాజం పోరాడాలి' అని పిలుపునిచ్చారు.



కార్యక్రమానికి గౌరవ అతిథిగా టైమ్స్ ఆఫ్ ఇండియా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శివకుమార్ సుందరం, వీఐటీ ఉపాధ్యక్షులు శంకర్ విశ్వనాథన్,శేఖర్ విశ్వనాథన్, జీవీ సెల్వం, ట్రస్టీ రమణి బాలసుందరం, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంధ్య పెంటారెడ్డి, అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ కాదంబరి ఎస్.విశ్వనాథన్,ఉపకులపతి వీఎస్ కాంచన భాస్కరన్, అసోసియేట్ వైస్ చాన్స్‌లర్ పార్థసారథి మల్లిక్, రిజిస్ట్రార్ టి.జయభారతి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేశారు.పీహెచ్‌డీ డిగ్రీ పొందిన వారిలో తమిళనాడు పోలీస్ అకాడమీ డైరెక్టర్ డీజీపీ సందీప్ రాయ్ రాథోడ్ కూడా వుండడం విశేషం.

# తిరుమలలో శ్రీవాణి భక్తుల నిరసన



## రోడ్డుపై బైఠాయించి టికెట్లు ఇవ్వాలని డిమాండ్

శ్రీవాణి ట్రస్టు టికెట్లు జారీ చేయాల్సిందేనంటూ శనివారం తిరుమలలో భక్తులు నిరసనకు దిగారు. రోడ్డుపై బైఠాయించి ఆందోళన వ్యక్తం చేశారు. వరుస సెలవుల నేపథ్యంలో శ్రీవారి దర్శనం కోసం తిరుమలకు భక్తులు పోటెత్తారు. శ్రీవాణి టికెట్ల కోసం కూడా భారీగా భక్తులు తిరుమలలోని అన్నమయ్య భవనం వద్దకు చేరుకున్నారు. రోజూ ఉదయం శ్రీవాణి టికెట్లు కేటాయించి సాయంత్రానికి దర్శనం చేయిస్తున్న విషయం తెలిసిందే. అయితే శుక్రవారం రద్దీ అధికమైన క్రమంలో రాత్రి 11.30 గంటలకే టోకెన్లు జారీ ప్రారంభించి శనివారం వేకువజామున 2 గంటల వరకు టికెట్లు జారీ చేశారు. ఈ క్రమంలో 2.30 గంటల తర్వాత వచ్చిన భక్తులకు 800 టికెట్ల కోటా పూర్తయిందని, తిరిగి ఆదివారం రావాలంటూ సిబ్బంది సూచించారు. దీంతో ముందుగా టికెట్లు ఎలా కేటాయిస్తారని, తాము పిల్లలతో రోడ్లపై ఉన్నామంటూ భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. టికెట్ల కోటా పెంపు సాధ్యం కాదని, అందరు సర్వదర్శనానికి వెళ్లాలంటూ భద్రతా సిబ్బంది సూచించడంతో కొంతమంది భక్తులు అన్నమయ్య భవనం ముందున్న రోడ్డుపై బైఠాయించి టికెట్లు ఇవ్వాల్సిందేనని పట్టుబట్టారు. విజిలెన్స్, పోలీసు అధికారులు బలవంతంగా వారిని పంపాల్సి వచ్చింది. ఈ సందర్భంగా సీఐ శ్రీరాముడు ఏదైనా ఫిర్యాదులుంటే రాతపూర్వకంగా ఇవ్వాలని, ఉన్నతాధికారుల ద ృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని భక్తులకు సూచించారు. అంతకుముందు టికెట్ల కోసం కౌంటర్ వద్దకు వెళ్లే క్రమంలో శ్రీవాణి భక్తుల మధ్య స్వల్ప తోపులాట జరిగింది.

# లచ్చన్న జీవితం ఆదర్శం

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న తన జీవితాంతం పాటుపడ్డారని మంత్రి సంజీవరెడ్డిగారి సవిత అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు గౌతు లచ్చన్న 116వ రాష్ట్ర స్థాయి జయంత్యుత్సవం విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సవిత, పలువురు మంత్రులు, ప్రజా ప్రతినిధులు గౌతు లచ్చన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ.. త్వరలో ఆదరణ 3.0 పథకాన్ని ప్రారంభించనున్నామని, ఈ పథకం ద్వారా గీత కార్మికులకు మోపెడ్, ద్విచక్ర వాహనాలు అందజేయబోతున్నామని తెలిపారు.గౌతు లచ్చన్న స్ఫూర్తితో బీసీల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపట్టామన్నారు. అందుకే బీసీలందరూ ముఖ్యమంత్రి చంద్రబాబుకు అండగా నిలవాలని సూచించారు.గీతకార్మికులకు తాటి చెట్లు ఎక్కడానికి అధునాతన పరికరాలు అందజేయనున్నామన్నారు. రంపచోడవరంలోని హార్టీకల్చర్ పరిశోధనా కేంద్రంలో నూతన తాటి ఉత్పత్తులు తయారుచేసి, గీత కార్మికులకు ఉపాధి, ఆర్థిక వ ృద్ధి మరింత పెంచేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు సవిత తెలిపారు. గౌతు లచ్చన్నతో తమ కుటుంబానికి ఎంతో అనుబంధం ఉందని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. 2018లో సీఎం చంద్రబాబు తోటపల్లి ప్రాజెక్ట్‌కు గౌతు లచ్చన్న పేరు పెట్టారని గుర్తు చేశారు.రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ.. బీసీల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న చిత్త శుద్ధికి ఈ కార్యక్రమమే నిదర్శనమని పేర్కొన్నారు. ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. వైసీపీ పాలనలో గౌతు శిరీషపై ఎన్నో కేసులు పెట్టినా ఆమె భయపడకుండా పోరాటం చేశారని గుర్తుచేశారు. టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ..ప్రజల కోసం, సమాజం కోసం పాటుపడిన వ్యక్తులను ప్రజలు గుర్తుంచుకుంటారన్నారు.విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) మాట్లాడుతూ.. ఆచార్య ఎన్‌జీ రంగాను పార్లమెంటు సభ్యునిగా శ్రీకాకుళంలో నిలబెట్టి గెలిపించిన వ్యక్తి లచ్చన్న అని తెలిపారు.గౌతు లచ్చన్న మనవరాలు, శాసనసభ్యురాలు గౌతు శిరీష మాట్లాడుతూ..ప్రజా పోరాటాలు చేసిన నాయకులు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు.చిన్నప్పుడు తాను తాత దగ్గర పెరగడం వల్ల.. ఆయన ఆశయాలు, ఆలోచనలు తనపై ప్రభావం చూపించాయని తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్, శాసనసభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు, శాసనసభ్యులు కాగిత క ృష? ప్రసాద్, వర్ల కుమార్ రాజా, పితాని సత్యనారాయణ, మాజీ మంత్రి కేఈ ప్రభాకర్, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

**సర్దార్ గౌతు లచ్చన్నకు సీఎం, లోకేశ్ నివాళి** స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ గౌతు లచ్చన్న జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి సీఎం చంద్రబాబు పూలమాల వేసి నివాళు లర్పించారు. హైదరాబాద్‌లోని నివాసంలో సీఎంతోపాటు, మంత్రి లోకేశ్ కూడా లచ్చన్నకు నివాళు లర్పించారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో లచ్చన్న జయంతిని ఘనంగా నిర్వహించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు లచ్చన్నకు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ చిరంజీవులు, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



# కొల్లేరుకు వరద

బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో కొద్దిరోజులగా కురు స్తున్న వర్షాలకు కొల్లేరులో వరద ఉధ ృతి పెరిగింది. గతం లో ఎన్నడూ లేని రీతిలో కొల్లేరుకు ఎగువ 64 డ్రెయిన్ల నుంచి పెద్దఎత్తున వరద నీరు రావడంతో కొల్లేరు ఉగ్ర రూపం దాల్చింది. దీంతో మండవల్లి మండలంలోని కొల్లేటి లంక గ్రామాలకు ప్రధాన రహదారి అయిన పెద్దఎడ్లగాడి వద్ద పెనుమాకలంక ఆర్అండ్‌బీ రహదారి శనివారం ఉదయానికే మూడుచోట్ల వరద నీటిలో చిక్కుకోవడంతో రాకపోకలు నిలిచాయి. వరదనీటి ఉధ ృతితో మణు గూలూరులంక, పెనుమాకలంక, నందిగామలంక, శ్రీరామ్‌నగర్, ఇంగిలిపాకలంక, నుచ్చుమిల్లి, తక్కిళ్లపాడు, పుల్లపర్రు గ్రామాలకు ముంపు పొంచి ఉంది. కైకలూరు మండలంలో కొల్లేటికోటలోని సర్కారు కాలువ ఉధ ృతంగా ప్రవహిస్తోంది. ఆటపాక పక్షుల కేంద్రం వద్ద పోల్‌రాజ్ డ్రెయిన్ పొంగడంతో ఏలూరు రూరల్ మండలం కోమటి లంకకు రాకపోకలు నిలిచిపోయాయి. డ్రెయిన్‌పై ఆ గ్రామ స్థులు నిర్మించుకున్న తాత్కాలిక రహదారి కొట్టుకు పోవడంతో నాటుపడవలపై రాకపోకలు సాగిస్తున్నారు. ఎగువ నుంచి మరో రెండు, మూడు రోజుల పాటు భారీగా వరద నీరు సరస్సులోకి వచ్చిచేరుతుందని భావిస్తున్నారు.

**అర్ధరాత్రి దంచి కొట్టిన వర్షం** బంగా ళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో జిల్లాలో అక్కడక్కడా వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. జిల్లాలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం అర్ధరాత్రి కుంభవ ృష్టి వర్షం కురి సింది. దీంతో పల్లపు ప్రాంతాలు జలమయం అయ్యాయి. పోలవరం మండలంలో ఏటిగట్టుకి ఇరువైపులా ఉన్న గూటాల, కొత్తపట్టిసీమ, పట్టిసీమ, పోలవరం పంచాయతీల్లో డ్రెయినేజీ వ్యవస్థ లేక నీరు ఇళ్లల్లోకి చేరడంతో గ్రామస్థులు ఇబ్బందులకు గురయ్యా రు. పోలవరం బెస్తావీధి, కమ్మర గూడెం, మెయిన్ బజార్‌లో రోడ్లపై నీరు నిలిచింది. కొవ్వాడ కాలువ, కడమ్మ కాలువ, తానాలకుంట కాలువ, జిల్లేళ్లగూడెం కాలువలు పొంగి ప్రవ హించాయి. కొవ్వాడ కాలువ జలాలు పట్టిసీమ అవుట్‌ఫాల్ స్లూయిజ్ ద్వారా, కడెమ్మ కాలువ జలాలు కడెమ్మ స్లూయిజ్ ద్వారా గోదావరిలోకి కలుస్తు న్నాయి. గత 24 గంటల్లో జిల్లాలో అత్యధికంగా కుక్కు నూరు మండలంలో 68.8 మిల్లీమీటర్లు వర్షపాతం నమో దైంది. జిల్లాలో సరాసరి వర్షపాతం 6.5 మి.మీ నమోదైంది. పోలవరంలో 45, వేలేరుపాడు 32.2, బుట్టాయిగూడెం 14, కొయ్యలగూడెం 8.4, జంగారెడ్డిగూడెం 6.8, కామవరపుకోట 2.6, జీలుగుమిల్లి 2 మి.మీ వర్షపాతం నమోదైంది. శనివారం కూడా పలు ప్రాంతాల్లో వర్షం కురి సింది. కాగా ఈనెల 18 నుంచి మరో అల్పపీడనం ఏర్పడ నున్నట్టు ఇప్పటికే వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది.

# ట్రాక్టర్ నడిపి సందడి చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.






## నంద్యాలలో లో అన్నదాత సుఖీభవ ట్రాక్టర్ ర్యాలీ. అన్నదాతకు అండగా కూటమి పాలన ఉంటుంది మంత్రి ఎన్ఎండి ఫరూక్.

పల్లె వెలుగు నంద్యాల. అన్నదాతకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని . సంక్షోభంలోనూ సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా చంద్రన్న పాలన కొనసాగుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం నిధులను మంజూరు చేయడంతో శనివారం మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆధ్వర్యంలో స్థానిక టేక్కే మార్కెట్ యార్డ్ నుంచి శ్రీనివాస్ సెంటర్ మీదుగా సంజీవనగర్ గేట్ మున్సిపల్ ఆఫీస్ నుంచి పద్మావతి నగర్ రోడ్డు వరకు రైతులు ట్రాక్టర్లతో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారని , సుమారు 200 ట్రాక్టర్లతో నంద్యాలలోని టేక్కే మార్కెట్ యాడ్ నుంచి ర్యాలీ ప్రారంభించారని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ చంద్రన్న పవన్ అన్న నరేంద్ర మోడీ సుఖీభవ' అంటూ ట్రాక్టర్ల ర్యాలీపై హోరెత్తించారని. ఎన్నికల హామీ నిలబెట్టుకుని అన్నదాత సుఖీభవ పథకం కింద తొలివిడతగా రూ.7వేలు చొప్పున జమ చేసిన సీఎం చంద్రబాబుకు, కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు అన్నారు. 'వైసీపీ పాలనలో రైతులు అడుగడునా దగా పడ్డారని, అన్నదాతకు ఇచ్చిన మాట మేరకు సీఎం చంద్రబాబునాయుడు ధాన్యం కొనుగోలు సమయంలో 24 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేశారని చెప్పారు . వరి, అరటి, మామిడి, మొక్కజొన్న సాగు చేసిన రైతులను ఆదుకుంటున్నామని . అన్నదాత సుఖీభవ పథకం అమలుతో రైతుల్లో పండుగ వాతావరణం నెలకొంది అన్నారు. 15 నుంచి మహిళలకు ఉచిత స్త్రీ బస్సు పథకాన్ని కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిందని తెలిపారు. అనంతరం ట్రాక్టర్ ర్యాలీ విజయవంతం చేసిన రైతులందరికీ మరియు నియోజకవర్గ మండలాల కూటమి నాయకుల కు, కార్యకర్తలకు, నాయకులకు, అభిమానులకు మంత్రి ఫరూక్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , నంద్యాల మండల కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి , గోస్పాడు మండల కన్వీనర్ తులసీశ్వర్ రెడ్డి , నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు , కేసీ కెనాల్ చైర్మన్ చాబోలు ఇలియాస్ లతో పాటు మండల పార్టీ అధ్యక్షులు, గ్రామ టిడిపి అధ్యక్షులు, నంద్యాల టిడిపి కౌన్సిలర్లు , మాజీ కౌన్సిలర్లు , పట్టణ నాయకులు కూటమి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమం, అభివృద్ధే సీఎం చంద్రబాబు ద్యేయం.

## ఎన్నికల్లో ఇచ్చిన మరో హామీ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం నెరవేర్చిన ఉమ్మడి ప్రభుత్వం.




పల్లె వెలుగు నంద్యాల. ఎన్నికల్లో ఇచ్చిన మరో హామీ మహిళలకు ఆర్ టి సి బస్సు ప్రయాణం నేటి నుంచి అమలు చేస్తూ నెరవేర్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని, మహిళా సంక్షేమం సీఎం ద్యేయమని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి శనివారం నంద్యాల జిల్లా ప్రజలకు శ్రీ కృష? జన్మాష్టమి శుభాకాంక్షలు చెబుతూ అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే మహిళలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చిందనీ తెలిపారు. మహిళా సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా ఉచిత గ్యాస్, తల్లికి వందనం, ఉచిత ఆర్ టి సి బస్సు ప్రయాణం తదితర పథకాలను మహిళలకు అందించామన్నారు. ప్రభుత్వ పథకాలు మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, మహిళా పక్షపాతి సీఎం చంద్రబాబు అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కొనియాడారు..

## 28వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి. సిపిఐ




పల్లె వెలుగు నంద్యాల. ఆగస్టు నెలలో 20 నుండి 25 వరకు ఒంగోలులో జరిగే సిపిఐ రాష్ట్ర 28వ మహాసభలను జయప్రదం కోరుతూ నంద్యాల సిపిఐ కార్యాలయంలో సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో గోడ పత్రికలను విడుదల చేయడం జరిగిందని , సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శులు భూమని శ్రీనివాసులు, లక్ష్మీదేవి, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు, మహిళా సమాఖ్య పట్టణ కన్వీనర్ సుశీలమ్మ తెలిపారు. అనంతరం సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 28వ రాష్ట్ర మహాసభలు ప్రకాశం జిల్లా ఒంగోలులో జరుగు తున్నాయి అని , ఈ మహాసభల్లో ఆర్థిక రాజకీయ సామాజిక అంశాలపై. ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై, దేశ సమైక్యత సమగ్రత కోసం, విభజన హామీల అమలు కోసం, పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి కోసం, పారిశ్రామిక అభివృద్ధి, విద్యార్థి , యువజన, శ్రామిక, మహిళ, దళిత , మైనార్టీల సమస్యలపై ఉద్యోగ, ఉపాధ్యాయ, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, స్కీమ్ వర్కర్ల, సమస్యల పరిష్కారం భవిష్యత్తు ఉద్యమ కార్యచరణ రూపొందించుకొని సమరశీల పోరాటాలకు సమయాత్త మై తుందుకు మహాసభలు వేదిక కానున్నాయని అన్నారు . ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మహిళా సమాఖ్య నాయకులు హుస్సేన్నా, సుబ్బరాయుడు, రమేష్, నాగార్జున, సుభాష్, జాన్, పద్మావతి, సరస్వతి, రమీజాబీ, బి సరస్వతి, ఉమాదేవి, రంగన్న తదితరులు పాల్గొన్నారు.

# బాలకృష్ణులతో బాల అకాడమీలో సందడి.




పల్లె వెలుగు నంద్యాల రూరల్. నంద్యాల పట్టణంలోని బాల అకాడమీ రవీంద్ర హై స్కూల్ నందు శ్రీకృష? జన్మాష్టమిని పురస్కరించుకొని విద్యార్థుల చేత శ్రీకృష? వేషధారణ వేయించి ద్వారకను తలపించేలా పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో పాఠశాల కరస్పాండెంట్ రవీంద్రనాథ్ మరియు ప్రిన్సిపల్ మాధవీ లత , ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రవీంద్రనాథ్ సార్ మరియు మాధవీ లత మాట్లాడుతూ శ్రీ శోభకృతు సంవత్సర దక్షిణాయన శ్రావణ బహుళాష్టమి కృత్తిక నక్షత్రం నాలుగో పాదం బుధవారం నాడు అర్ధరాత్రి యదువంశంలో దేవకి వసుదేవుల పుత్రునిగా శ్రీకృష?డు జన్మించాడు. బాలకృష?డు దిన దిన ప్రవర్ధ మానమగుచు తన లీలా వినోదులచే బాల్యం నుండి అడుగడుగునా భక్తులకు జ్ఞానోపదేశం చేస్తూ వచ్చినాడు. ఈ బాలకృష?డు ఇంటింటా తన స్నేహితులతో వెన్న ముద్దలు దొంగలిస్తూ వెన్నదొంగగా ముద్ర వేసుకున్నాడు.అలా వెన్నముద్దల దొంగతనంలో కూడా మానవులకు అందని దేవరహాస్యం ఉంది. వెన్న జ్ఞానానికి సంకేతంగా చెబుతారు. పెరుగును మదించగా మదించగా కానీ వెన్న లభ్యం కాదు కదా! అట్టి తెల్లని వెన్నను తాను తింటూ ఆ అజ్ఞానం అనే నల్లటి కుండను బద్దలు కొట్టి మానవులలో జ్ఞానజ్యోతిని వెలిగించడమే కృష? సందేశంగా భావించాలి అని చెప్పారు.

అలాగే చిన్నారి చేష్టలలో మరో సందేశాన్ని చెప్తారు. గోపికలు కుండలలో ఇండ్లకు నీళ్లను యమునా నదిలో నుండి తీసుకుని వెళుతూ ఉంటే రాలని విసి చిల్లుపెట్టేవాడట అని తెలిపారు. అలా ఆ కుండ మానవ శరీరము అనుకుంటే ఆ కుండలోని నీరు ఆ అహంకారం కారిపోతేనే గాని జీవికి ముక్తి లభించదని ఇలా వారి లీలలలోని ఆంతర్యాన్ని గుర్తు చేసుకున్నారు. ఒక చిన్నతనం నుండి అనేక మంది రాక్షసులను సంహరిస్తూ దుష్ట శిష్ట రక్షణ కావిస్తూ కురుపాండవ సంగ్రామంలో అర్జునునకు రథసారధి అయ్యి అర్జునునిలో ఏర్పడిన అజ్ఞానాంధకారాన్ని తొలగించుటకు విశ్వరూపాన్ని చూపించి గీతను బోధించి తద్వారా మానవాళికి జ్ఞానామృతాన్ని ప్రసాదించాడు. కృష? తత్వాన్ని కొనయాడి చెప్పుటకు వెయ్యి తలలు కలిగిన ఆదిశేషులకే సాధ్యం కాదని విద్యార్థులకు వివరించారు ఇంతటి గొప్ప కృష? భగవానుని జ్ఞానబోధతో మానవుడు తనలో ఉన్నటువంటి జ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవాలని అజ్ఞానాంధకారాన్ని పోగొట్టుకోవాలని విద్యార్థులకు సూచించారు. చిన్నారులు కృష?డు, బలరాముడు మరియు గోపికల వేషదారణలతో అందరిని అబ్బురపరిచారు.

## దొర్నిపాడు లోకృష్ణ జయంతి ఉత్సవ వేడుకలు



దొర్నిపాడు ఆగస్టు 16 పల్లె వెలుగు న్యూస్ మండల కేంద్రమైన దొర్నిపాడు గ్రామంలో యదువంశ సంభూతుడైనటువంటి శ్రీక ృష? పరమాత్ము నియొక్క జయంతి ఉత్సవ వేడుకలను దొర్నిపాడు గ్రామానికి చెందినయాదవ కులం సోదరులు శని ,ఆదివారం రెండు రోజులు ఈ ఉత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ విశ్వా వసు నామ సంవత్సరం శ్రావణమాసం బహుళ అష్టమి 16వ తేదీ నుండి 17వ తేదీ వరకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారి తెలిపారు, శనివారం ఉదయం 5 గంటలకు గోపూజ 6 గంటలకు స్వామివారి నిలుపుదల, ఏడు గంటలకు భవద్గీత పారాయణము, 10 గంటలకు స్వామివారి సకుటుంబ సమేత సామూహిక పూజ కార్యక్రమాలు, అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణలు, ఉన్నట్లు వారు తెలిపారు రాత్రి 8 గంటల నుండి 10 గంటల 30 నిమిషాల వరకు స్వామివారి సన్నిధిలో భజన కార్యక్రమాలు ఉంటాయన్నారు, 17 తేదీ ఉదయం 7 గంటల నుండి ఎనిమిది గంటల వరకు స్వామివారి పూజా కార్యక్రమాలు 10 గంటల నుండి ఉట్టి కొట్టేకార్యక్రమం మధ్యాహ్నం భోజన కార్యక్రమం సాయంత్రం మూడు గంటల నుండి స్వామివారి గ్రామోత్సవ కార్యక్రమాన్నిచెక్కభజనతో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు శనివారం పురోహితులు ఇంద్రకంటి శశికాంత్ శర్మచే పూజా కార్యక్రమాలు నిర్వహించారు పూజా కార్యక్రమాల్లో గ్రామానికి చెందినచెలు%శీ% గారిలక్ష్మీ నరసింహ యాదవ్ దంపతులు సారమేకల హుసేనిదంపతులు బత్తులనాగేంద్ర సునీత దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో దొర్నిపాడు గ్రామ ప్రజలు భక్తులు యాదవ సోదరులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# శ్రీకృష్ణుని గీతాబోధనలు నేటి సమాజానికి మార్గదర్శకాలు.

## శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలలో పాల్గొన్న మంత్రి ఎన్ఎండి ఫరూక్.

పల్లె వెలుగు నంద్యాల రూరల్. శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నంద్యాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పద్మావతి నగర్ లో ఉన్న శ్రీకృష? దేవాలయం నందు శ్రీ కృష? భగవాన్ సేవాసమితి వారు నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పాల్గొన్నారు . ఈ సందర్భంగా యాదవ సంఘం ప్రతినిధులు , నాయకులు శ్రీకృష? దేవాలయం నుంచి ఉట్టి ఊరేగింపు ప్రారంభించారు. అందంగా అలంకరించిన ట్రాక్టర్‌పై శ్రీకృష? భగవానుడి ప్రతిమను ఉంచి పట్టణ ప్రధాన వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. యువత, పిల్లలు భజనలు, కోలాటాలు, నృత్యాలతో సందడి చేశారని. చిన్నారులు రాధాకృష?ల వేషధార ణలతో ఆకట్టుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ముందుగా అందరికీ శ్రీకృష? జన్మాష్టమి వేడుకల సందర్భంగా శు భాకాంక్షలు తెలియజేశారు. జ్ఞానం, మోక్షం, బ్రహ్మం, ఆధ్యాత్మికం గురించి అదుతేంగా చెప్పిన భగవాన్ శ్రీకృష?ని గీతాబోధనలు నేటి సమాజానికి మార్గదర్శకాలని పేర్కొన్నారు. మానవుడు తన జీవితంలో ఎదుర్కొనే ప్రతి సంఘటనకు భగవద్గీత ద్వారా ధర్మమార్గం చూపించిన శ్రీ కృష?డి మార్గం సమసమాజానికి, సర్వమానవ సంక్షేమానికి ఎంతగానో తోడ్పడుతాయన్నారు. శ్రీ కృష?ని దివ్యమైన ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సిరి సంపదలతో ఆనందంగా జీవించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వాకా శివశంకర్ యాదవ్ , వాకా వరప్రసాద్ యాదవ్ , విజయ గౌరీ యాదవ్ , పృథ్వీరాజ్ యాదవ్ , చంద్రుడు , పార్థసారథి , మెట్ల శ్రీనివాసరావు , హరి , ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వం నిరుపేదలకు ఇంటి స్థలాలు పంపిణీ చేయాలి .


### ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం .




పల్లె వెలుగు నంద్యాల. నంద్యాల జిల్లాలోని 29 మండలాలు ,పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఇంటి స్థలాలు పంపిణీ చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం నాగేశ్వరావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎన్జీవోస్ కాలనీలోని నర్సింహయ్య భవనం నందు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న అధికార ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఇంటి స్థలాలు లేని పేదలకు వెంటనే స్థలాలు పంపిణీ చేయాలని గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెట్లు స్థలాలు ఇచ్చి గృహ నిర్మాణం చేపట్టి పేదలకు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. అదేవిధంగా ఇప్పటికే ఏర్పడిన జగనన్న కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, అసంపూర్తిగా ఉన్న బిల్డింగులకు సకాలంలో బిల్లులు చెల్లించాలని ఆయన తెలిపారు. అలాగే పేదలకు నష్టం కలిగించే విద్యుత్ స్మార్ట్ మీటర్స్ ను తక్షణమే రద్దు చేయాలని , విద్యుత్ బారాలు తగ్గించి పేదలను ఆదుకోవాలని వారు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వీటి అమలు కు పూనుకోవాలని లేనిపక్షంలో పేదలతో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శులు నరసింహ నాయక్, ఎం సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షులు బాలయ్య, పకీర్ సాహెబ్ పాల్గొన్నారు.

## కొండాపురం సహకారసంఘం అధ్యక్షురాలుగా వెంకటేశ్వరమ్మప్రమాణస్వీకారం


దొర్నిపాడు ఆగస్టు 16 పల్లె వెలుగు న్యూస్ దొర్నిపాడు మండలంలోని కొండాపురం సహకారపరపతి సంఘం అధ్యక్షురాలుగ కె.వెంకటేశ్వరమ్మ, డైరెక్టర్లుగ పి శివశంకర్ రెడ్డి ,సి, శ్రీనివాసులచేత సీ,ఈ,వో,బేగ్ అధ్యక్షతన శనివారం సహకార సంఘం భవనం నందు ప్రమాణ స్వీకారం చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సహకార సంఘం అధ్యక్షులుగ,డైరెక్టర్లుగమమ్మలను నియమించినందుకు ఆం ్లగడ్డ శాసన సభ్యురాలు భూమా అఖిలప్రియకుమాసంఘం తరఫునప్రత్యేకంగకృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు, గ్రామ ప్రజలు, రైతుల,సహకార సంఘండైరెక్టర్ల సహకారంతో సంఘం అభివృద్ధికి కృషి చేస్తా మన్నారు, ఈ కార్యక్రమంలో సి,శివారెడ్డి ,డీలర్ శివుడు , నాగలింగేశ్వర్ రెడ్డి,పవన్ కుమార్ రెడ్డి,పిఅంకిరెడ్డికె.వి కొండారెడ్డి ,ప్రతాపరెడ్డి వెంకటసుబ్బయ్య, సిబ్బంది ఆనంద్ రెడ్డి, జమాల్ ,టిడిపి నాయకులు కార్య కర్తలు పాల్గొన్నారు



# నంద్యాల గడివేముల రహదారిపై ప్రమాదకరంగా మారిన ఇనుప చువ్వలు .



పల్లె వెలుగు దినపత్రిక గడివేముల నంద్యాల జిల్లా గడివేముల మండల పరిధిలోగల కోరటమద్ది గ్రామ సమీపంలో ఉన్న వంతెనపైన ప్రమాదకరంగా మారిన ఇనుప చువ్వలు,ప్రతి నిత్యము వందలాది వాహనాలు ఈ వంతెన పై ప్రయాణం చేయవలసి వస్తుంది ప్రమాదము పొంచి ఉంది అని గుర్తించిన కూడా పట్టించుకోని అధికారులు. ప్రతిరోజు బస్సులలో ఆటోలలో కార్లలో బైకుల మీద ప్రతిరోజు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్ళవలసి వస్తున్నది ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొన్నది, జిందాల్ పరిశ్రమలకు సంబంధించిన భారీ వాహనాలు కూడా ఈ వంతెనపైన నిత్యము లోడుతో ప్రయాణం చేయవలసి ఉంటుంది కానీ చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న ఆర్ అండ్ బి అధికారులు, ప్రమాదాలు జరిగి అవకాశం ఎక్కువగా ఉన్న కానీ ఇంతవరకు ఎవరు పట్టించుకోకపోవడం అధికారుల నిర్లక్ష్యమో తెలియాల్సి ఉంది, ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు సంబంధిత అధికారులు వంతెన పై ప్రమాదంలో పొంచి ఉన్న ఇనుప చూవ్వలను సరిచేసి (తొలగించి ) ప్రమాదం నుండి కాపాడవలసిన బాధ్యత ఎంతైనా ఉందని ప్రజలు చర్చించుకుంటున్నారు..



# బురద దారిలో బిక్కుబిక్కుమంటూ...

# బురదమయంగా నిట్రవట రోడ్డు







**అధ్వానంగా నిట్రవట దారులు**

**పడి లేస్తూ పాఠశాలలకు వెళుతున్న విద్యార్థులు**

**ఎన్నో ఏళ్లుగా వేధిస్తున్న రోడ్డు సమస్య**

**ప్రజాప్రతినిధులు, అధికారులకు**

**మొరపెట్టుకున్నా ఫలితం శూన్యం**

హొళగుంద. పల్లె వెలుగు ఆగస్టు 16 హాలహర్వి మండలంలోని నిట్రవట దారులు అధ్వానంగా ఉన్నాయి. ఇటీవల కురిసిన వర్షాలకు బురదమయంగా తయారైంది. గ్రామంలోని రామలింగేశ్వర స్వామి దేవాలయం దారి బుద్రమయంగా మారింది. గ్రామం నుంచి పచ్చరపల్లి, బాపురం గ్రామాలకు ఈ దారి గుండానే ప్రయాణిస్తారు. బురదమయంగా మారిన ఈ మార్గం గుండా రాకపోకలకు సాగించడానికి గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కనీసం ద్విచక్ర వాహనాలు కూడా రాకపోకలు సాగించే అవకాశం లేకుండా ఉందని వాహనచోదకులు వాపోతున్నారు. ఈ గ్రామంలో రామలింగేశ్వర స్వామి దేవాలయంనికి రహదారి సౌకర్యం లేదు. ప్రస్తుతం ఉన్న మట్టి రోడ్డు గోతులతో అధ్వానంగా ఉంది. ఇటీవల కురిసిన వర్షాలకు బురదమయంగా తయారైంది. దీంతో రోగులను ఆస్పత్రికి తరలించాలన్నా గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

విద్యార్థులు బురదలో నడుచుకుంటూ పాఠశాలలకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. వర్షాలు కురుస్తున్నప్పుడు వీరు వెళ్లలేని పరిస్థితి ఉంది. భారీ వర్షాలు కురిస్తే ఈ రెండు గ్రామాల ప్రజలు మట్టి రోడ్డులో వెళ్లే అవకాశం లేక ఇళ్లకే పరిమితం అవుతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి తమ గ్రామంలో పక్కా రోడ్డు నిర్మించాలని వారు కోరుతున్నారు.

# రీ వెరిఫికేషన్ లో 171 మంది డిజేబుల్ పెన్షన్ల తొలగింపు

బండి ఆత్మకూరు నంది పత్రిక ఆగస్టు 16: ప్రభుత్వ పింఛన్లు పొందేందుకు వాళ్లకు ఎలాంటి అర్హతలు లేవు. అయినప్పటికీ దొంగ సర్టిఫికెట్లు స ృష్టించుకుని ప్రభుత్వ సొమ్మును తేరగా తింటూ వచ్చారు. ఈ విషయాన్ని గుర్తించిన కూటమి ప్రభుత్వం రీవెరిఫికేషన్ కు ఆదేశాలు ఇవ్వడంతో వెరిఫికేషన్ లో అక్రమంగా పెన్షన్ పొందుతున్న వారి పేర్లు అనర్హులుగా గుర్తించారు. రీ వెరిఫికేషన్ లో తమ పేర్లను తొలగించారని భవిష్యత్తులో తాము పెన్షన్లు పొందే అవకాశం ఉండదని తెలిసి కూడా కొందరు వ్యక్తులు తేలు కుట్టిన దొంగల్లా ఉండిపోతున్నారు. బండి ఆత్మకూరు మండలంలో బుద్ధిమాంద్యము( డిజేబుల్ )వికలాంగులకు సంబంధించిన పింఛన్లను నాలుగు నెలల క్రితం ప్రత్యేక వైద్య బ ృందం 485 మంది ని విచారించడం జరిగింది. ఇందులో 303 మంది తిరిగి పింఛన్లను పొందేందుకు అర్హత సాధించారు. వ ృద్ధాప్య పింఛన్లకు సంబంధించి 27 మంది కన్వర్ట్ అయ్యారు. మండలంలో అక్రమంగా పెన్షన్లు పొందుతున్న వారిని గుర్తించి 171 మందిని అనర్హులుగా ప్రకటించారు. రాజకీయ నాయకుల అండతో దొంగ సర్టిఫికెట్లు స ృష్టించుకుని అక్రమంగా పింఛన్లు పొందుతున్న వ్యక్తులకు కూటమి ప్రభుత్వం ప్రత్యేకంగా విచారణ జరిపించి సరైన గుణపాఠం చెప్పింది. తమ పేర్లను తొలగించారు అన్న విషయం ఎక్కడ బయటపడిపోతుందోనని తెలిసి చాలామంది వ్యక్తులు మౌనంగా ఉండి పోతున్నారు. డిజేబుల్ పెన్షన్లను పొందుతున్న వారిలో మరో 17 మంది రివెరిఫికేషన్కు వెళ్లలేదని అధికారులు గుర్తించారు. వీరంతా ఈ నెల 18న రీ వెరిఫికేషన్ కొరకు నంద్యాల గవర్నమెంట్ ఆసుపత్రికి వెళ్లాల్సి ఉంటుందని ఈ మేరకు 15 మందికి నోటీసులు జారీ చేసినట్టు ఇంచార్జి ఎంపీడీవో రామ క ృష?వేణి తెలియజేశారు.

# నంద్యాలలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



నంద్యాల. ఆగస్ట్ 16 . (పల్లె వెలుగు ):నంద్యాలలో ఘనంగా శ్రీ క ృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు.శ్రీ క ృషా?ష్టమి వేడుకలలకు ముఖ్య అతిధి మంత్రి ఫరూక్ వారి తనయుడు ఫిరోజ్ ,తాతిరెడ్డి తులసి రెడ్డి,భారతీయ జనతా పార్టీ నంద్యాల జిల్లా ప్రసిడెంట్ అభిరుచి మధు పాల్గొన్నారు.వెన్న ముద్ద వేలంలో.... 85,000/ వేలకు బోధనం గంగమ్మ యాదవ్ కుమారులు బోధనం చెంద్ర శేఖర్ యాదవ్ బ్రదర్దక్కించుకున్నరు.శ్రీక ృష? మందిరం పద్మావతి నగర్ నంద్యాల ఈ కార్యక్రమం లోపార్థసారథి క ృష?, వాకా శివశంకర్ యాదవ్, ప ృథ్వీ రాజ్ యాదవ్,విజయ చెంద్రుడు యాదవ్, బోధనం చేంద్ర శేఖర్ యాదవ్, విజయ గౌరి యాదవ్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బుసకాని యాదవ్యాదవులుమరియు శ్రీ క ృష? భక్తులు మొదలగు వారు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.



# చంద్రబాబు నాయకత్వంలోనే రాష్ట్రం అభివృద్ధి..





## రాష్ట్ర మంత్రి టి.జి భరత్

**కర్నూలు మార్కెట్ యార్డు నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి**

**రాష్ట్రంలో పేరొందేలా మార్కెట్ యార్డును తీర్చిదిద్దాలి.. రాష్ట్ర మంత్రి టి.జి భరత్**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం ఎంతో అభివ ృద్ధి చెందుతోందని రాష్ట్ర మంత్రి టి.జి భరత్ అన్నారు. కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డు నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా మార్కెట్ యార్డు సెక్రటరీ విజయలక్ష్మి.. ఛైర్మన్గా గోల్కొండ అజ్మత్ బీతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఆ తర్వాత వైస్ ఛైర్మన్ శేషగిరి శెట్టి, డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం మంత్రి టి.జి భరత్ మాట్లాడారు. తనను నమ్ముకున్న క్యాడర్కు తప్పకుండా న్యాయం చేస్తానని చెప్పారు. టిడిపి మైనారిటీ టౌన్ ప్రెసిడెంట్ హమీద్ తన గెలుపు కోసం క ృషి చేశారన్నారు. ఆయనకు ఇచ్చిన మాట ప్రకారం అజ్మద్ బీ కి ఛైర్మన్ పదవి ఇవ్వడం జరిగిందన్నారు. అన్నీ కలిసి రావడం వల్ల ఈ కొత్త కమిటీ ఏర్పడిందన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన సమయంలో ఎంత ఆనందం కలిగిందో.. ఈ ఛైర్మన్ పదవి వీరికి రావడం వల్ల అంతే సంతోషంగా ఉందని మంత్రి చెప్పారు. కొత్త కమిటీకి ఆయన శుభాకాంక్షలు తెలియజేసి.. మార్కెట్ యార్డు అభివ ృద్ధి కోసం క ృషి చేయాలని ఆయన కోరారు. గతంలో ఈ ఛైర్మన్, వైస్ ఛైర్మన్, డైరెక్టర్ల పోస్టులు డబ్బులకు అమ్ముకునే వారన్నారు. తన దగ్గర అలాంటివి ఉండవన్నారు. కష్టపడిన వారికి తప్పకుండా న్యాయం చేస్తానని చెప్పారు. కర్నూలు ప్రజలకు సేవ చేసేందుకు తాను రాజకీయాల్లోకి వచ్చినట్లు చెప్పారు. తమను ముస్లింలకు దూరం చేసేందుకు కొందరు కుట్రలు పన్నుతారన్నారు. తాము మాత్రం కుల, మత బేధాలు లేకుండా అందరినీ ఒకేలా చూస్తామన్నారు. ఇందుకు నిదర్శనమే ముస్లిం అయిన అజ్మద్ బీకి ఛైర్మన్ పదవి రావడం అన్నారు. ప్రజలు ఇది గుర్తుంచుకోవాలని మంత్రి చెప్పారు. తమ ప్రభుత్వం ఒకవైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే మరోవైపు రాష్ట్రాన్ని అభివ ృద్ధిని చేస్తుందన్నారు. తమ ప్రభుత్వం మరో రెండు దశాబ్దాల పాటు ఇలాగే కొనసాగితే ప్రజలు కోరుకున్నవన్నీ నెరవేర్చుతామన్నారు. చంద్రబాబు నాయుడు లాంటి విజనరీ లీడర్ ఇంకెక్కడా దొరకరని చెప్పారు. చంద్రబాబు నాయకత్వం, ఎన్డీయే ప్రభుత్వం రాష్ట్రానికి ఎంతో అవసరమని తెలిపారు. ఇక ప్రతిపక్ష పార్టీ నాయకులకు ఎలా మాట్లాడాలో ఇప్పటికీ తెలిసిరాలేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వయస్సును ఉద్దేశించి చేస్తున్న వ్యాఖ్యలు ఎంతో బాధాకరమన్నారు. ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్కు భారీగా పెట్టుబడులు వస్తున్నట్లు తెలిపారు. రిలయన్స్ కంపెనీ 1600 కోట్లతో పెట్టుబడులు పెడుతోందన్నారు. ఇప్పటికే ఉన్న జైరాజ్ ఇస్పాట్ స్టీల్ ఫ్యాక్టరీ కూడా తమ వ్యాపారాన్ని విస్తరించబోతుందన్నారు. ఈ ప్రాంత వాసులకు తప్పకుండా ఇక్కడ ఉద్యోగావకాశాలు దక్కుతాయని మంత్రి టి.జి భరత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ఆదోని మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు, ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ ఆకెపోగు ప్రభాకర్, బొందిలి కార్పొరేషన్ ఛైర్మన్ విక్రమ్ సింగ్, టిడిపి నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్, జనసేన నాయకులు అర్షద్, బీజేపీ నాయకులు సూర్య, టిడిపి మైనారిటీ సిటీ ప్రెసిడెంట్ హమీద్, కార్పొరేటర్లు, బూత్ ఇంచార్జీలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు చెరువులో పడి రెండు ఎద్దులు, రైతు మృతి.





రుద్రవరం. పల్లె వెలుగు : మండలంలోని ఆలమూరు గ్రామ సమీపంలో ఉన్న శిల బోయిన చెరువులో ప్రమాదవశాత్తు పడి రెండు ఎద్దులు రైతు గోవిందదిన్నె హుస్సేన్ భాష ( 42) మ ృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తులు వివరాల మేరకు హుస్సేన్ భాష గ్రామ సమీపంలో ఉన్న పంట పొలాలలో వ్యవసాయ పనులు చేసి ఇంటికి తిరిగి వస్తున్న సమయంలో దారి పక్కలో ఉన్న శీల బోయిన చెరువులో ఎద్దులను శుభ్రం చేసేందుకు బండితో సహా చెరువు లోకి వెళ్లి ఎద్దులను శుభ్రం చేస్తుండగా నీటిలో శబ్దం కావడంతో ఎద్దులు ఒక్కసారిగా బెదిరి చెరువు లోపల ఉన్న పెద్ద గుంతలోకి బండితో సహా వెళ్లాయి అన్నారు. దీంతో రైతు హుస్సేన్ భాషతో సహా ఎద్దులకు ఊపిరాడక అక్కడికక్కడే మ ృతి చెందాయి అన్నారు. ఇది గమనించిన పంట పొలాలలో ఉన్న రైతులు అక్కడికి చేరుకొని చెరువులో ఉన్న పెద్ద గుంతలోచిక్కుకొని మ ృతి చెందిన ఎద్దులను రైతును బయటకు తీశారన్నారు. మ ృతునికి భార్య పర్వీన్, ఇద్దరు కుమార్తెలు కుమారుడు ఉన్నారన్నారు.

**సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎస్సై మహమ్మద్ రఫీ.** శిల బోయిన చెరువులో ప్రమాదవశాత్తు పడి మ ృతి చెందిన ఎద్దులు రైతు హుస్సేన్ భాషను ఎస్సై మహమ్మద్ రఫీ పరిశీలించారు. ప్రమాదం జరిగిన తీరును అక్కడ ఉన్న రైతులను అడిగి తెలుసుకున్నారు. మ ృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మ ృతుని భార్య పర్వీన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

# శ్రీ సంతాన వేణుగోపాలస్వామి దేవస్థానంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**శ్రీకృష్ణ గోపికా వేషధారణలో సందడి చేసిన చిన్నారులు.**

**ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు.**







రుద్రవరం: పల్లె వెలుగు : రుద్రవరం మండల కేంద్రంలో శనివారం క ృషా?ష్టమి సందరరేగా స్థానిక శ్రీ సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేశారు. ఆలయ అర్చకులు నిత్య త ృప్త దాస్ మరియు ఆలయ ధర్మకర్త గుండా వేణుగోపాల్ ఆద్వర్యంలో ఉదయం స్వామి వారికి పంచామ ృతాభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులకు అర్చన కార్యక్రమం నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. సాయంత్రం చిన్నారులు శ్రీక ృష? మరియు గోపిక వేషధారణ ధరించి సందడి చేశారు. అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. ఉట్టి కొట్టే కార్యక్రమం లో భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం భక్తులు హరేక ృష? నామ జపం చేస్తూ ప్రత్యేక భజనలు చేశారు. మహిళలు పిల్లలు హరేక ృష? నామ జపం చేస్తూ న ృత్యం చేశారు. అనంతరం వేణుగోపాల స్వామి వారికి దూప దీప హారతులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో రుద్రవరం మండల గ్రామ మరియు పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సిద్దాపురం ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి 3.5 కేజీల వెండి గద సమర్పణ**



ఆదోని అర్బన్ పల్లె వెలుగు ఆగస్టు 16 ఆదోని మండలం జాలిమంచి సమీపంలోని శ్రీ సిద్దాపురం ఆంజనేయస్వామి ఆలయంలో శ్రావణమాసం నాలుగో శనివారం ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి హాజరై, స్వామివారి క ృప కోసం పూజలు చేశారు. స్వామివారి ఆశీస్సులతో ప్రజలకు సకల ఐశ్వర్యాలు ప్రసాదించాలని ప్రార్థించారు.ఈ సందఠరేగా సాయి ప్రసాద్ రెడ్డి కుటుంబ తరఫున సుమారు రూ.3.51 లక్షల విలువగల 3.5 కిలోల వెండి గదను ప్రత్యేకంగా తయారు చేసి, ఆలయ పూజారుల సమక్షంలో గ్రామస్థుల మధ్య స్వామివారికి సమర్పించారు. స్వయంగా పూజల్లో పాల్గొని, గదను సమర్పించిన అనంతరం ఆయన కుటుంబం, నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు కోసం ఆంజనేయస్వామి ఆశీర్వాదాలు కోరారు. జాలిమంచి గ్రామ ప్రజలు సాయి ప్రసాద్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని, నియోజకవర్గ ప్రజలకు మరింత సహాయం అందించాలని ఆంజనేయస్వామిని ప్రార్థించారు. ఆలయంలోని ఈ ప్రత్యేక పూజలకు స్థానికులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామి దర్శనం చేసుకున్నారు.

# ఘనంగా శ్రీ గోకులకృష్ణ దేవాలయంలో కృష్ణ జయంతి ఉత్సవ వేడుకలు

ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు 16 పల్లె వెలుగు ఆళ్లగడ్డ పట్టణంలోని శ్రీ గోకుల్ క ృష? దేవాలయంలో అంగరంగ వైభవంగా క ృషా?ష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. భక్తులతో దేవాలయం కిటకిటలాడింది భక్తులు స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని కాయ కర్పూరం సమర్పించుకున్నారు. క ృషా?ష్టమి సందఠరేగా గోకుల క ృష? దేవాలయంలో స్వామివారికి విశేషాలంకరణలతో పూజలతో అభిషేకాలు నిర్వహించారు స్వామివారికి పంచామ ృతాలు మహా మంగళ హారతి అలాగే సాయంత్రం పట్టణంలో స్వామి వారి గ్రామోత్సవం,ఉట్టి కొట్టే కార్యక్రమము ఘనంగా జరిగాయి. యాదవ సంఘం అధ్యక్షులు విజయభాస్కర్ మాజీ కౌన్సిలర్ గొర్రెల సంక్షేమ శాఖ వైస్ చైర్మన్ గుర్రప్ప యామారపు వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# మోదీ నియంత వైఖరి నశించాలి

**ఆదోని అర్బన్ పల్లె వెలుగు ఆగస్టు 16..** దేశంలో మోదీ ప్రభుత్వం నియంత వైఖరి పాలన నశించాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామాంజినేయులు అన్నారు.శనివారం ఏఐవైఎఫ్ కార్యాలయంలో సిపిఐ పట్టణ కార్యదర్శి టి.వీరేష్ ఆధ్వర్యంలో సిపిఐ 28వ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందరరేగా రామాంజనేయులు మీడియాతో మాట్లాడుతూ బీజేపీ సొంత పార్టీతో కేంద్రంలో అధికారంలోకి రాలేదని చంద్ర బాబు, నితీష్ కుమార్ అండదండలతో అధికారంలోకి వచ్చారన్నారు. దేశంలో ఉన్న అన్ని వ్యవస్థలు ఎన్నికల కమిషన్ తో పాటు స్వతంత్రంగా పాలన చేసేటువంటి వ్యవస్థలన్నిటిని మోదీ గుప్పెట్లో పెట్టుకుని,ప్రతిపక్ష పార్టీలను భయపెట్టి నియంత వైఖరి పాలనా సాగిస్తున్నారన్నారు. బీహార్ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో గెలుపొందడానికి 65 లక్షల ఓటర్లు జాబితాను తొలగించడం జరిగిందని, బెంగళూరు నగరంలో లక్ష ఓటర్లు దొంగ ఓట్లను చేర్పించి పార్లమెంటు స్థానాన్ని బిజెపి గెలిచినట్లు సాక్షాత్తు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాహుల్ గాంధీ ఆధారాలతో బయటపెట్టిన మోడీ ఇప్పటిదాకా నోరు విప్పడం లేదన్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో 30 నియోజకవర్గాల్లో ఓట్లను రిగ్గింగ్ చేసి అధికారంలోకి వచ్చారని విమర్శించారు. మహారాష్ట్ర మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో ఇదే వైఖరితో అధికారంలోకి రావడానికి సుప్రీంకోర్టు ఎన్నికల కమిషన్ కి స్పష్టమైన ఆధారాలు ఇవ్వడం జరిగిందన్నారు.విదేశాల బ్యాంకులలో ఉన్న నల్లధనాన్ని వెలికి తీసి,ప్రజలకు రూ,,15 లక్షలు ఖాతాలో జమ చేస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ఏమైందని తీశారు.ఏటా 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామని నమ్మబలకిన విషయం ఏమైందని విమర్శించారు. రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ తో పట్టణంలో రెండు సెంట్లు గ్రామాల్లో మూడు సెంట్లు ఇంటి స్థలం ఇచ్చి ఆరు లక్షలు ఇంటి నిర్మాణానికి ఇస్తామని బాబు ఇచ్చిన హామీ ఏమైంది అన్నారు.మంత్రి వర్గ విస్తరణ చేశారు గాని పేదలకు ఉపాధి చూపడం లేదన్నారు. రాయలసీమ ప్రాంతానికి చంద్రబాబు హయాంలో మరోసారి అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు రాయలసీమ ప్రజల దొంగలని పోతిరెడ్డిపాడు ప్రాజెక్టు నుంచి ప్రతిరోజు లక్ష క్యూసెక్కుల నీటిని దోచుకుంటున్నారని ఆరోపణ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. 25 నుంచి 30 వేల క్యూసెక్కుల నీటు కూడా పారడం లేదన్నారు.వ ృధాగా వేల క్యూసెక్కుల నీళ్లు సముద్రంలో కలిసిపోతున్నాయని, రాయలసీమ ప్రాంతంలో రిజర్వాయర్లు నిర్మాణం చేపట్టి కరువు ప్రాంతం నుంచి శాశ్వత పరిష్కారం చూపాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికులు విద్యార్థులు యువజన సమస్యల పరిష్కరించే దిశలో ప్రస్తుత పాలనపై జరిగే రాష్ట్ర మహాసభల్లో




భవిష్యత్తు ఉద్యమ కార్యచరణ పై ప్రణాళిక ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందన్నారు.ఈనెల 20 నుంచి 25 వరకు ఒంగోలు నగరంలో జరుగు సిపిఐ 28వ రాష్ట్ర మహాసభలకు ఆదోని నియోజకవర్గం నుంచి కార్మికులు,కర్షకులు, ఉద్యోగులు,ప్రభుత్వ,ప్రైవేట్ రంగాలలో పనిచేసే ప్రతి ఒక్క శ్రామికుడు పాలుపంచుకుని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు అజయ్ బాబు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు సుదర్శన్,ఏపీ రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి బసాపురం గోపాల్, సిపిఐ యువజన సంఘం సీనియర్ నాయకులు విజయ్ పాల్గొన్నారు.

## గిరిజన ప్రజా చైతన్య యాత్రను జయప్రదం చేయాలి.

### నేడు వినుకొండలో గిరిజనుల రౌండ్ టేబుల్ సమావేశం.

### గిరిజనులకు పిలుపునిచ్చిన ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్.



**పల్లె వెలుగు నంద్యాల.** వినుకొండ పట్టణంలో నేడు జరిగే గిరిజన ప్రజా చైతన్య యాత్రను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు రాజు నాయక్ గిరిజనులకు పిలుపునిచ్చారు. శనివారం నంద్యాల జిపిఎస్ కార్యాలయం నుండి ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. ఈ సందరరేగా రాజు నాయక్ మాట్లాడుతూ ఎస్టీల హక్కులు సాధించుకునేందుకు చైతన్య యాత్రలో భాగంగా వినుకొండలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశానికి స్వతంత్రం సిద్ధించి 79 సంవత్సరాలు గడిచిన గిరిజన బ్రతుకులు ఏం మాత్రం మారలేదన్నారు. మన దేశ సంస్క ృతిని, నాగరికతను నేటికీ కాపాడుకుంటూ ఆ మహోన్నత సాంప్రదాయాల ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటుతున్న ఏకైక జాతి గిరిజన జాతి అన్నారు. గిరిజన హక్కులను కాపాడుకునేందుకు, మన జాతి మనుగడ పెంచేందుకు, అందరం ఏకమై సంకటితం కావడానికి మేధావులతో అభిప్రాయ సేకరణ, భవిష్యత్ కార్యాచరణ కొరకై దిశా నిర్దేశ గురించి చర్చించుకొనుటకు నేడు ఆదివారం ఉదయం 10:30 గంటలకు వినుకొండ పట్టణం జాషువా కళా ప్రాంగణం నందు సంఘాలకు అతీతంగా గిరిజన సంఘ ముఖ్య నేతలతో మేధావులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నామని, అందుకు ప్రతి ఒక్క గిరిజనుడు హాజరై ఈ సమావేశం విజయవంతానికి క ృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలో ఉన్న మేధావులు, ముఖ్య నేతలు వివిధ సంఘ నాయకులు హాజరవుతున్నట్లు తెలిపారు. జరిగే రౌండ్ టేబుల్ సమావేశానికి వందలాదిమంది వచ్చి జయప్రదం చేయాలని జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ గిరిజనులకు పిలుపునిచ్చారు.

## మరణానంతరం కూడా మానవత్వం చూపిన మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్



**జమ్మలమడుగు ఆగస్టు 16 పల్లె వెలుగు** జమ్మలమడుగు వేపరాల నందు నివాసం ఉంటున్న అలిశెట్టి లక్ష్మి(69) అనే వ ృద్ధురాలు అనారోగ్యం చేత మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి బందువులు ఎవరు ముందుకు రాకపోవడంతో ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ అహమ్మద్ హుస్సేన్ ని సంప్రదించగా వారు వెంటనే స్పందించి ఈరోజు ఉదయం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు, టౌన్ ప్రెసిడెంట్ అహమ్మద్ హుస్సేన్,సుబహన్, ట్రేజరర్ భార్గవ్ సాయి,ముని సాయి, క ృపా అగ్ని షారూన్ ట్రస్ట్ సభ్యులు సుమన్ బాబు,ప్రసన్న కుమార్,సురేష్ మరియు తదితరులకు క ృతజ్ఞతలు తెలిపారు... మా శ్రీ అమ్మ శరణాలయం లోని వ ృద్ధులకు సహాయం చేయదలచినఎవరైనా దాతలు ఉంటే ఈ నెంబర్లను సంప్రదించ వలసిందిగా కోరుచున్నాము..82972 53484, 9182244150.



## ఆత్మకూరు నల్లమల లోని మావోయిస్టు ప్రభావిత వడ్లరామాపురం గ్రామానికి చేరుకున్న మావోయిస్టు సుగులూరి చిన్నన్న అలియాస్ శంకర్

**ఆత్మకూరు ఆగస్టు 16 పల్లె వెలుగు**నాలుగు రోజుల కిందట ఛత్తీస్‌గఢ్ రాజనంద్ సరిహద్దు ప్రాంతం లో జరిగిన మావోయిస్టులు, భద్రతా దళాల మధ్య జరిగిన కాల్పులలో మృతి చెందిన చిన్నన్న వడ్ల రామాపురం గ్రామంలో గత నాలుగు రోజులుగా విషాదఛాయలు చోటుచేసుకున్నాయి అదేవిధంగా బంధుమిత్రుల కుటుంబాలలో కూడా విషాదఛాయలు చోటుచేసుకున్నాయి. దళిత పీడిత ప్రజలకు చిన్నన్న చేసిన సేవలు గురించి వివరించిన సంఘాల నాయకులు స్వార్థం లేని నాయకుడిగా ఎదిగిన చిన్నన్నగా గుర్తు చేసుకున్న నాయకులు చదువు ఎక్కువ లేనప్పటికీ నిజజీవితంలో ఆయన ఎన్నో అనుభ వించారు చదివారు,



భార్యా పిల్లలకు కనీ సం సహాయం చేయ ని స్వార్థపరుడు చిన్నా న్న కళ్ళు ఆపరేషన్ చేయించమని తండ్రి అడిగితే నేను ఉద్యోగంలో లేను ఉద్యమంలో ఉన్నానని తెలిపిన చిన్నన్న అని సంఘాల నాయకులు అన్నారు

**అంతిమయాత్రలో రోదనల తో బంధువులు** మావోయిస్టు చిన్నన్న అంతిమ యాత్ర కు భారీగా తరలి వచ్చిన మావోయిస్టు సానుభూతిపరులు, విప్లవ సంఘాలు , ప్రజలు మావోయిస్టు చిన్నన్న ను బంధించి బూటకపు ఎన్కౌంటర్ లో కాల్చివేశారని విప్లవ సంఘాల ఆరోపణలు తన స్వగ్రామం అయినటువంటి వడ్లరామాపురం లో విప్లవ పద్ధతిలో అంత్యక్రియలు ఎనిమిది విప్లవ పార్టీలకు చెందిన ప్రతినిధులు హాజరు అంత్యక్రియలకు హాజరైన ప్రజా సంఘాలపై భారీ నిఘా ఉంచిన పోలీస్ గూడచారుల వర్గాలు

# విద్యార్థినీలను లైంగికంగా వేధించిన కీచక ఉపాధ్యాయుడు శ్రీనివాసులరెడ్డిని అరెస్ట్ చేయాలి

### బద్వేల్ స ృజన పాఠశాల గుర్తింపు రద్దు చేయాలి విద్యార్థి సంఘాల డిమాండ్

**కడప ఇన్చార్జ్ ఆగస్టు 16 పల్లె వెలుగు** భావితరానికి విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయుడు కరస్పాండెంట్ శ్రీనివాసులురెడ్డి విద్యార్థినీల పట్ల కీచకుడిగా మారి,కామంతో కళ్ళు మూసుకుపోయిన ఉపాధ్యాయుడు విద్యార్థినిల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన కరస్పాండెంట్ శ్రీనివాసులు రెడ్డి పై ఫోక్స చట్టం కింద అరెస్ట్ చేసి, బద్వేల్ స ృజన పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంకన్న, ప్రగతిశీల విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు, అఖిల భారత విద్యార్థి బ్లాక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయవర్ధన్ లు డిమాండ్ చేశారు.శనివారం కడప నగరంలోని పిడిఎస్ యు రాయలసీమ ప్రాంతీయ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. విద్యార్థినీల పట్ల ప్రవర్తిస్తున్న తీరును విద్యార్థినీల తల్లిదండ్రులు ప్రశ్నిస్తే తల్లిదండ్రులతో రెట్టింపు నీచంగామాట్లాడాడనీ, పిల్లలను తల్లిదండ్రులు పాఠశాలకు పంపాలంటేనే భయంతో వణికిపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.తనతో పెట్టుకుంటే అంతం చూస్తానంటూ బెదిరిస్తూ, దౌర్జన్యాలకు పాల్పడడం సిగ్గుచేటనే వారు వాపోయారు. పాఠశాల ఆవరణంలో హాస్టల్ క్యాంపస్ అనుమతి లేకుండా పెట్టుకుని ఇలా విద్యార్థులను లైంగికంగా వేధిస్తూ, చిత్రహింసలకు గురి చేస్తున్నారని వారు దుయ్యబట్టారు. విద్యార్థులకు పాఠాలు బోధించాల్సిన ఉపాధ్యాయుడు మరియు కరెస్పాండెంట్ శ్రీనివాసులురెడ్డి పై గతంలోను ఇలాంటి సంఘటనలు జరిగాయని తల్లిదండ్రులు చెప్పడం,ఇంతవరకు డిప్యూటీ డిఇఓ,డిఈఓ, పాఠశాల విద్యాశాఖ ఆర్జెడిలు స్పందించకపోవడం హాస్యాస్పద మన్నారు.స ృజన పాఠశాలలో కరస్పాండెంట్ గా చెలామణి అవుతూ విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసులు రెడ్డి విద్యార్థులను పిలిపించుకుని వారికి మొబైల్ లో నీలి చిత్రాలు చూపిస్తూ,లైంగిక దాడికి పాల్పడుతూ విద్యార్థులను వేధించేవారనీ,అంతే కాకుండా పాఠశాలలో మద్యం సేవించి, సిగరేట్ త్రాగుతూ ఆ పొగను విద్యార్థులం ముఖంపై




ఊదేవారన్నరు. విద్యార్థులను లైంగికంగా వేధిస్తూ, పాఠశాల ఆవరణం లో జరిగే విషయాలను బయటికి చెప్తే చంపేస్తానంటూ బెదిరిస్తున్న స ృజన పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాసులురెడ్డి పై పొక్స్ చట్టం కింద అరెస్టు చేసి రిమాండ్ కు తరలించాలని, స ృజన పాఠశాల గుర్తింపును రద్దుచేసి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా విద్యాశాఖ అధికారులు క ృషి చేయాలని లేనియెడల విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనకు శ్రీకారం చుడతామని వారు హెచ్చరించారు.

## ఉచిత బస్సు ప్రయాణంతో మహిళలకు ఆనందం..

### మండల కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి.







**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక** ఉచిత ప్రయాణంతో మహిళలు ఆనందంగా ఉన్నారని మండల కన్వీనర్ దేశం సత్యనారాయణ సత్యనారాయణ రెడ్డి తెలిపారు,స్థానిక గడివేముల ఆర్టీసీ బస్టాండ్‌లో శనివారం సాయంత్రం మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో స్త్రీ శక్తి పథకాన్ని (ఉచిత బస్సు ప్రయాణం) ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈ పథకం ద్వారా మహిళల్లో ఆనందం వెల్లివిరుస్తోందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, యువ నాయకుడు నారా లోకేష్ ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరితరెడ్డి వారి సారధ్యంలో అన్ని పథకాలు అమలవుతున్నాయన్నారు. అభివ ృద్ధితోపాటు సంక్షేమ పథకాలు అలమలు చేస్తుంటే చూసి ఓర్వలేక జగన్‌రెడ్డి టీం అవాస్తవ ఆరోపణలు చేయడం దుర్మార్గమన్నారు. వైసీపీ నేతల తీరును ప్రజలు అసహ్యించుకుంటున్నారని సత్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు. ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు అన్నిటిని చంద్రబాబునాయుడు గారితోనే సాధ్యమని మరొక్కసారి నిరూపించిన ముఖ్యమంత్రి మన చంద్రబాబునాయుడు అని పేర్కొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే రాచమల్లుపై ఘాటు వ్యాఖ్యలు చేసిన ప్రొద్దుటూరు మాజీ టిడిపి ఇంచార్జి డా.జి.వి. ప్రవీణ్ కుమార్ రెడ్డి ...

### రాచమల్లు ఎక్స్పైర్ పొలిటిషన్

### రొయ్యకు ఎన్ని మీసాలున్నా ఏం లాభం మీసాలు తిప్పే రాచమల్లు.




**ప్రొద్దుటూరు ఆగస్టు 16 పల్లె వెలుగు**ప్రొద్దుటూరులో చెల్లని రూపాయి పులివెందులలో చెల్లు తుందా...పులివెందుల జడ్పిటిసి ఎన్నికల సందరరేగా వైసీపీకి పోలీసులకు యుద్ధమన్నారు కదాతర్వాత ఈవీఎంలా బ్యాలెట్ పేపర్ లా అంటే బ్యాలెట్ పేపర్లు అయితే మేము 3000 ఓట్లతో గెలుస్తామన్నావు...ఇప్పుడేమైంది..ప్రజాస్వామ్యం గురించి , జాతిపిత మహాత్మా గాంధీ గురించి మాట్లాడే అర్హత రాచమల్లుకు లేదు...మున్సిపల్ ఎన్నికలు వచ్చినప్పుడు తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల అందరి ఇళ్ల వద్ద పోలీసుల ను పెట్టింది ఎవరు రాచమల్లు...?175 సీట్లల్లో రాష్ట్రంలో వైసీపీకి వచ్చింది 11 సీట్లు అదే పర్సంటేజీ ఇప్పుడు %ఓజ్ౕ౩% ఎన్నికలలో కూడా వచ్చాయి రాచమల్లు...పోలీస్ అధికారులకు పోస్టింగ్ ఇస్తామని లక్షల లక్షల తీసుకుంది మరిచిపోయావా రాచమల్లు..తనను అరెస్టు చేసినప్పుడు సీఐ ఇబ్రహీం కు అర్ధరాత్రి 2:50 గంటల నుంచి ఎన్నిసార్లు ఫోన్ చేశావో మర్చిపోయావా...మా టిడిపి నేత బీటెక్ రవిని అక్రమంగా అరెస్టు చేసి దారుణంగా కొట్టి జైలుకు తీసుకొచ్చారే మర్చిపోయారా...అంగళ్ళ వద్ద జరిగిన ఘర్షణ విషయంలో అక్కడ లేని టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులురెడ్డిని అరెస్టు చేయించాలని చూశారు...ప్రొద్దుటూరులో పోలీసులను అడ్డం పెట్టుకుని నువ్వు చేసిన దందా ప్రజలందరికీ తెలుసు...పోలీసులకు పోస్ట్ మెన్ ఉద్యోగాలు ఇస్తానని రాచమల్లు మతి భ్రమించి మాట్లాడుతున్నాడు...ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన రాచమల్లు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతుంటే ప్రజలు నవ్వుకుంటున్నారు...సీఎం చంద్రబాబు నాయుడు , మంత్రి లోకేష్ గురించి అనవసరమైన మాటలు మాట్లాడితే తీవ్రమైన పరిణామాలు ఉంటాయి రాచమల్లు కబద్ధార్... రాజకీయాల్లో సమాధి కాబడిన రాచమల్లు, నువ్వు మీసాలు తిప్పుతూ అల్లరి చేస్తుంటే ప్రజలు చూసి నవ్వుకుంటున్నారు. శివాలయం దగ్గరకు చర్చకు రా...? ధైర్యం , దమ్ముంటే , రాజకీయాల్లో నీకు క్యారెక్టర్ ఉంటే రా...? నీ అవినీతిపై, నా అక్రమ అరెస్ట్ పై చర్చిద్దాం...?

## అన్నదాత సుఖీభవ పథకం రైతుల రుణ సహాయంపై కృతజ్ఞత ర్యాలీ

### ట్రాక్టర్లతో పెద్ద ఎత్తున ర్యాలీ కార్యక్రమం.

**ఆదోని పల్లె వెలుగు ఆగస్టు 16** ఆదోని పట్టణంలో ఆదివారం ఉదయం కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ప్రతి రైతుకు రూ.20,000 సహాయం విడుదల చేసినందుకు క ృతజ్ఞత తెలియజేసే ఉద్దేశ్యంతో భారీ ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించబడుతోంది.స్థలం ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్ నుండి బీమాస్ సర్కిల్ వరకు ఉదయం 8 గంటలకు ట్రాక్టర్ ఇంజన్లతో ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్ వద్ద సమకూరాలి ర్యాలీ ప్రారంభం ఉదయం 9 గంటలకు ర్యాలీని జెండా ఊపి ప్రారంభించేది ఆదోని నియోజకవర్గ శాసనసభ్యులు డా.పార్థసారథి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు జనసేన పార్టీ ఇంచార్జ్ మల్లప్ప తోపాటు తెలుగుదేశం పార్టీ, బీజేపీ, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు.గ్రామాల నుండి, పట్టణాల నుండి అందరూ తమ తమ ట్రాక్టర్లతో సమయానికి ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్ నందు హాజరై ర్యాలీని ఘనవిజయం చేయగలరని కోరుచున్నాము.

## కార్లు ఢీ మహిళకు గాయాలు

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు16:**

బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పెద్దదేలాపురం గ్రామం సమీపంలో మలుపు వద్ద జరిగిన ఒక ప్రమాదంలో ఒక మహిళ గాయపడిందని ఎస్ఐ జగన్మోహన్ తెలిపారు. ఖమ్మం జిల్లాకు చెందిన గుత్తి వెంకట క ృషా?రావు తన కుటుంబ సభ్యులతో కలిసి ఏపీ 39 ఎస్ ఎక్స్ 96 93 అనే కారులో వెలుగోడు రిజర్వాయర్ చూడడానికి వెళు ుండగా పెద్ద దేవలాపురం గ్రామ సమీపంలో ఉన్న మలుపు వద్దకు వచ్చేసరికి ఆత్మకూరు వైపు నుండి ఏపీ 31 బీసీ 84 48 నెంబర్ గల కారును దాని ఎవరైనా వడ్డీ పుల్లయ్య వేగంగా జాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి ఫిర్యాదు యొక్క కారును గుద్దడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. అందులో ఉన్న ఫిర్యాది అమ్మ కోటమ్మ మరియు భార్యకు రక్త కాయలు మూగ గాయాలు కలిగినయని ఫిర్యాదు ఇచ్చిన రిపోర్టు మేరకు బండి స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ జగన్ మోహన్ వివరించారు.

## 'మార్వాడీ గో బ్యాక్', కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అంశాలపై స్పందించిన టీపీసీసీ చీఫ్

"మార్వాడీ గో బ్యాక్" అంశంపై, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలపై తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. మార్వాడీలు మన దేశానికి చెందినవారని, వారంతా మనలో ఒకరని, అలాంటి వారిని వెళ్లగొట్టే హక్కు ఎవరికీ లేదని ఆయన స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తి లేదని ఆయన తేల్చి చెప్పారు.

# " వర్షం జోరు – రైతులు బేజారు "

**- ప్రతిరోజు కురుస్తున్న వర్షం కారణంగా రైతన్నలు తీవ్ర ఆందోళన...**
**- అధిక సంఖ్య ఎకరాలలో పంటలు దెబ్బతింటున్నాయని రైతులు ఆవేదన..**
**- వ్యవసాయ అధికారులు తగిన సూచనలు ఇవ్వాలని రైతన్నల విన్నపం...**
**- ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని రైతన్నలు గోడు...**




( పల్లె వెలుగు న్యూస్ ) ప్రతినిధి / పెద్దకడుబూరు మండలం ఆగస్టు :- జోరు వానలతో రైతులు బేజారులో ఉన్నారు. ఎందుకంటే అధిక వర్షాల కారణంగా పంట పొలాలు నీట మునిగి, పంట నష్టం వాటిల్లుతోందని రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. కర్నూలు జిల్లా మంత్రాలయం నియోజకవర్గం పెద్దకడుబూరు మండలంలో 10రోజులుగా వరుసగా జోరు వానలు కురుస్తున్నాయి. దీంతో కొన్ని పంట పొలాలు నీటిలో మునిగిపోయాయి. ఇప్పటికే అధిక వర్షాల కారణంగా పంటలు దెబ్బతిన్నాయి, ఇప్పుడు కురుస్తున్న వర్షాలతో మరింత నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ మొదట్లో నాటిన ప్రత్తి పంట మంచి కాయ దశలో ఉందని, పంటను అధిక దిగుబడి నిచ్చే ప్రత్తి కాయలు ఇప్పుడు కురుస్తున్న ఈ వర్షానికి కాయ కుళ్ళ వచ్చి రాలిపోవడం, పంట పొలం మొత్తం నష్టం చేకూరడానికి ఆస్కారం ఉందని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికే మిరప పంటలు కూడా తమ పొలంలో నారు వేయడం మొదలెట్టినట్టు కొందరు రైతులు చెప్పుకొచ్చారు. ప్రతి రోజు కురుస్తున్న ఈ వర్షానికి మిరప పంట మొక్కలు కూడా తండికి తట్టుకోవడం కష్టమేనాని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఖరీఫ్ పంటలు అయినా వరి, మొక్కజొన్న, పత్తి, మిరప వంటివి వర్షాల వల్ల ఎక్కువగా దెబ్బతిన్నాయని తెలిపారు. అధిక వర్షాల వల్ల పంటలు దెబ్బతింటే, రైతులు ఆర్థికంగా నష్టపోవడం కచ్చితమని, ఇలా అయితే రైతుల కష్టాలు తిరేది ఎన్నడో అని తీవ్ర ఆవేదన చెందారు. ప్రభుత్వం రైతులను ఆదుకోవడానికి సహాయక చర్యలు చేపట్టాలని రైతన్నలు కోరారు. ఈ భారీ వర్షాల నుండి పంటలను ఎలా కాపాడుకోవాలి, సమృద్ధిగా పంటలను పొందడానికి పంట రక్షణ చిట్కాలు, నియమాలు, వంటి సూచనలు మండల వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు రైతులకు తెలియజేస్తూ నష్టపోయిన రైతన్నలను ఆదుకోవాలని మండలంలోని పలువురు రైతులు పత్రిక ద్వారా సంభందిత వ్యవసాయ అధికారులను కోరారు... వ్యవసాయ అధికారులు మండలంలోని ప్రతి రైతుని ఆదుకోవాలని పత్రిక ముఖంగా పలువురు కోరారు...

## కొత్తపల్లిలో వైభవంగా నిర్వహించిన శ్రీకృష్ణాష్టమి వేడుకలు.



కొత్తపల్లి,ఆగస్టు 16, పల్లెవెలుగు, భారత దేశ సనాతన, ధర్మ రక్షణ కోసం ,దుష్టశిక్షణ,శిష్టరక్షణ కోసం అవతరించిన శ్రీకృష?ని జన్మ దినమైన శ్రీకృషా?ష్టమి జన్మ దిన వేడుకలు కొత్తపల్లి మండల కేంద్రమైన రాధాకృష? దేవాలయంలో రంగ రంగ వైభవంగా నిర్వహించారు. దేవాలయంలో రాధాకృష? ఉత్సవ మూర్తులను అనేక రకాల పుష్ప మాలల అలంకరణలతో అలంకరించి, బంగారు ఆభరణాల ను ధరింప చేసి పుష్ప,ఫల తోయములతో అర్చనలు, సహస్రనామార్చనలు,అష్టోత్తర శతనామాలతో పూజా కార్యక్రమములు నిర్వహించి దూప,దీప నైవేద్యములతో ఘనంగా నిర్వహించినారు.వందలాదిగా పాల్గొన్న భక్తుల జనసందోహాలతో మంగళ తోరణాల కళ్యాణ వేదికలో భజనలు,కరత్వాలధ్వను లతో హరే కృష? నామస్మరణతో దిశలు పిక్కటిల్లే విధంగా మార్మోగంగా రంగ రంగ వైభోగంగా రాధాకృష?ల కళ్యాణ వైభోగం కనువిందు చేసినట్లుగా కమనీయ కాంతులతో కనువిందులారా భక్తులు తిలకించుచుండగ కళ్యాణ తలంబ్రాలు వేడుక క డు రమణీయంగా జరిగింది.ఈ కార్యక్రమంలో దేవాలయ అర్చకులు, ధర్మ కర్తలు,గ్రామ పెద్దలు,మహిళలు,పిల్లలు పెద్దలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మురడి ఆంజనేయ స్వామి దర్శించుకున్న ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు



రాయదుర్గం పల్లెవెలుగు ఆగస్టు 17:- రాయదుర్గం తాలూకాలోని బొమ్మనహాల్ మండలం నేమకల్లు గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం ను మరియు హిరియల్ మండలంలోని మురడి ఆంజనేయ స్వామి తోపాటు కసాపురం ఆంజనేయస్వామి దేవస్థానాలను ఒకేరోజు దర్శించుకుంటే మహా పుణ్యం కలుగుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం ఇందులో భాగంగానే ప్రతి ఏటా శ్రావణమాసంలో ప్రతి మంగళవారం శనివారం ఆంధ్రప్రదేశ్లోని భక్తులే కాకుండా తెలంగాణ కరా?టక తమిళనాడు తదితర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని వారి కోరికలను నెరవేర్చమని కోరుకుంటే నెరవేర్చమని కోరుకుంటే అవి నెరవేస్తుండడంతో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని వారు మొక్కలు చెల్లించడం జరుగుతుంది ఇందులో భాగంగానే శనివారం రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు మురిడి ఆంజనేయ స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందరరేగా పలువురు భక్తులు మాట్లాడుతూ ప్రతి ఏటా ఇలా దర్శించుకోవడం వల్ల మాకు మా కుటుంబానికి ఎలాంటి సమస్యలు లేకపోవడంతో ప్రతి ఏటా కసాపురం నేమకల్లు మురిడి ఆలయాలను ఒకేరోజు దర్శించుకుంటున్నాం అని భక్తులు తెలియజేశారు

## అక్రమ మద్యం అమ్ముతున్న వ్యక్తిపై కేసు నమోదు – ఎస్ఐ జయ శేఖర్

కొత్తపల్లి , ఆగస్టు,16, పల్లెవెలుగు, కొత్తపల్లి మండల కేంద్రంలో మద్యం అమ్ముతున్న ఓ వ్యక్తినుంచి అక్రమ మద్యం బాటిళ్లను స్వాదీనం చేసుకొని వ్యక్తిపై కేసునమోదు చేసినట్లు ఎస్ఐ జయశేఖర్ తెలిపారు. ఎస్సై జయశంకర్ తెలిపిన వివరాల మేరకు కొత్తపల్లి గ్రామానికి చెందిన చంద్రశేఖర్ గౌడ్ అనే వ్యక్తి గ్రామ శివారు లో ని రైస్ మిల్లు దగ్గర మద్యం బాటిళు పెట్టుకొని అమ్మకం చేస్తున్న. సమాచారం మేరకు దాడి చేసి అతని వద్ద నుంచి 15 క్వాటర్ బాటిళ్లను స్వాదీనం చేసుకొని కేసునమోదు చేసినట్లు ఎస్ఐ వెల్లడించారు.

## శ్రమజీవులకు వేగుచుక్క ముళ్ళ ఆసిఫ్ భాష కష్టానికి తగ్గ ఫలితం – ఉత్తమ అవార్డు ప్రధానం.



శిరివెళ్ళ: పల్లె వెలుగు –శ్రమజీవులకు ఆయన ఓ వేగుచుక్క పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఉపాధి చూపడమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి వేతనాలు సకాలంలో శ్రమజీవుల ఖాతాలలో నగదు పడేల కృషి చేయడమే తన కర్తవ్యం గా భావించి విధి నిర్వహణలో అలుపెరుగని కష్టాన్ని చిరునవ్వుతో కొనసాగిస్తున్న ముళ్ళ ఆసిఫ్ భాషకు ఉత్తమ అవార్డు ప్రధానం చేశారు. ఈ సందరరేగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా జిల్లా కలెక్టర్ మరియు రాష్ట్ర మంత్రులు ఆదేశాల మేరకు డ్రామా పీడీ సూర్యనారాయణ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు ప్రశంశాపత్రం అందుకున్నారు ఈ సందరరేగా ముళ్ల ఆసిఫ్ భాషను జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం యొక్క సిబ్బంది పలువురు మేటీలు శనివారం ఘనంగా సన్మానం చేశారు.

# శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలు



ఆలేరు ఆగస్టు 16 పల్లె వెలుగు క్రిషా?ష్టమి వేడుకలకు రారా కృష?య్యమా శ్వాసకు శ్రుతి నీవే రారా కృష?య్యనీ పాద స్పర్శతో పునీతమయ్యె యమున అమ్మ నీ పాద స్పర్శతో ధన్యత చెందె పుడమి అమ్మనీ చిన్ని పాదాల చిరుగజ్జెల సవ్వడితో మా మదిన కోటి కాంతులు వెలిగించినావునీ ముద్దు లొలుకు అడుగులతో మాఇంటిని పావనం చేసినావునీ వేణుగానంతో మమతను పంచిననావుచిలిపి కృష? మా మనసే వెన్నగా మార్చామిఆరగించి మమ్ము ముక్తి నీయుము చిలిపి కృష? అలుక మానరా అల్లరి కృష?య్యమా భక్తిభావపు సాక్ష్యమై కదలి రారా కృష?య్యఈ జన్మాష్టమి సందరరేగా శ్రీకృష?డు చింతలన్నింటినీ దోచుకుని, మీకు ప్రేమ, ఆనందం, శాంతి, ఆనందాన్ని ప్రసాదించాలని కోరుకుంటూ రచన మంజుల పత్తిపాటిమాజీ డైరెక్టర్ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ యాదాద్రి భువనగిరి జిల్లాతెలంగాణ రాష్ట్రం చరవాణి 9347042218

## శ్రీ కృష్ణాష్టమి శుభాకాంక్షలు

## మేర్వ చిన్న నరసింహారెడ్డి సర్పంచ్.



శిరివెళ్ళ: పల్లె వెలుగు – కామినేని పల్లె మండలంలోనే కాకుండా ఇతర మండలాల్లో ని గ్రామాలలో శ్రీ కృషా?ష్టమి వేడుకలు శుక్రవారం నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరికి శ్రీ కృషా?ష్టమి శు భాకాంక్షలు కామినేని పల్లె గ్రామ సర్పంచ్ మేర్వ చిన్న నరసింహారెడ్డి తెలియజేశారు. ఈ సంద రరేగా ఆయన మాట్లాడుతూ కన్నయ్య జన్మదినం సందరరే గా మీ ఇంట సిరి సంపదలు కలగా లని, సుఖసంతోషాలు వెల్లివిరియాలని.. ఆ కృష? పరమాత్ముడు ఆయురా రోగ్యాలు ప్రసాదిం చాలని కోరుకుంటూ.. మీకు, మీ కుటుంబ సభ్యులకు శ్రీ కృషా?ష్టమి శుభాకాంక్షలు. తెలిపారు.

## శ్రీ జి టి ఆర్ యం ప్రభుత్వ జూనియర్ కళాశాల టైపిస్ట్:ఎస్ షబ్బీర్ అహమ్మద్ కు బెస్ట్: కమాండేషన్ అవార్డు: కళాశాల ప్రిన్సిపల్ డి శ్రీనివాసులు:



శిరివెళ్ళ: పల్లె వెలుగు గంగుల తిమ్మారెడ్డి మెమోరియల్ జూనియర్ కళాశాల ఎర్రగుంట్ల నందు టైపిస్టుగా పనిచేస్తున్న యస్.షబ్బీర్ అహమ్మద్ కు బెస్ట్ కమాండేషన్ అవార్డుకు ఎంపికైన సందరరేగా మన జిల్లా మంత్రి బిసి. జనార్ధన్ రెడ్డి మరియు జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ చేతుల మీదుగా అవార్డును అందు కున్నారు. వీరు తమ యొక్క వృత్తి పట్ల నిబద్ధత మరియు అంకితభావంతో పనిచేసి నందుకు జిల్లా కలెక్టర్ సేవల ను గుర్తించి ఈ అవార్డును ప్రధానం చేశారు. మా కళాశాల టైపిస్టు ఈ అవార్డును పొంది నందుకు కళాశాల ప్రిన్సిపల్ డి శ్రీనివాసులు, లెక్చరర్స్ బాలచంద్రుడు, బాలరాజు, బాలచింతలయ్య, నాగ కుమారి మరియు నాన్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థి నీ,విద్యార్థులు అందరూ అభినందనలు తెలియ జేశారు.

## పేదోళ్ల నాయకుడు కొర్వి కృష్ణస్వామి..

**చిట్కుల్ లో ఘనంగా కొర్వి కృష్ణస్వామి జయంతి వేడుకలు..**
**భాగ్యనగర అభ్యునత్తికి ఆధ్యుడు కొర్వి కృష్ణ స్వామి, ఆ మహనీయుడు చలవతోనే జంటనగరాల మాస్టర్ ప్లాన్.. ఆయన ఆశయాలను కొనసాగిద్దాం..**
**రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా బలపడదాం: నీలం మధు ముదిరాజ్..**



పటాన్ చెరువు ఆగస్టు 16 పల్లె వెలుగు ప్రతినిధి: భాగ్యనగర తొలి మేయర్, ముదిరాజ్ మహాసభ వ్యవస్థాపకులు కొర్వి కృష?స్వామి ముదిరాజ్ జంటనగరాల అభివృద్ధికి ఆధ్యుడు అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ కొనియాడారు. శనివారం కొరవి కృష?స్వామి 138 వ జయంతి పురస్కరించుకొని చిట్కుల్లోని ఎన్ఎంఆర్ క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నీల%శీ% మధు ఘన నివాళులర్పించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ముదిరాజుల ముద్దుబిడ్డ, పేదోళ్ల మహానేత కొర్వి కృష?స్వామి ముదిరాజ్ అని అన్నారు, ఆయన భాగ్యనగర అభివృద్ధికి అనితర సాధ్యంగా కృషి చేశాడన్నారు. స్వాతంత్ర సమరయోధుడిగా, కవిగా, జర్నలిస్టుగా, పేదోళ్ల నాయకుడిగా ప్రజల మనసు దోచుకున్నాడని తెలిపారు. హైదరాబాద్ తొలి మేయర్ గా సేవలందించిన సమయంలో మాస్టర్ ప్లాన్ రూపకల్పన చేసి మహానగర అభివృద్ధిపై చెరగని ముద్ర వేసిన ఘనత ఆయనకే సొంతమన్నారు. ముదిరాజ్ జాతి ఐక్యత కోసం ముదిరాజ్ మహాసభ సంఘాని స్థాపించి మన జాతి అభివృద్ధి కోసం ఎనలేని సేవలందించారని గుర్తు చేశారు. ఆ మహానేత సూర్తితో మనమంతా ఆయన ఆశయాలను కొనసాగించాలన్నారు. ఆయన అందించిన పోరాటసూర్తితో బహుజనులంతా రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా ఎదగాలని సమాజ సేవకు అంకితం కావాలని పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో టీఎంపీఎస్ రాష్ట్ర నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## "దివ్యాంగుల పెన్షన్ పొందుటకు అనర్హులుగా పేర్కొన్న వారికి రీ-వెరిఫికేషన్ ఆప్షన్ తప్పకుండా ఇవ్వాలి రాష్ట్ర డిఈఎఫ్ గౌరవాధ్యక్షులు మల్లేల ఆల్ట్రాడ్ రాజు



ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఆగస్టు 16 జిల్లా డిఈఎఫ్ కార్యాలయంలో రాష్ట్ర డిఈఎఫ్ అధ్యక్షులు బి సి నాగరాజు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర " దివ్యాంగుల సాధికారత ఫోరం"(డిఈఎఫ్) సమావేశంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న అర్హులైన దివ్యాంగులందరూ వారిని ఈ మధ్య కాలంలో జరిగిన మన దివ్యాంగుల మెడికల్ బోర్డు సదరం "రీ వెరిఫికేషన్" క్యాంపుల ద్వారా పెన్షన్లను పొందుటకు అనర్హులుగా పేర్కొని నోటీసులను జారీచేడంతో రాష్ట్ర డిఈఎఫ్ గౌరవాధ్యక్షులు మల్లేల ఆల్ట్రాడ్ రాజు ని, అధ్యక్షులు బి సి నాగరాజు ని కలవడం జరిగింది, తదనంతరం వారు పత్రికా ముఖంగా మాట్లాడుతూ ఈ సదరం "రీ వెరిఫికేషన్" క్యాంపుల ద్వారా చాలా మంది ఫేక్ దివ్యాంగులను గుర్తించి వారి పెన్షన్లు తొలగించడం హర్షంచదగ్గ విషయం అయినప్పటికీ ఇదే రీ-వెరిఫికేషన్ ముసుగులో సంబంధిత వైద్యాధికారులు చాలా మంది అర్హులైన దివ్యాంగులను కూడా అనర్హులుగా పెన్షన్లు పొందుటకు పేర్కొనడం చాలా భాధకరమైన విషయం అని ఇది ప్రస్తుత ప్రజా పాలన ప్రభుత్వమైన ఎన్డీఏ కూటమికి మచ్చ అని తెలియజేశారు, కావున ఇప్పటికైనా సంబంధిత సీఎం చంద్రబాబు నాయుడు , ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రివర్యులు నారా లోకేష్ బాబు తక్షణమే అనర్హులుగా పేర్కొన్న దివ్యాంగులకు తక్షణమే రీ-వెరిఫికేషన్ ఆప్షన్ ఇచ్చి మరోసారి క్షుణ?ంగా పరిశీలించి పెన్షన్లు పొందుటకై అవకాశం కల్పించాలని కోరారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున అన్ని జిల్లాల్లోని దివ్యాంగులందరిని ఏకం చేసి ఛలో అమరావతి కూడా సిద్ధమని తెలిపారు.

## భారతీయ జనతా పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం బిజెపి నాయకులు



ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఆగస్టు 16 ఎమ్మిగనూరు నియోజకవర్గంలో హెచ్ బి ఎస్ కాలనీలో , బీజేపీ పార్టీ నూతన కార్యాలయంను జిల్లా అధ్యక్షులు అక్కమ్మతోట రామకృష? ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి విజిఏ దయాసాగర్ ఉసేనప్ప యాదవ్, సీనియర్ నాయకులు గురురాజ దేశాయ్ స్వామి , లలిత్ జైన్ , బిఎల్ నారాయణ , నందవరం మండల అధ్యక్షులు రాజశేఖర్ స్వామి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



# మొరంచపల్లి వాగు ఉధృతి దృష్ట్యా ప్రజలు,అధికారులు అప్రమత్తంగా ఉండాలి:జిల్లా కలెక్టర్




## అత్యవసర పరిస్థితులు తలెత్తినపుడు తక్షణమే స్పందించి రక్షణ చర్యలు చేపట్టాలి

**భూపాలపల్లి ఆగస్టు 16 పల్లె వెలుగు ప్రతినిధి:** జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శనివారం మొరంచపల్లి వాగు ఉద ృతిని ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ వాగు ఉద ృతి ద ృష్ట్యా ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితులు తలెత్తినపుడు తక్షణమే స్పందించి రక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖలకు ఆదేశించారు. ఎగువ భాగం నుండి ఎంత వరద వచ్చే అవకాశం ఉందన్న వివరాలు ఈ ఈ ప్రసాదు ను అడిగి తెలుసుకున్నారు. జాగ్రత్తగా ఉండాలని వరద పరిస్థితిని ముందుగా అంచనా వేసి ప్రజలను ముందస్తు అప్రమత్తం చేయాలని సూచించారు.

**వాతావరణ శాఖ సూచన మేరకు**

**జిల్లాకు ఆదివారం వరకు** రెడ్ అలెర్ట్ జారీ చేసిన నేపథ్యంలో యంత్రాంగం, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సిబ్బంది కార్యస్థానాల్లో అందుబాటులో ఉండి రక్షణ చర్యలు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. భారీ వర్షాలు ద ృష్ట్యా ప్రజల, పశువుల ప్రాణరక్షణలో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ముంపు ప్రాంతాలను గుర్తించి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.అత్యవసర సేవలకు ప్రజలు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 24 గంటలు పనిచేసే విధంగా ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నంబర్ కు కాల్ చేయాలని సూచించారు.90306 32608 ద్వారా వచ్చిన ఫిర్యాదులకు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పశువులను మేతకు బయటికి పంపకుండా ఇంటి పట్టునే ఎత్తైన ప్రదేశంలో ఉంచాలని తెలిపారు.రహదారులపై నీళ్లు చేరిన ప్రాంతాల్లో ప్రజలు ప్రయాణాలు చేయకుండా పటిష్ట నియంత్రణ చేయాలని తెలిపారు. కొంతమంది.

అత్యుత్సాహంతో ఎవరైనా దాటే ప్రయత్నం చేసే అవకాశం ఉన్నందున రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్ సిబ్బంది పటిష్ట పర్యవేక్షణలో బారికేడ్లు ఏర్పాటు చేసి రవాణా నియంత్రణకు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఈఈ ప్రసాద్, డిఈ వరుణ్, ఏఈ షరాఉద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# వరదల వల్ల పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి.




## మంత్రి సీతక్క ఓట్లు వేయించుకోవడం కాదు మేడారం గ్రామాన్ని అభివృద్ధి పరచండి.
## జంపన్న వాగుకు ఉన్న కరకట్టను ఎత్తుకు పెంచాలి.
## బడే నాగజ్యోతి బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి

**ములుగు జిల్లా ప్రతినిధి, ఆగస్టు 16 ( పల్లె వెలుగు న్యూస్)** భారీ వర్షాల కారణంగా పెద్ద మొత్తంలో పంటలకు నష్టం వాటిల్లిందని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం తాడ్వాయి మండలంలోని మేడారం గ్రామంలో ఆమె గ్రామస్తులతో కలిసి దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించారు. తదనంతరం బడే నాగజ్యోతి మాట్లాడుతూ రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు జంపన్న వాగు పొంగిపొర్లడం వల్ల మేడారం చుట్టుపక్కల గల పంట పొలాలు భారీగా దెబ్బతిన్నాయని, రైతులు పుట్టెడు దుఃఖంలో ఉన్నారని, పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. మేడారం దగ్గర ఉన్న జంపన్న వాగుకు కరకట్ట ఎత్తు పెంచి చుట్టుపక్కల ఉన్న పంట పొలాలను, మరియు సమ్మక్క సారలమ్మ గద్దెల వరకు నీళ్లు రాకుండా చేసే బాధ్యత ప్రభుత్వాలపై ఉన్నదని ఆమె అన్నారు. మంత్రి సీతక్క కోట్ల

**రూపాయలనిధులుతెచ్చామని** గొప్పలు చెప్పుకోవడమే తప్ప మేడారంలో అభివృద్ధి శూన్యమని ఆమె ఎద్దేవా చేశారు.మంత్రి సీతక్క ఇక్కడి ప్రజల ఓట్లు వేసుకొని గెలిచిన తర్వాత ఈ ప్రాంతానికి ఏమి అభివృద్ధి చేశారో

ఈ ప్రాంత ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. పంటనష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో తాడ్వాయి మండల అధ్యక్షులు దండుగుల మల్లయ్య, జిల్లా నాయకులు ఎట్టి జగదీష్, మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ చిడం బాబురావు, మండల యూత్ అధ్యక్షులు కోట సురేష్, గ్రామకమిటి అధ్యక్షులు గజ్జెల సమ్మయ్య, సీనియర్ నాయకులు, ఎండీ రఫిక్, సిద్దబోయిన నర్సింగరావు, ఇర్ప విజయ, మాదరి కేశవరావు, వాల్లేపు సారయ్య, గుర్రాల రాజిరెడ్డి, మెండు సమ్మిరెడ్డి, బేండల నర్సయ్య, మాజీ వార్డ్ నెంబర్ ఇప్ప సతీష్, యూత్ నాయకులు ఆలం అర్జున్, చిడం సాగర్ తదితరులు పాల్గొన్నారు....

# పి.ఆర్.పి సాధనే లక్ష్యంగా అధికారుల పోరుకు సంఘీభావ మద్దతు.

## ఎఐటియుసి.

**మంచిర్యాల బ్యూరో ఆగస్టు 16, పల్లె వెలుగు** సింగరేణిలో ఉత్పత్తి లక్ష్యాలను సాధించడంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటూ కీలకంగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న అధికారులకు పరార్మేన్స్ రిలేటెడ్ పేమెంట్ (పి.ఆర్.పి) చెల్లించకపోవడం దురద ృష్టకరమని ఎఐటియుసి ప్రధాన కార్యదర్శులు కె వీరభద్రయ్య, ముస్కె సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్కె బాజీ సైదా లు శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. సహజంగానే అధికారులు అంటేనే యాజమాన్యం. యాజమాన్యానికి హక్కులు, సౌకర్యాలు కల్పించడంలో సింగరేణి సంస్థతో పాటు ప్రభుత్వం కూడా ఎలాంటి లాభాలు అయినను లేదా ఎలాంటి పేమెంట్లు అయినను వెంటనే నిర?యం తీసుకుంటుందని అనుకుంటామన్నారు. ఎందుకంటే యాజమాన్యంలో భాగస్వాములైన అధికారులు వ్యక్తిగతంగా, కుటుంబం ఆర్థికపరంగా ఆనందంగా ఉంటేనే వారి వ్యక్తిగత పని విధానం మెరుగుపరచుకొని మనసూర్తిగా ఉత్పత్తి సాధనలో ద ృష్టి సారించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. కానీ ఈ మధ్యకాలంలో ఎలాంటి పేమెంట్లు, పే స్కేల్స్ లను

ఇవ్వడంలో యాజమాన్య ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని, అందువల్ల అధికారులే పోరు బాట పట్టినట్లు తెలిపారు. అధికారులకు తిరుగుబాటు ఆలోచన వస్తే సహజంగానే సహాయ నిరాకరణ ఏర్పడుతుందని అన్నారు. తద్వారా నిర్దేశిత లక్ష్యాలు, బొగ్గు రవాణా లేదా సింగరేణి ఎదుర్కొంటున్న సమస్యలు కావచ్చు సకాలంలో సాకారానికి నోచుకోవని పేర్కొన్నారు. ఇప్పటికే ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఈ కంపెనీ పేపర్ల పైన లాభాలు చూపిస్తూ ముందుకు వెళుతున్న పరిస్థితులు ఉన్నాయని వివరించారు. ఇలాంటి పరిస్థితులలో అధికారులు ఇబ్బంది పడటం సంస్థకు నష్టమని, వారేమీ గొంతెమ్మ కోరికలు కోరడం లేదని, జీతభత్యాలలో భాగమైన పిఆర్పిని కోరితే వారి విన్నపాన్ని మన్నించకుండా, అధికారులే పోరాట రూపాలు ఎంచుకొని వేజ్ బోర్డు ఉద్యోగుల వలె ఉద్యమించటం సంస్థ డొల్లతనాన్ని తెలియజేస్తుందని ఆరోపించారు. అధికారులు లేకుండా ఉద్యోగులు ఎట్టి పరిస్థితులలో కూడా నిర్దేశిత లక్ష్యాలను సాధించడం జరగదని అన్నారు. చాలా మంది అధికారులు సమర్థవంతంగా వారి వ్యక్తిగత జీవన విధానాన్ని కూడా లెక్కచేయకుండా సంస్థ అభివ ృద్ధికి తోడ్పాటును అందిస్తున్నారు. రాజకీయ జోక్యాలు, ప్రభుత్వాల పెత్తనంతో సంస్థ అడ్మినిస్ట్రేషన్ గాడి తప్పిందని పేర్కొన్నారు. ఇప్పటికే సింగరేణి సంస్థకు రూ. 40 వేల కోట్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఇంధన శాఖల ద్వారా రావలసి ఉందని అన్నారు. అలాగే సంస్థకు సంబంధించిన కోట్ల రూపాయలను తెలంగాణ ప్రభుత్వం మనకు ఏమాత్రం సంబంధంలేని వాటికి ఖర్చు పెడుతూ మనల్ని నిలువునా ముంచుతుందని తెలిపారు. ఇటీవల పెద్దపల్లిలో రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా కొత్తగా నియామకం పొందిన ప్రభుత్వ ఉద్యోగులు, సింగరేణి ఉద్యోగులకు అపాయింట్మెంట్ ఆర్డర్లు ఇచ్చిన సందరరేలో, వైరాలో జరిగిన జాబు మేళాకు, రాజీవ్ అభయ హస్తం పేరుతో సంస్థకు సంబంధం లేని వ్యక్తులు సివిల్ సర్వీసులో ప్రిలిమినరీ పరీక్ష పాస్ అయిన ప్రతి ఒక్కరికి లక్ష రూపాయల చొప్పున సింగరేణి కోట్లు ఖర్చు పెడుతుందని వివరించారు. నిజంగా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే నిరుద్యోగులను ప్రోత్సహించుటకు హైదరాబాదులో, ఢిల్లీలో ఉచితంగా ప్రభుత్వ సొమ్ముతో కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేసుకోవచ్చును. అలా కాకుండా అత్త సొమ్మును అల్లుడు దానం చేసినట్టు సింగరేణి సొమ్మును ధారా దత్తం చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఎవరికో సంబంధం లేని వ్యక్తులకు సంస్థ సొమ్మును అప్పనంగా ఇస్తూ, సంస్థ అభివ ృద్ధికి అహర్నిశలు క ృషి చేస్తున్న అధికారులకు రావలసిన పిఆర్పి విషయంలో నిర్లక్ష్యం వహించడం ఎంత మాత్రం సమంజసం కాదన్నారు. తక్షణమే దీనిని సరిచేసుకొని వారికి రావలసిన పిఆర్పిని చెల్లించాలని సింగరేణి సంస్థను ఎఐటీయూసీ గా డిమాండ్ చేస్తున్నామన్నారు. లేనట్లయితే సింగరేణిలో కార్మికుల సమస్యలతో పాటు అధికారుల సమస్యలను కూడా జోడించి అన్ని సంఘాలను కలుపుకొని భారీ ఉద్యమానికి తెర తీస్తామని ఈ సందరరేగా హెచ్చరించారు.

## మాజీ ప్రధాన మంత్రి శ్రీ అటల్ బిహారీ వాజపాయ్ గారి వర్ధంతి సందర్భంగా...

**ఆమనగల్ ఆగస్ట్ 16 పల్లె వెలుగు దినపత్రిక** శనివారం ఆమనగల్లు పట్టణంలో అల్లేటి నారాయణ గార్డెన్ లో అటల్ బిహారీ వాజపాయ్ గారి చిత్ర పటానికి పూల మాల లు వేసి నివాళులు అర్పించటం జరిగింది. శ్రీ అటల్ బిహారి వాజ్ పాయ్ గారు ఈ దేశం అధివ ృద్ధికోసం అహర్నిశలు క ృషి చేశారని అన్నారు. వారు ప్రధానిగా ఉన్నప్పుడు దేశంలో పేదవారి అధివ ృద్ధి కోసం ఏన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని, దేశ భద్రత విషయంలో ఎన్నడూ రాజీ పడలేదని,ఫోఖ్రాన్ లో అను పరీక్షలు నిర్వహించి దేశాన్ని బలోపేతం చేసారని అన్నారు ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దండు శీను, జిల్లా ప్రధాన కార్యదర్శి గోరటి నరసింహ, జిల్లా ఉపాధ్యక్షుడు బోడ నరసింహ, జిల్లా కార్యదర్శి రాంభూపాల్ రెడ్డి, రాష్ట్ర కౌషల్ నెంబర్ దుర్గాప్రసాద్, జిల్లా కౌన్సిల్ నెంబర్ చెక్కల లక్ష్మణ్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి క ృష? గౌడ్, మాజీ జిల్లా కార్యవర్గ సభ్యుడు శేఖర్ రెడ్డి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ధనోజు విష? చారి,మున్సిపాలిటీ అధ్యక్షుడు కర్నాటి విక్రమ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్స్ భైకని శ్రీశైలం యాదవ్, క ృష? యాదవ్, మాజీ వార్డ్ నెంబర్ జంతుక జానయ్య, పార్లమెంటు బీజేవైఎం కో కన్వీనర్ రవి రాథోడ్, అసెంబ్లీ బీజేవైఎం కన్వీనర్ పద్మ అనిల్,అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ పద్మ ప్రశాంత్, మున్సిపాలిటీ బీజేవైఎం అధ్యక్షుడు సందీప్,దేరంగుల శేఖర్,ప్రవీణ్ రెడ్డి, రేవెల్లి క ృష?, బాలు నాయక్, నరేందర్ రాథోడ్, అశోక్ యాదవ్, ఆర్ ఎం నరసింహ, చెక్కల సాయి, భరత్, తల్లోజు శ్రీనివాస్, గోరటి భరత్, లండన్ మల్లేష్ ,మరియు బీజేపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## పండుగలతో ఆధ్యాత్మిక వాతావరణం..
### ఘనంగా శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలు..
### పాల్గొన్న నీలం మధు ముదిరాజ్..



**పటాన్ చెరువు ఆగస్టు 16 పల్లె వెలుగు ప్రతినిధి:** హిందూ సోదరులు భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరుపుకునే పండుగలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంటుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. శనివారం శ్రీక ృష? జన్మాష్టమి సందరరేగా తన స్వగ్రామం చిట్కుల్ లోని వేణుగోపాల స్వామి ఆలయం,పటాన్చెరు పట్టణం లోని ఎట్టెయ్య గారి నివాసంలో శ్రీక ృష? జన్మాష్టమి సందరరేగా నిర్వహించిన వేడుకలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అర్చకులతో ఆశీర్వచనం తీసుకున్నారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ఆ శ్రీక ృషునుని క ృప రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలి అని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,భక్తులు, ప్రజలు, పాల్గొన్నారు..



## జాగృతి జిల్లా అధ్యక్షుడిగా రెండోసారి హరీష్ రెడ్డి ఎన్నిక



**భూపాలపల్లి ఆగస్టు 16 పల్లె వెలుగు ప్రతినిధి:** తెలంగాణ జాగ ృతి జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడిగా రెండోసారి మాడ హరీష్ రెడ్డి ఎన్నికైనారు.ఈ సందరరేగా వారు మాట్లాడుతూ నా మీద నమ్మకం తెలంగాణ జాగ ృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నన్ను రెండోసారి అధ్యక్షుడిగా నియమించినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని వారు అన్నారు తెలంగాణ జాగ ృతిని ద్వారా మరిన్ని కార్యక్రమాలు చేసి ప్రజల్లోకి తీసుకెళ్తానని వారు అన్నారు.

## వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.
### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.



**మంచిర్యాల బ్యూరో ఆగస్టు 16, పల్లె వెలుగు** వాతావరణ శాఖ సూచన, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రజారక్షణ విషయంగా అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని, భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని హాజీపూర్ మండలంలో గల శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టును సందర్శించి ప్రాజెక్టులో నీటిమట్టం వివరాలను పరిశీలించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... రానున్న 24 నుండి 36 గంటలు భారీ నుండి అతి భారీ వర్ష సూచన ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. శనివారం మంచిర్యాల జిల్లాలో రెడ్ అలర్ట్, ఆదివారం ఆరెంజ్ అలర్ట్ ఉందని, ప్రజారక్షణ దిశగా అధికార యంత్రాంగం పూర్తి స్థాయిలో చర్యలు చేపడుతుందని తెలిపారు. ఎల్లంపల్లి ప్రాజెక్టులో ప్రస్తుతం 15.6 టి.ఎం.సి. నీరు ఉందని, ఎస్.ఆర్.ఎస్.పి., కడెం ప్రాజెక్టుల నుండి నీటిని విడుదల చేయడంతో ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి ఇన్ఫ్లో పెరుగుతుందని, ప్రాజెక్టులో 17 టి.ఎం.సి. నీటిమట్టం దాటితే ప్రజలకు ప్రమాద హెచ్చరికలు జారీ చేసి నీటిని విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. టామ్ టామ్ ద్వారా నది పరివాహక ప్రాంతాల వద్దకు వెళ్లకుండా, వాగు, నది దాటకూడదని ప్రజలకు తెలియపరచడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాసం ఏర్పాటు చేసే బిచ్చగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. శిథిలావస్థలో ఉన్న భవనాలలో నివసించే వారిని వెంటనే తరలించాలని, వాగులు, నదులు ఉద ృతంగా ప్రవహించే సమయంలో ప్రజలను, వాహనదారులను అటువైపుగా వెళ్లకుండా సిబ్బందితో కొండగట్టు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. రహదారులు, కల్వర్టులు దెబ్బతింటే ఆ ప్రాంతంలో ప్రమాద సూచికలు ఏర్పాటు చేసి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు, వైద్య సిబ్బంది వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, పశు నష్టం జరగకుండా జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రజల తక్షణ సహాయం కోసం సమీక ృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ 08736- 250501 ఏర్పాటు చేసి 24 గంటలు అందుబాటులో ఉంటున్నామని తెలిపారు. జిల్లాలో 90 మంది సభ్యులతో కూడిన 3 ఎస్.డి.ఆర్.ఎఫ్. బ ృందాలు, రక్షణ పరికరాలతో తక్షణ సహాయం కోసం సిద్ధంగా ఉన్నామని తెలిపారు. లో లెవెల్ కాజ్ వేల వద్ద ప్రజలు వెళ్లకుండా భారీ కేడ్లు ఏర్పాటు చేసి బందోబస్తు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా యంత్రాంగం క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి అప్రమత్తత చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి.





## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.

**మంచిర్యాల బ్యూరో ఆగస్టు 16, పల్లె వెలుగు** జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాల సూచన ఉన్నందున ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, త్రాగు నీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలోని 9, 12, 13 వార్డులలో పర్యటించి వార్డులలో చేరిన వర్షపు నీటి స్థితిని పరిశీలించి కొత్త కొమ్ముగూడెం గ్రామంలోని చెరువు నీటి నిల్వ పరిస్థితిని మండల తహసిల్దార్ దిలీప్ కుమార్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ శాఖ సూచన ప్రకారం మంచిర్యాల జిల్లాలో శనివారం రోజున రెడ్ అలర్ట్, ఆదివారం రోజున ఆరెంజ్ అలర్ట్ ఉన్నందున ప్రజల రక్షణ కొరకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. జిల్లాలోని కాజ్ వే లు, వాగులు, నదుల వద్దకు ప్రజలు ఎవరు వెళ్లకుండా పోలీస్, రెవెన్యూ, పంచాయతీ శాఖల అధికారుల సమన్వయంతో బందోబస్తు ఏర్పాటు నిర్వహిస్తున్నామని, లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీటి సరఫరా చేయడంతో పాటు పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక ద ృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. నివాస ప్రాంతాలలో నీటి విలువలు లేకుండా తొలగించాలని, అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శు భ్రపరచాలని తెలిపారు. జిల్లాలో వరదలకు సంబంధించి ఎలాంటి సమస్య వచ్చిన ఎదుర్కునేందుకు 3 ఎస్.డి.ఆర్.ఎఫ్. బ ృందాలు, జిల్లా అధికారులతో సిద్ధంగా ఉన్నామని, ప్రజల రక్షణకు కావలసిన పరికరాలు అందుబాటులో పెంచడం జరిగిందని, గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచామని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ సంపత్ తో కలిసి మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి రిజిస్టర్లు పరిశీలించి ప్రజల తక్షణ సహాయం కొరకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి సిబ్బందిని నియమించాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి వార్డులు, ల్యాబ్, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వ్యక్తిగత శు భ్రత, పరిసరాల పరిశుభ్రత ప్రజలకు వివరించాలని తెలిపారు. అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటిస్తూ అందుబాటులో ఉండి బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# దెబ్బతిన్న రహదారుల పునరుద్ధరణ పనులు చేపట్టాలి.





## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.

**మంచిర్యాల బ్యూరో ఆగస్టు 16, పల్లె వెలుగు** జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న రహదారుల పనులు నీటి ప్రవాహం తగ్గిన తర్వాత చేపట్టి పునరుద్ధరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని కోటపల్లి మండలం ఎదులబంధం గ్రామపంచాయతీలో తుంతుంగ వాగు సమీపంలో గల చెరువు పక్కన పాక్షికంగా దెబ్బతిన్న ఆర్ %డ% బి రోడ్డును మండల తహసిల్దార్ రాఘవేందర్ రావు, మండల పరిషత్ అభివ ృద్ధి అధికారి నాగేశ్వర్ రెడ్డి లతో కలిసి పరిశీలించి నీళ్లు తగ్గిన తరువాత పైపులు వేసి తాత్కాలిక మరమ్మతులు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ శాఖ సూచన మేరకు రాబోవు మూడు రోజుల పాటు భారీ వర్షాల ద ృష్ట్యా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికార యంత్రాంగం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాలు, వాగులు, లోతట్టు ప్రాంతాలలో అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని ప్రాజెక్టులు, ఉధ ృతంగా ప్రవహించే నదులు, వాగుల వద్దకు ఎవరు వెళ్లకూడదని, పోలీసు శాఖ అధికారులు బందోబస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. అత్యవసర సమయాలలో మాత్రమే ప్రజలు బయటకు రావాలని తెలిపారు. తక్షణ సహాయం, పునరావాస కేంద్రాల సమాచారం, ఇతర వివరాల కొరకు జిల్లాలోని నస్పూర్ లో గల సమీక ృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ 08736-250501 నంబర్ ఏర్పాటు చేసి, 24 గంటలు తక్షణ సహాయం సేవలు అందుబాటులో ఉంచడం జరిగిందని, జిల్లాలో వరద, ఘటనల సమాచారం ఎప్పటికప్పుడు కంట్రోల్ రూమ్ కు అందించాలని తెలిపారు. వర్షాలు ఆగిన తర్వాత దెబ్బతిన్న రోడ్డు ప్రాంతంలో కల్వర్టు మంజూరు చేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





# ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

## శ్రీ కృష్ణుడి గోపికల వేషధారణల్లో ఆకట్టుకున్న చిన్నారులు

**పల్లె వెలుగు న్యూస్** కృషా?ష్టమి వేడుకలు శనివారం షాద్ నగర్ లో వైభవంగా జరుపుకున్నారు. శ్రీ కృష? జన్మాష్టమిని పురస్కరించుకుని నియోజకవర్గంలోని కొందుర్గు, చౌదరి గూడెం, కేశంపేట, నందిగామ, కొత్తూరు, ఫరూఖ్ నగర్ మండలాలతో పాటు షాద్ నగర్ పట్టణంలోని పలు ఆలయాల్లో భక్తి, శ్రద్ధలతో పూజలు నిర్వహించి నైవేద్యాలను సమర్పించారు. హిందువులు అత్యంత ఘనంగా జరుపుకునే పండగలలో ఒకటి కృషా?ష్టమి. శ్రీ మహా విష?వు అవతారం అయిన శ్రీ కృష?డి పుట్టినరోజే.. శ్రీకృష? జన్మాష్టమి. ఏటా శ్రావణ మాసం కృష? పక్షంలోని అష్టమి తిథి రోహిణి నక్షత్రం రోజు కృషా?ష్టమి వేడుకలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఆయా పాఠశాలల్లో శ్రీక ృష?ని జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా పాఠశాలలో చిన్నారులు శ్రీక ృష?డు, రాధా గోపికల వేషధారణలతో కోలాటం న ృత్యాలతో వేడుకల్లో పాల్గొన్నారు. విద్యార్థినీ, విద్యార్థులకు శ్రీక ృష?ని, గోపికల వేషాధరణతో ఉట్టికొట్టె కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు ఉట్టికొట్టె కార్యక్రమంలో ఎంతో సంతోషంగా పాల్గొన్నారు. చిన్నారుల న ృత్యాలు, సాంస్క ృతిక కార్యక్రమాలు, వేషధారణలు చూపరులను ఆకట్టుకున్నాయి. అదేవిధంగా ఇళ్లలో



చిన్నారులను గోపిక, కృష?డిగా ముస్తాబు చేసి తల్లిదండ్రులు మురిసి పోయారు. అదేవిధంగా పలుచోట్ల ఉట్టి కొట్టే వేడుకలను ఘనంగా నిర్వహించారు. దీంతో అంతటా ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది.

## జిల్లా బాధ్యతలు అలంకరించిన శుభా సందర్భంగా జిల్లా నాయకులకు ఘనంగా సన్మానం



**పల్లె వెలుగు న్యూస్** ఆమనగల్ మున్సిపాలిటీ ఆలేటి నారాయణ ఫంక్షన్ హాల్ లో ఆమనగల్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు కర్నాటి విక్రమ్ రెడ్డి ఆధ్వర్యంలో %దీజీూ% జిల్లా ప్రధాన కార్యదర్శిగా గోరటి నరసింహ్మా, జిల్లా ఉపాధ్యక్షులుగా దండు శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులుగా బోడ నరసింహ్మా, జిల్లా కార్యదర్శిగా రాంభూపాల్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యుడు చెక్కల లక్ష్మణ్ కి ఘనంగా సన్మానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, దుర్గా ప్రసాద్, సూర్య కృష? గౌడ్, శేఖర్ రెడ్డి, దుడ్డు కృష? యాదవ్, బైకని శ్రీశైలం యాదవ్, జంతుక జనయ్య, నరేష్ చారి, తోట మల్లేశ్, పద్మ అనిల్ కుమార్, రవి రాథోడ్, పద్మ ప్రశాంత్, చెక్కల సాయి, బైకని అశోక్, నరేందర్ రాథోడ్, సందీప్, బాలు, కృష?, భారత్ గౌడ్, దేరంగుల రాజశేఖర్, ప్రవీణ్ రెడ్డి, నర్సింహ, వెంకటేశ్, %=వీ% నర్సింహ లండం మల్లేశ్, %ూా=% భారత్, గణేష్, బాలు నాయక్, లాలు నాయక్,బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## బిజెపి జిల్లా కార్యాలయంలో భారత మాజీ ప్రధాని వాజ్పేయి గారి వర్ధంతి కార్యక్రమం



**నాగర్ కర్నూల్ ఆగస్టు16 పల్లెవెలుగు దినపత్రిక:** భారత మాజీ ప్రధానమంత్రి శ్రీ అటల్ బిహారి వాజ్పేయి గారి వర్ధంతి కార్యక్రమం నాగర్ కర్నూల్ బిజెపి జిల్లా కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర గౌడ్ గారు మాట్లాడుతూ వాజ్పేయి గారు మధ్యప్రదేశ్లోని గాల్వియర్ ప్రాంతంలో 1924 డిసెంబర్ 25వ తేదీన జన్మించారు. ఆయన బాల్యం నుంచే రాష్ట్రీయ స్వయంసేవ సంఘంలో సభ్యునిగా చేరి సంఘ ప్రచారంగా పనిచేశారు. వాజ్పేయి గారు మన దేశానికి మూడుసార్లు ప్రధానమంత్రిగా పనిచేశారు. వాజ్పేయి గారు 1980లో భారతీయ జనతా పార్టీని స్థాపించారు మరియు దానికి మొదటి అధ్యక్షునిగా ఆయనే వ్యవహరించారు. 1977లో మొరార్జీ దేశాయి ప్రధానిగా ఉన్న సమయంలో ఆయన విదేశాంగ మంత్రిగా పనిచేశారు. ఈయన ప్రధానిగా ఉన్న సమయంలోనే రాజస్థాన్లోని ప్రోగ్రాం లో అణు పరీక్షలు విజయవంతంగా నిర్వహించడం జరిగింది. భారతదేశంలో అటాక్ నుంచి కటక్ మరియు కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు జాతీయ రహదారుల అనుసంధానం ఉండాలని నేషనల్ హైవే లను నిర్మాణం చేయించడం జరిగింది. గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణ ప్రాంతాలకు రోడ్లు అనుసంధించడానికి ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన పథకాన్ని ప్రవేశపెట్టారు. వాజ్పేయి గారికి పద్మ విభీషణ్ మరియు భారతరత్న అవార్డు కూడా ఆయన పొందారు. వాజ్పేయి గారు 2018 ఆగస్టు 16 తేదీన పరమ పదించారు. వారు చనిపోయిన ఆగస్టు 16వ తేదీని కేంద్ర ప్రభుత్వం సుపరిపాలన దినోత్సవం గా ప్రకటించడం జరిగింది.అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆఫీసు సెక్రటరీ చందు, టౌన్ ప్రధాన కార్యదర్శులు బొట్టు శీను జగదీశ్వర్ రెడ్డి, మాజీ టౌన్ అధ్యక్షులు రాము,నాయకులు సుధాకర్, సైదులు, చారి, బాలస్వామి, లక్ష్మ రెడ్డి,సంజీవ్ రెడ్డి, మొదలగు వారు పాల్గొన్నారు.

## భారీ వర్షానికి చెట్టు కూలిన, ట్రాఫిక్ క్లియర్ చేసిన ఎస్ఐ సురేష్..

**వెలుగోడు, ఆగస్టు 16 పల్లె వెలుగు** :శనివారం రాత్రి వెలుగోడులో కురిసిన భారీ వర్షం కారణంగా నంద్యాల రోడ్‌లోని ఇందిరానగర్‌లో ఓ పెద్ద చెట్టు ఆకస్మికంగా కూలిపోయింది. రోడ్డుపై బలంగా పడిపోయిన ఆ చెట్టు కారణంగా వాహనాలు అక్కడికక్కడే నిలిచిపోయాయి. స్థానికులకు ఇబ్బంది కలగగా, ట్రాఫిక్ పూర్తిగా స్తంభించింది.ఈ విషయాన్ని తెలుసుకున్న వెంటనే ఎస్ఐ సురేష్ అక్కడికి చేరుకుని సిబ్బందితో కలిసి చెట్టును తొలగించే చర్యలు చేపట్టారు. కొద్ది సేపటిలోనే రోడ్డును మళ్లీ క్లియర్ చేసి, వాహనం చలనం సజావుగా కొనసాగేలా చేశారు. ప్రజలు ఎస్ఐ సురేష్ వేగవంతమైన స్పందనకు ప్రశంసలు తెలిపారు.



## భక్తులతో పోటెత్తిన మహానంది పుణ్యక్షేత్రం

**మహానంది ఆగస్టు 16 పల్లె వెలుగు** మహానంది పుణ్యక్షేత్రంకు భక్తులు పోటెత్తారు.వరుసగా మూడు రోజులు సెలవులు రావడంతో శ్రీ కామేశ్వరీ సహిత మహానందీశ్వర స్వామివార్ల దర్శనానికి వందలాది మంది భక్తులు వివిధ ప్రాంతాల నుండి మహానందికి చేరుకున్నారు.స్థానిక కోనేరులలో పుణ్యస్నానాలు ఆచరించి స్వామి,అమ్మవార్లకు అభిషేకార్చన పూజలు నిర్వహించుకున్నారు.భక్తుల రద్దీ సందర్భంగా ఆలయ ఈవో శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో,ఏఈఓ మధు,పర్యవేక్షకులు శశిధర్ రెడ్డి,సుబ్బారెడ్డి,టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగ మల్లయ్యలు,సిబ్బంది భక్తులకు ఎటువంటి అవాంతరాలు జరగకుండా చర్యలు తీసుకున్నారు. వందల సంఖ్యలో వాహనాలు చేరుకోవడంతో ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా ఎస్ ఐ రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పోలీసులు వెంకటరమణ,చంద్రశేఖర్,నాగశేషన్న,తదితరులు చర్యలు చేపట్టారు.

## మండల వ్యాప్తంగా కృష్ణాష్టమి వేడుకలు ప్రారంభం

**అమరాపురం పల్లె వెలుగు న్యూస్ ఆగస్టు 16:** మండల పరిధిలోని వలస, అమరాపురం, ఉదుగురు, హేమావతి గ్రామాలలో శ్రీక ృష? జయంతి ఉత్సవాల్లో భాగంగా ఉదయం 6 గంటలకు గంగా పూజ గోపూజ కార్యక్రమాలు యాదవ యువక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామివారి చిత్రపటం తో పాటు కలశాలతో ఊరేగింపుగా విచ్చేసి ప్రతిష్టాపన చేసి విశేష పూజా కార్యక్రమాలను యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. విచ్చేసిన భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా వలస గ్రామంలో శ్రీకృష? జయంతి వేడుకల సందర్భంగా స్వామివారిని ఎద్దుల బండి పై ఊరేగింపుగా గ్రామ సమీపంలోని వంకలోకి తీసుకెళ్లి యాదవ యువక సంఘం సభ్యుల ఆధ్వర్యంలో గంగా పూజ గోపూజ కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని యాదవ యువక సంఘం సభ్యులు మరియు మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి విశేష పూజలను నిర్వహించారు . అదేవిధంగా తమ్మడేపల్లి గొల్ల హట్టి లో కూడా కృషా?ష్టమి వేడుకలు సందర్భంగా గంగా పూజ హోమాధి కార్యక్రమాలను యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాలు మూడు రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

# అంగరంగ వైభవంగా యాదవ పండుగ

## ఉట్లు కొట్టి, పాకుడు స్తంభం ఛేదించి ఆనందోత్సాహాలతో శ్రీకృష్ణాష్టమి వేడుకలు.



**కేసముద్రం, ఆగస్టు 16 పల్లె వెలుగు** శ్రీక ృష్ణష్టమి పుట్టిన రోజు సందరరేగా యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీక ృష? జన్మదిన వేడుకలను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. శనివారం కేసముద్రం మండలం కల్వల గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయం ఎదురుగా శ్రీ క ృషా?ష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా, కన్నుల పండువగా నిర్వహించారు. తొలుత యాదవ కులస్తులు కుటుంబ సమేతంగా గ్రామంలో పాకుడు స్తంభాన్ని ఊరేగింపు నిర్వహించగా మహిళలు మంగళహారతులతో నీరాజనం పట్టి స్వాగతం పలికారు. అనంతరం ప్రజల మధ్య ఉట్లు కొట్టుట, జారుడు స్తంభం కార్యక్రమాలు నిర్వహించగా యాదవ యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. తదనంతరం పాకుడు స్తంభం చేదనకు పూనుకున్న యువకులు పలుమార్లు ప్రయత్నించి చివరకు చేధించడంతో శ్రీ క ృష? జన్మదిన వేడుకలను ముగించారు. ఈ సందరరేగా యాదవ సంఘం పెద్దలు మాట్లాడుతూ శ్రీక ృష?డు ఒక అవతార పురుషుడే గాక, భగవద్గీత ద్వారా జీవితానికి సంబంధించిన అనేక విషయాలు నేర్పి లోకంలో ఉండే ప్రతి ఒక్కరికి దారి చూపారని, అతని పుట్టిన రోజున నిర్వహించుకునే వేడుకల్లో పాల్గొన్న వారిని సాక్షాత్తు శ్రీక ృష?డిగా భావిస్తామని, శ్రీ క ృష?డి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజుల నర్సయ్య, బయ్య రాములు,రాజుల శ్రీను,బయ్య మల్లయ్య, రాజుల రమేష్,యాదయ్య,రాజుల గుట్టయ్య, మనోజ్ ,హరిష్,



క్రిష్ట, భానుప్రసాద్, కుర్రు గుట్టయ్య, బయ్య వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## నేడు వలసలో స్త్రీ శక్తి కార్యక్రమం జయప్రదం చేయండి: పంచాయతీ కన్వీనర్ బిఎస్ నాగరాజు



**అమరాపురం పల్లె వెలుగు న్యూస్ ఆగస్టు 16:** మండల పరిధిలోని మడకశిర నియోజకవర్గం శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పే స్వామి ఆదేశాల మేరకు వలస గ్రామం నందు స్థానిక తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పంచాయతీ కన్వీనర్ బిఎస్ నాగరాజు మరియు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా రాష్ట్ర మహిళా మణులకు శ్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణం కార్యక్రమంలో సాయంత్రం నాలుగు గంటలకు హిందూపురం నుండి వయా వీ అగ్రహారం బస్సు సమయానికి వలస పంచాయతీలోని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు మరియు మండల కన్వీనర్ క ృష?మూర్తి, మాజీ మండల కన్వీనర్ సింగల్ విండో అధ్యక్షుడు గణేష్, మాజీ జడ్పిటిసి కె నర్సింహమూర్తి, మాజీ మండల కన్వీనర్ శివ రుద్రప్ప, మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ గౌడ్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయకుమార్ మరియు మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వలస పంచాయితీ కన్వీనర్ బిఎస్ నాగరాజు పిలుపునిచ్చారు.

## ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు.



**కేసముద్రం, ఆగస్టు 16 పల్లె వెలుగు** క ృష్ణాష్టమి వేడుకలను మండలం లోని నారాయణపురం గ్రామంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా శ్రీక ృష?డు, గోపిక వేషధారణలో చిన్నారులు తాడూరి సహస్ర, శ్రీవిద్య చూపరులను ఆకట్టుకున్నారు. పిల్లన గ్రోవితో చిన్నారుల ఆటపాటలు అందరినీ అలరించాయి. చిన్నారులు శ్రీక ృష?డు, గోపిక వేషధారణలో గ్రామస్తులకు కనిపించడంతో మురిసిపోతూ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## ఏలూరు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని సమస్యలు యువనేత దృష్టికి తీసుకెళ్లిన ఎంపీ మహేష్ కుమార్.

### ఆయా అభివృద్ధి పనులకు విధులు మంజూరు చేయాలని కోరిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్.

### ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన మంత్రి లోకేష్.

**ఏలూరు/అమరావతిచీఫ్ బ్యూరో, ఆగస్టు 16:పల్లె వెలుగు** ఏలూరు పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ కుమార్ ఈరోజు మధ్యాహ్నం రాష్ట్ర ఐటి, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ను ఉండవల్లిలో ఆయన నివాసంలో కలిశారు. ఏలూరు పార్లమెంటు నియోజకవర్గానికి సంబంధించి పలు విషయాలు పై చర్చించి మంత్రి లోకేష్ కు వినతిపత్రం అందించారు. వేలేరుపాడులో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేయాలని, నూజివీడు ఐఐఐటి కి రూ: 12.17 కోట్లు, ఏలూరు లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు రూ: 12.60 కోట్లు, ఏలూరులోని జిల్లా గ్రంధాలయ సంస్థకు కొత్త భవనం నిర్మాణం కోసం రూ: 3 కోట్లు మంజూరు చేయవలసిందిగా ఎంపీ కోరడం జరిగింది. అంతేగాకుండా, వెనుకబడ్డ గిరిజన ప్రాంతం కొయ్యలగూడెంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఒక ఫైర్ స్టేషన్ కూడా మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన మంత్రి నారా లోకేష్ ను ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరారు. వీటితోపాటు మరికొన్ని అంశాలను కూడా మంత్రి ద ృష్టికి తీసుకువెళ్లారు ఎంపీ పుట్టా మహేష్. వీటిలో సీఎంఆర్ఎఫ్ నిధుల విడుదలలో ఆలస్యం, పామాయిల్ ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ, కోకో రైతుల సమస్య, సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ కి కొల్లేరు రిపోర్ట్ అందించటం, పెండింగ్ లో ఉన్న సత్యసాయి ( సిపిడబ్ల్యూఎస్ ) స్కీమ్ వర్కర్ల జీతాలు, వంటి మరికొన్ని విషయాలను మంత్రి నారా లోకేష్ ద ృష్టికి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తీసుకెళ్లారు.అనంతరం యువగళం పాదయాత్రపై రూపొందించిన పుస్తకాన్ని మంత్రి నారా లోకేష్ ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు బహుకరించడం జరిగింది. విషయాలను వివరంగా అడిగి తెలుసుకున్న మంత్రి నారా లోకేష్ సానుకూలంగా స్పందించారని, వీలైనంత త్వరలో అన్నింటినీ పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు ఎంపీ పుట్టా



మహేష్ ఒక ప్రకటన లో తెలిపారు.

## ఇంటర్నేషనల్ బ్యాడ్మింటన్ పోటీలకు అంపైర్‌గా కొమ్ము రాజేందర్.



**కేసముద్రం, ఆగస్టు 16 పల్లె వెలుగు :**ఈ నెల 19 నుండి 24 వరకు హైదరాబాద్ లోని కోటాక్ పుల్లెల గోపిచంద్ బ్యాడ్మింటన్ అకాడమీలో జరగనున్న 'కోటాక్ ఇండియా జూనియర్ ఇంటర్నేషనల్ సిరీస్-2025' బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌కు అంపైర్‌గా కేసముద్రం(స్టే) లోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు డా.కొమ్ము రాజేందర్ ఎంపికయ్యారు. బ్యాడ్మింటన్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ డా.యం.జితేందర్ రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డా.యస్.రమేష్ కుమార్, డా. పింగిళి రమేష్ రెడ్డిలు శనివారం ఒక ప్రకటనలో ఈ విషయాన్ని తెలిపారు. ఈ ఛాంపియన్‌షిప్‌లో ప్రపంచ అగ్రశ్రేణి జూనియర్ క్రీడాకారులు పాల్గొంటారని, రాజేందర్ గతంలో అనేక జాతీయ, అంతర్జాతీయ పోటీలకు న్యాయనిరే?తగా వ్యవహరించారని పేర్కొన్నారు. అంపైర్ గా ఎంపికైన రాజేందర్‌ను ట్రెజరర్ డి.నాగకిషన్, ఉపాధ్యక్షులు నిమ్మ మోహన్ రావు, డా. శ్రీనివాసరెడ్డి, డా.ఏటిఅర్టి ప్రసాద్, డా. శ్రీధర్, ఆర్. శ్యాంకుమార్, కిశోర్, శ్యాంప్రసాద్ తదితరులు అభినందించారు.

## ప్రోటోకాల్పకరమే ఇక్కడ అన్ని చర్యలు తీసుకోవడం జరిగింది జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

**వై ఎస్ ఆర్ కడపచీఫ్ బ్యూరో,ఆగస్టు 16:** జిల్లా లో ప్రోటోకాల్ విధులను సమర్ధవంతంగా నిర్వహించడం లో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు.. శనివారం జిల్లా కలెక్టర్ టెలి కానారేన్స్ ద్వారా ప్రోటోకాల్ విధులపై సంబంధిత రెవిన్యూ అధికారులతో సమీక్షించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నిర్వహించే ప్రతి కార్యక్రమం ను విజయవంతం చేసేందుకు అన్ని శాఖలు కలిసి సమిష్టిగా పనిచేస్తాయని ప్రోటోకాల్ విషయంలో రెవెన్యూ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పని చేయాలని ఆదేశించారు. 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో కడప పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు ప్రజా ప్రతినిధులకు, అధికారులకు,ఉపాధ్యాయులకు విద్యార్థులకు, ప్రజలకు జిల్లా పరిపాలన యంత్రాంగం ప్రోటోకాల్ ప్రకారము తగిన సౌకర్యాలు కల్పిస్తూ ఎవరికీ ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకొని పండుగ వాతావరణం లో ఈ వేడుకలు జరుగుటకు ఏర్పాట్లు చేసి ఉన్నామని,ఈ సమయాన కడపకు చెందిన ఒక ప్రజా ప్రతినిధి వేడుకలు ప్రారంభమయిన ఒకటిన్నర గంట తరువాత అక్కడికి రావడం జరిగినదని, ప్రోటోకాల్ ప్రకారమే ఇక్కడ అన్ని చర్యలు తీసుకోవడం జరిగినదని,ఇతర ప్రజా ప్రతినిధుల కొరకు వేదిక ప్రక్కన వి ఐ



పి లు కూర్చోనుటకు గ్యాలరీ ని ఏర్పాటు చేయడం జరిగినదని,సదరు ప్రజా ప్రతినిధి ఆలస్యంగా రావడము మరియు తాము ఆలస్యంగా వచ్చు విషయాన్నీ ముందస్తుగా అధికారులకు కనీసం వారి వ్యక్తిగత సహాయకుల వారి ద్వారా కూడా తెలియపరచ లేదని ప్రజలు,అధికారులు పాల్గొను కార్యక్రమం గనుక సదరు ప్రజా ప్రతినిధికి కేటాయించిన సీటు నందు ఇతరులు కూర్చోవటం గమనించిన జిల్లా రెవిన్యూ అధికారి మరియు ఇతర అధికారులు వెంటనే వారిని అక్కడ నుండి పంపించి సదరు ప్రజా ప్రతినిధి వారిని ఆహ్వానించడం జరిగినదని, అయినను సదరు ప్రజా ప్రతినిధి వారు అక్కడ కుర్చోనుటకు విముఖత వ్యక్తం చేసినందున వెంటనే ఆ ప్రజా ప్రతినిధి వారికి వేదికపై ప్రత్యేకంగా కుర్చీని సమకూర్చి ఆహ్వానించడం జరిగినదని. ముందుగానే వేదికపై సీటు వేయలేదని అసహనంగా ఉన్న ఆ ప్రజా ప్రతినిధి వారు వేదిక ప్రక్కన నిలబడి ఉండుట గమనించిన జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు జిల్లా అదనపు మేజిస్ట్రేట్ వారు వేదిక పై ఆశీనులు కామని కోరినను వేదికపైకి రాకుండా అక్కడే నిలువబడి ఉన్నారని,తదుపరి స్వయముగా జిల్లా కలెక్టర్ వారు వేదికపైకి రావాలని సదరు ప్రతినిధిని ఆహ్వానించినను వేదికపైకి రాకుండా వెళ్ళడం జరిగిందని, ఈ సంఘటన పై ప్రోటోకాల్ విషయం లో ప్రజాప్రతినిధి కి జరిగిన అసౌకర్యమునకు చింతిస్తున్నామని రెవెన్యూ అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రోటోకాల్ విషయంలో భవిష్యత్తు లో ఇటువంటి సంఘటన లు జరగకుండా అప్రమత్తతతో ప్రత్యేక శ్రద్ధతో వ్యవహరించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. భవిష్యత్తులో ఇలాంటివి పరిణామాలు పునరావ ృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను స్పష్టమైన ఆదేశాలిచ్చారు. ప్రోటోకాల్ మేరకు ప్రజా ప్రతినిధులను గౌరవించాల్సి ఉందని స్పష్టం చేశారు. ఇకపై ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఈ వ్యవహారంపై రెవెన్యూ సంఘాల విన్నపాలను కూడా పరిశీలిస్తున్నామన్నారు.

## పిఆర్టియు జిల్లా ఉపాధ్యక్షులు, మండల కార్యదర్శుల నియామకం.





**కేసముద్రం, ఆగస్ట్ 16(పల్లె వెలుగు** మానుకోట జిల్లా కేసముద్రం మండలం కల్వల మోడల్ స్కూల్ ఉపాధ్యా యులు జంజీరాల చంద్రశేఖర్ జిల్లా ఉపాధ్యక్షులుగా, గుంజి వేద ప్రకాష్ కేసముద్రం మం డల కార్యదర్శిగా నియమితుల య్యారు. ఇటీవల జిల్లా కేంద్రంలో జరిగిన పిఆర్టియు జిల్లా స్థాయి సమావేశంలో వీరిని నియమించినట్లు పిఆర్టియు మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మిరియాల సతీష్ రెడ్డి, చాగర్లమూడి శ్రీధర్ లు తెలిపారు. వీరి నియామకం పట్ల పిఆర్టియు కేసముద్రం మండల అధ్యక్షులు గోపాల శ్రీధర్, ప్రధాన కార్యదర్శి బీరం జనార్ధన్ రెడ్డి, కల్వల మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ నవీన్, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## సర్ధార్ సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణకు తరలిన గౌడన్నలు.



**కేసముద్రం, ఆగస్ట్ 16 పల్లె వెలుగు**: మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో శనివారం జరిగిన బహుజన వీరుడు సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణకు మండలంలోని కల్వల గ్రామ గౌడ సొసైటీ అధ్యక్షుడు ఓరుగంటి వెంకన్న ఆధ్వర్యంలో కల్లు గీత కార్మికులు భారీగా బైక్ ర్యాలీగా తరలివెళ్లారు. ఎందరికో స్ఫూర్తిగా నిలిచిన సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయడం పట్ల గౌడన్నలు హర్షం వ్యక్తం చేశారు. విగ్రహావిష్కరణకు తరలిన వారిలో కల్లు గీత కార్మిక సంఘం నాయకులు మోడెం వెంకటేశ్వర్లు, గౌడన్నలు వేముల మల్లేశం, చింతనూరి వెంకన్న, బొగ్గుల యాలాద్రి, మోడెం రవీందర్ గౌడ్, పెరుమాండ్ల ఎల్లా గౌడ్, గండి శ్రీనివాస్ గౌడ్, పొడేటి దినేష్ గౌడ్, పెదగాని రవి, చీకటి సతీష్ గౌడ్, చింతనూరి శ్రీధర్, బొగ్గుల చంద్రం, కందునూరి సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణుని ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి.

### యాదవ సంఘం మండల అధ్యక్షులు అల్లం వెంకటేశ్వర్లు.

### అంగరంగ వైభవంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు.



**కేసముద్రం, ఆగస్టు 16 పల్లె వెలుగు**: శ్రీక ృష?ని ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని యాదవ సంఘం కేసముద్రం మండల అధ్యక్షులు అల్లం వెంకటేశ్వర్లు అన్నారు. సంఘం మండల అధ్యక్షులు అల్లం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శనివారం కేసముద్రం స్టేషన్ లో శ్రీ క ృషా?ష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా, కన్నుల పండువగా నిర్వహించారు. తొలుత యాదవ కులస్తులు కుటుంబ సమేతంగా స్థానిక శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయానికి చేరుకొని శ్రీక ృష?డికి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారికి పండ్లు, అటుకులు, బెల్లం కలిపిన వెన్న, పెరుగు, మీగడ నైవేద్యంగా సమర్పించారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనంపై శ్రీక ృష? భగవానుడిని గ్రామంలో ఊరేగింపు నిర్వహించగా మహిళలు నీరాజనం, మంగళహారతులతో స్వాగతం పలికారు. దీంతోపాటు సాయంత్రం కూడలిలో అశేషంగా హాజరైన ప్రజల మధ్య ఉట్లు కొట్టుట, జారుడు స్తంభం కార్యక్రమాలు నిర్వహించగా చూపరులను అలరించాయి. ఈ సందరరేగా యాదవ సంఘం కేసముద్రం మండల అధ్యక్షులు అల్లం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శ్రీక ృష?డు ఒక గొప్ప అవతార పురుషుడని, భగవద్గీత ద్వారా జీవితానికి సంబంధించిన అనేక విషయాలు నేర్పి లోకంలో ఉండే ప్రతి ఒక్కరికి దారి చూపారన్నారు. ఈ కార్యక్రమంలో సారగొల్ల సంగె రాజ్ కుమార్, అల్లం నాగేశ్వర్ రావు, యాదవ సంఘం మండల ప్రధాన కార్యదర్శి నాగనబోయిన వెంకటేశ్వర్లు, నర్సింగం వెంకటేశ్వర్లు, అల్లం



శ్రీకాంత్, అల్లం నిరంజన్, అల్లం చంద్రకాంత్, తోడేటి వెంకన్న, నాగనబోయిన కొమురయ్య, శ్రీనివాస్, అల్లం గణేష్, ఐరోండ్ల మధు, గణేష్, అరుణ్ కుమార్, ఒడియాల హరి, బండి సంతోష్, తోడేటి నరేష్, వెలుగు కార్తీక్, నర్సింగం విష?వర్ధన్, బోడ నిఖిల్, నూకల వినయ్, హరి, కన్నెబోయిన వెంకన్న, శివకుమార్, ప్రణయ్ కుమార్, దూదిమెట్ల రోహిత్, నాలి లింగన్న, సిద్దు, ధనుష్, కొమ్ము రాజకుమార్ పాల్గొన్నారు.

## 'స్త్రీ శక్తి' పథకంపై నారా లోకేశ్ ఆసక్తికర ట్వీట్

రాష్ట్రంలోని మహిళలకు కానుకగా కూటమి ప్రభుత్వం 'స్త్రీ శక్తి' పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించే సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చింది. తాజాగా రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ ఎక్స్ వేదికగా స్పందిస్తూ... సూపర్ సిక్స్ హామీలలో ఒకటైన ఈ పథకాన్ని ప్రారంభించడం గర్వంగా ఉందని తన పోస్టులో పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం కేవలం ఒక సౌకర్యం మాత్రమే కాదని, అది వారి స్వేచ్ఛకు, గౌరవానికి, ప్రభుత్వంపై వారికున్న నమ్మకానికి నిదర్శనమని ఆయన అభిప్రాయపడ్డారు. "ఈ ఉచిత బస్సు టికెట్ మహిళల సాధికారతకు ప్రతీక. ఇది కేవలం ప్రయాణం కాదు, సమాన అవకాశాల దిశగా వేస్తున్న ఒక ముందడుగు. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళా సాధికారతకు మా ప్రభుత్వం పట్టం కట్టింది" అని లోకేశ్ తెలిపారు.





# శాస్త్రోక్తంగా గోపూజ

**శ్రీశైలం ఆగస్టు 16 పల్లె వెలుగు:** )క ృషా?ష?మి పర్వదినాన్ని పురస్కరించుకుని దేవస్థానం ఉదయం ఆలయ ప్రాంగణంలోని శ్రీగోకులంలో గోపూజను నిర్వహించింది. ప్రతినిత్యం ఆలయంలో ప్రాతకాల సమయంలో నిత్యసేవగా గోపూజ నిర్వహించబడుతున్నప్పటికీ, క ృషా?ష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ రోజు నిత్యసేవతో పాటు విశేషంగా గోపూజ జరిపించబడింది. శాస్త్రోక్తంగా జరుపబడిన ఈ గోపూజలో ముందుగా ఆలయప్రాంగణంలోని శ్రీ గోకులములో గోవులకు, గోవత్సాలకు (ఆవుదూడలకు) పూజాదికాలు జరిపించబడ్డాయి. ఈ విశేష కార్యక్రమములో ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు, వేదపండితులు పూజాసంకల్పాన్ని పఠించారు. ఈ సంకల్పములో సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, అతివ ృష్టి, అనావ ృష్టి నివారించబడాలని, పాడిపంటలతో దేశం, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, అగ్నిప్రమాదాలు, వాహనప్రమాదాలు మొదలైనవి నిరోధించబడాలని, అందరికి శ్రేయస్సు కలగాలని చెప్పబడింది. ఆ తరువాత పూజాదికాలు నిర్విఘ్నంగా జరిగేందుకుగాను ముందుగా మహాగణపతిపూజ జరిపించబడింది. ఉపచారాలతో అనంతరం శ్రీసూక్తంతోనూ, గో అష్టోత్తరమంత్రంతోనూ, గోవులకు షోడశ పూజాదికాలు జరిపించబడ్డాయి. చివరగా గోవులకు నివేదన, నీరాజన మంత్రపుష్పాలు సమర్పించబడ్డాయి.తరువాత దేవస్థాన గో సంరక్షణశాలలో కూడా శ్రీక ృష?ని పూజ, గో పూజ జరిపించబడ్డాయి.మన వేదసంస్క ృతిలో గోవుకు ఎంతో విశేషస్థానం ఉంది. మన వేదాలు ఉపనిషత్తులు, శాస్త్రాలు, పురాణాలు మొదలైనవన్నీ కూడా గోపూజ ఫలితాన్ని విశేషంగా పేర్కొన్నాయి. గోవు సకల దేవతలకు ఆవాస స్థానం కావడం చేత గోవును పూజించడం వలన దేవతలందరినీ పూజించిన ఫలితం లభిస్తుందని పురాణాలు పేర్కొంటున్నాయి. అంతేకాకుండా గోపూజను ఆచరించడం వలన లోకం సుభిక్షంగా ఉంటుందని, శాస్త్రాలు పేర్కొంటున్నాయి. ముఖ్యంగా జగన్మాత లలితాపరమేశ్వరి గోవురూపంలో భూమిపై సంచరిస్తుందని చెప్పబడుతోంది. కాగా తాను చేసిన ప్రతిపనిలోనూ వైశిష్ట్యాన్ని బోధించిన శ్రీ క ృష?పరమాత్మ ఆవుల మంద అధికంగా ఉన్న కారణంగా గోకులంగా పేరొందిన వ్రేపల్లెలో పెరిగి గోవులను కాసి, గోపాలునిగా పేరుగాంచి, గోవుయొక్క అనంత మహిమను లోకానికి తెలియజేశాడు. ఈ కారణంగానే గోకులాష్టమి రోజున గోవును పూజించడం సంప్రదాయం అయింది. ఈ కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావుదంపతులు, అర్చకస్వాములు, వేదపండితులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# యూరియా కోసం రైతుల నిరీక్షణ.




**కేసముద్రం, ఆగస్ట్ 16 పల్లె వెలుగు::** కేసముద్రం మండలంలోని రైతులు శనివారం కేసముద్రం, ధన్నసరి ప్రాథమిక సహకార సంఘాల వద్ద రైతులు యూరియా కోసం నిరీక్షించారు. ప్రస్తుతం పంటలకు యూరియా వేసేందుకు రైతులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. రైతులందరికీ అందుబాటులో సరిపోయే నిల్వలు అందుబాటులో ఉన్నాయని చెప్పిన అధికారుల మాటలకు విరుద్ధంగా రైతులకు యూరియా అందుబాటులో లేక నానా అవస్థలు పడుతున్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద క్యూలైన్లో నిల్చునే ఓపిక లేక చెప్పులను బారులుగా లైన్లో పెట్టి నిరీక్షిస్తున్నారు. మూడు రోజులుగా ఎదురుచూస్తున్న యూరియా రాకపోవడం వల్ల రైతులు ఆందోళన చేపట్టారు. విషయం తెలుసుకున్న మండల వ్యవసాయ అధికారి వెంకన్న రైతులతో మాట్లాడుతూ రెండు రోజుల క్రితమే యూరియా కేసముద్రం మండలానికి అలాట్ అయినా గోదాం నుండి లారీ లోడ్ వర్షాల వల్ల చేయలేకపోవడం వల్ల రాలేదని, ఆదివారం కేసముద్రం మండలానికి యూరియా లారీలోడు వస్తుందని రైతులకు తెలిపారు.




# వైభవం గా ఇస్కాన్ అహోబిలం లో కృష్ణజన్మాష్టమి వేడుకలు



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగష్టు 16,పల్లె వెలుగు:** భగవద్గీతను ప్రపంచవ్యాప్తంగా వ్యాప్తి చేస్తున్న ఇస్కాన్ (అంతర్జాతీయ క ృష? చైతన్య సంఘం) అహోబిలం శ్రీ క ృష? జన్మాష్టమి వేడుకలు ఇస్కాన్ అహోబిలం ప్రాజెక్టు ఇంచార్జ్ చంద్రకేశవ దాస్ ఆధ్వర్యం లో వైభవంగా నిర్వహించారు. శనివారం పవిత్ర దినోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి ఇస్కాన్ ఆలయంలోని శ్రీక ృష? భగవానుడికి ప్రత్యేక భోజనం నివేదనతో పాటు మహాప్రసాద వితరణ చేశారు. ఈ మహాప్రసాదాన్ని అధిక సంఖ్యలో భక్తులు అందుకున్నారు. ఉట్టి కొట్టె కార్యక్రమం, భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు చూస్తూ భక్తులు పరవసులయ్యారు. శ్రీక ృష? లీలలు, క ృష? భక్తి గురించి, ఆధ్యాత్మిక ఉపన్యాసాలు నిర్వహించారు. అనంతరం శ్రీ రాధాదేవికి మహా సంప్రోక్షణ అభిషేకం నిర్వహిస్తారు. తదుపరి మహా పవిత్రమైన 108 రకాల నివేదనలు, శ్రీక ృష? జన్మాష్టమి మహోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని భక్తితో పరవసులయ్యారు.



# నారా లోకేష్ గారితో పుత్తా లక్ష్మిరెడ్డి బేటీ

**లక్ష్మిరెడ్డికీ యువగలం పాదయాత్ర పుస్తకం అందజేత**

**పులివెందులలో జడ్పిటిసి ఉపఎన్నికలు టిడిపి ఘనవిజయం**

**యువత భవిష్యత్తు మార్గదర్శకం పై లోకేష్ తో చర్చించిన పుత్తా లక్ష్మి రెడ్డి.**

**అమరావతిచీఫ్ బ్యూరో ఆగస్టు 16 పల్లె వెలుగు:** ఉండవల్లిలోని తన నివాసంలో మంత్రి నారా లోకేష్‌ను గౌరవపూర్వకంగా కలిసిన కమలాపురం యువ టీడీపీ నాయకుడు పుత్తా లక్ష్మిరెడ్డి యువగళం పాదయాత్ర పై ఒక ప్రత్యేక పుస్తకాన్ని లక్ష్మిరెడ్డి కీ అందజేసిన లోకేష్..ఈ సందర్భంగా యువత ఎదుగుదలపై, పార్టీ వ్యూహాలపై మరియు జిల్లాలో పార్టీ బలాన్ని మరింతగా పెంచే దిశగా పలు అంశాలపై చర్చించారు..కడప జిల్లాలో ఇటీవల జరిగిన పులివెందుల జడ్పిటిసి ఉప ఎన్నికలలో టీడీపీ అభ్యర్థి ఘన విజయాన్ని సాధించడంపై ఇద్దరూ విశ్లేషణ జరిపారు.. ఈ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి డిపాజిట్ కూడా కోల్పోవడం, ప్రజల్లో మారుతున్న వాతావరణానికి నిదర్శనంగా పేర్కొనబడింది..పుత్తా లక్ష్మిరెడ్డి వ్యాఖ్యానిస్తూ, ఇది కడప జిల్లాలో పార్టీకి లభిస్తున్న విశేష ఆదరణకు నిదర్శనం.. యువతలో లోకేష్ పాదయాత్ర ద్వారా సూార్తి నింపబడింది అన్నారు..

# ఏపీలో ఎల్లుండి మరో అల్పపీడనం... రెండు అల్పపీడనాలతో విస్తారంగా వర్షాలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి భారత వాతావరణ శాఖ కీలక వర్ష సూచన జారీ చేసింది. వాయవ్య బంగాళాఖాతంలో ఆగస్టు 18, సోమవారం నాటికి మరో కొత్త అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. ఇప్పటికే ఉన్న అల్పపీడనానికి ఇది తోడవడంతో, రాబోయే మూడు రోజుల పాటు రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురుస్తాయని తెలిపింది. విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ ఈ వివరాలను మీడియాకు వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం, ఈ అల్పపీడనాల ప్రభావంతో కోస్తాంధ్ర జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉంది. అదే సమయంలో రాయలసీమ ప్రాంతంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షపాతం నమోదవుతుందని ఆయన అంచనా వేశారు. సముద్రం అల్లకల్లోలంగా ఉండే ప్రమాదం ఉన్నందున, మత్స్యకారులు మంగళవారం వరకు వేటకు వెళ్లరాదని ఆయన స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు.

# ఈనెల 19న రాజంపేటకు వైఎస్ జగన్



**రాజంపేట ప్రతినిధి ఆగస్టు 16 పల్లె వెలుగు:** వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈనెల 19న రాజంపేట మండలం ఆకేపాడు గ్రామానికి రానున్నారని రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి తెలిపారు. వైఎస్ జగన్ హెలికాప్టర్ లో దిగడానికి ఆకేపాడు గ్రామం వద్ద జరుగుతున్న పనులను ఆయన శనివారం పరిశీలించారు. తన తమ్ముడి కుమారుడి రిసెప్షన్లో పాల్గొనడానికి జగన్ రానున్నారనిఆయన తెలిపారు. రానున్నరెండు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది: జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అమలాపురం ఆగస్టు 16: ఆంధ్రప్రదేశ్ విపత్తుల నిర్వ హణ స్పందన సంస్థ వాతావరణ హెచ్చరికల నేపథ్యంలో రానున్న రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడించారు శనివారం జిల్లా కలెక్టర్ జిల్లాస్థాయి అధికారులతో టెలి కానారేన్స్ నిర్వహించి వాతావరణ పరిస్థితులను ద ృష్టిలో ఉంచుకొని అప్ర మత్తంగా ఉండాలని సూచించారు. కోనసీమ జిల్లాలోని డ్రైన్లు కాలువల గట్లు పూడికలు తొలగిం చాలని సముద్రంలోనికి చేపల వేటకు వెళ్లిన మత్స్యకారుల వివరాలు తెలుసుకోవాలని వెనుకకు రప్పించాలని, అదేవిధంగా రానున్న రెండు రోజులు మత్స్యకారులు ఎవరు సముద్రంపై వేటకు వెళ్ళ రాదని సూచించారు. కోనసీమ జిల్లాలోని ప్రజలు అత్యవసర పరిస్థితులు ఉంటే మాత్రమే బయటకు రావాలని అదేవిధంగా ఎటువంటి ప్రయాణాలు చేయరాదనీ ప్రజానీకానికి తెలియజే యాలన్నారు. కోనసీమ జిల్లా కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నందు 08856 293104 ఫోను సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందనీ అత్యవసర పరిస్థితులలో ఈ నెంబర్లో సంప్రదించి సహాయం కోరవ చ్చునన్నారు డివిజన్లో స్థాయిలలో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.జిల్లా విద్యాశాఖ అధికారులు జిల్లాలోని అన్ని పాఠశా లలో భవన స్థితిగతులను పరిశీలించి శిథిలావస్థలో ఉన్న ఎడల అవసరమైతే మరియొక పాఠశాలకు విద్యార్థినీ విద్యార్థులను తరలించాలని ఆదేశించారు అందరూ డివిజనల్ అధికారులు తమ పరిధిలోని రెవిన్యూ పోలీస్ ఎలక్ట్రికల్ అధికారులతో సమావేశం నిర్వహించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగ కుండా తగు చర్యలు తీసు కోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# 3 కోట్లతో జీలుగుమిల్లిలో బి టీ రోడ్డుకు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ శంకుస్థాపన.



**ఏలూరుచీఫ్ బ్యూరో, ఆగస్టు 16 : పల్లె వెలుగు:** జీలుగుమిల్లిలో రూ: 3 కోట్ల వ్యయంతో నిర్మించ తలపెట్టిన %దీ% రోడ్డుకు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ శంకుస్థాపన చేశారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో దారుణంగా తయారైన రహదారులను ఒక్కటొక్కటిగా నిర్మించుకుంటూ వస్తున్నామని ఎంపీ పుట్టా మహేష్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. పోలవరం, చింతలపూడి నియోజకవర్గాల్లో ఈరోజు సుడిగాలి పర్యటన చేసి పలు అభివ ృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ చివరిగా జీలుగుమిల్లిలో రోడ్డుకు శంకుస్థాపన చేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు మండల టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మహానందీశ్వర స్వామివారికి భక్తులు విరాళాలు





**మహానంది ఆగస్టు 16 పల్లె వెలుగు::-** మహానంది పుణ్యక్షేత్రంలో కొనసాగుతున్న శ్రీ మహానందీశ్వర స్వామివారి నిత్యాన్నదాన పథకంకు హైదరాబాద్ కు చెందిన గున్న ప్రతాపరెడ్డి రూ.10,000 విరాళం అందజేశారు.మరియు మద్దూరు గ్రామంకు చెందిన అన్నపురెడ్డి కేతన్ రెడ్డి శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివారి స్వామివారి కళ్యాణంకు రూ.10,116,అభిషేకం రూ.5116,కుంకుమార్చనకు రూ.5116 విరాళంగా అందజేశారు.దాతలను ఆలయ పర్యవేక్షకులు శశిధర్ రెడ్డి అభినందించి,తీర్థప్రసాదాలు,సంబంధిత రసీదులు అందజేశారు.

# శ్రీశైల భ్రమరాంబ దేవికి బంగారు హారం సమర్పణ



**శ్రీశైలం ఆగస్టు 16 పల్లె వెలుగు:** )న శ్రీ తుగ్గిలి నాగేంద్ర, హైదరాబాద్ వారు కుటుంబ సభ్యులతో కలిసి 100 గ్రాములతో తయారు చేయించిన బంగారు హారాన్ని (కాసులపేరు) దేవస్థానమునకు సమర్పించారు. అమ్మవారి ఆలయప్రాంగణంలోని ఆశీర్వచనమండపంలో దాతలు ఈ బంగారు హారాన్ని కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావుకు అందజేశారు.అనంతరం వీరికి తగు రశీదును అందజేసి వేదాశీర్వచనముతో శ్రీస్వామిఅమ్మవార్ల శేషవస్త్రాలను, ప్రసాదాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమములో వేదపండితులు గంటి రాధక ృష?మూర్తి, అమ్మవారి ఆలయం ఇన్స్పెక్టర్ కె. మల్లికార్జున తదితరులు ఉన్నారు.

# శికృష్ణజన్మాష్టమి వేడుకలు



**ఆలేరు ఆగస్టు 16 (పల్లె వెలుగు:** క్రిషా?ష్టమి వేడుకలకు రారా క ృష?య్యమా శ్వాసకు శ్రుతి నీవే రారా క ృష?య్యనీ పాద స్పర్శతో పునీతమయ్యె యమున అమ్మ నీ పాద స్పర్శతో ధన్యత చెందె పుడమి అమ్మనీ చిన్ని పాదాల చిరుగజ్జెల సవ్వడితో మా మదిన కోటి కాంతులు వెలిగించినావునీ ముద్దు లొలుకు అడుగులతో మాఇంటిని పావనం చేసినావునీ వేణుగానంతో మమతను పంచిననావుచిలిపి క ృష? మా మనసే వెన్నగా మార్చాముఆరగించి మమ్ము ముక్తి నీయుము చిలిపి క ృష? అలుక మానరా అల్లరి క ృష?య్యమా భక్తిభావపు సాక్ష్యమై కదలి రారా క ృష?య్యఈ జన్మాష్టమి సందర్భంగా శ్రీక ృష?డు చింతలన్నింటినీ దోచుకుని, మీకు ప్రేమ, ఆనందం, శాంతి, ఆనందాన్ని ప్రసాదించాలని కోరుకుంటూ రచన మంజుల పత్తిపాటిమాజీ డైరెక్టర్ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ యాదాద్రి భువనగిరి జిల్లాతెలంగాణ రాష్ట్రం చరవాణి 9347042218

# “స్త్రీ శక్తి” ఉచిత బస్సు పథకం ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్.





**ఏలూరుచీఫ్ బ్యూరో ఆగస్టు 16 : పల్లె వెలుగు**: జంగారెడ్డిగూడెం బస్సు డిపో దగ్గర “స్త్రీ శక్తి” ఉచిత బస్సు పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పాల్గొన్నారు. ఈసందరరేగా కార్యక్రమానికి హాజరైన మీడియాను, ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ.. చంద్రబాబు గారి నాయకత్వంలో మన కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా సూపర్ 6 తో పాటు అన్ని హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోంది. ఆర్థిక సమస్యలు ఉన్నా ఇప్పటికే దాదాపు 90 శాతం హామీలను అమలు చేసిందన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. సంక్షేమ పథకాలతో పాటు, పరిశ్రమలు పెట్టిస్తూ చంద్రబాబు గారి నాయకత్వంలో అభివృద్ధి కార్యక్రమాలు కూడా చేస్తున్నామన్నారు. అధికారంలోకి రాగానే పెన్షన్ 4 వేలకు పెంచామని, ?పేదలకు 5 రూపాయలకే భోజనం పెట్టే అన్న క్యాంటీన్ లను పునరుద్ధరించామని, గత ఏడాది అక్టోబర్ నుంచి పేదలకు ఏటా 3 గ్యాస్ ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం అమల్లోకి తీసుకువచ్చాం. వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు ఇచ్చే భృతి 20 వేలకు పెంచాం. మొన్న ఆగస్టు 2న అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రారంభించి, తొలి విడతగా 46.86 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ. 7 వేలు చొప్పున 3 వేల కోట్లకు పైగా జమ చేయడం జరిగింది. అంతకుముందు తల్లికివందనం పథకాన్ని కూడా అమలు చేసి, విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ. 13 వేలు చేయడం జరిగిందని, ఇంటికి ఒకరికి కాదు, మీ ఇంట్లో చదువుకునే పిల్లలు ఎంతమంది ఉంటే అంత మంది పిల్లలకు ఒక్కొక్కరికీ 13 వేల చొప్పున ఇచ్చిన ఏకైక ప్రభుత్వం మా కూటమి ప్రభుత్వం అని చెప్పారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. తాజాగా ఇప్పుడు మహిళలకు అందిస్తున్న మరో వరం “స్త్రీ శక్తి “ ఉచిత బస్సు పథకం అని, బస్సులో కండక్టర్ కి మీ ఆధార్, రేషన్ కార్డు, ఓటర్ ఐడీ కార్డు ఏదైనా చూపించి రాష్ట్రంలో ఎక్కడినుంచి ఎక్కడికైనా ప్రయాణం చెయ్యొచ్చు అని ఎంపీ పుట్టా మహేష్ స్పష్టం చేశారు. ఆర్డినరీ, పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ సహా 5 రకాల బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణం చెయ్యొచ్చని ఎంపీ వెల్లడించారు. అవకాశాన్ని రాష్ట్రంలోని మహిళలంతా ఉపయోగించుకొని, సురక్షిత ప్రయాణాలు చేయవలసిందిగా కోరుతున్నామన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ఈ సందరరేగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, నేను ఎంపీ అయిన తర్వాత ఏలూరు పార్లమెంట్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి ఎంపీ గుర్తుచేసారు. పోలవరానికి కేంద్ర నిధులు విడుదల, వందేభారత్ ట్రైన్ కి ఏలూరులో హాల్టు, రైల్వే క్రాసింగుల వద్ద ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఏలూరు పరిసర ప్రాంతాల ప్రజల కోసం 12 రైలు ఓవర్ బ్రిడ్జిలు మంజూరు చేయించడం వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ చెప్పారు. ?గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన అనేక రహదారులను నిర్మించుకున్నాం. కరెంట్, తాగునీరు వంటి సమస్యలు ఎక్కడ నా దృష్టికి వచ్చినా స్పందించి సమస్యను పరిష్కరిస్తున్నామని, ఈ ప్రాంత ప్రజలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న కొవ్వూరు - భద్రాచలం రైల్వే లైన్ డీపీర్ రెడీ చేయించాం, పనులు కూడా త్వరలో మొదలవ్వబోతున్నాయన్నారు?అలాగే కోకో, పొగాకు, పామాయిల్, కొల్లేరు రైతుల సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకువెళ్లి వారి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని , సీలింగ్ తొలగించి రైతులు అధికంగా పండించిన పొగాకును విక్రయించుకోవడానికి కేంద్ర వాణిజ్య మంత్రి తో మాట్లాడి ఒప్పించడం జరిగిందని, ఆయిల్ పామ్ కు ఫిక్స్డ్ ధరను నిర?యించి రైతులను ఆదుకునేందుకు కూడా ఢిల్లీ లో ప్రయత్నిస్తున్నానని ఎంపీ వివరించారు. ?ఈ విధంగా సమస్యలు పరిష్కరిస్తూ, అభివృద్ధి పనులు చేపడుతూ మన ఏలూరు నియోజకవర్గాన్ని ఉత్తమ లోక్ సభా నియోజకవర్గంగా నిలిపేందుకు శాయశక్తులా కృషి చేస్తున్న నాకు ఎల్లప్పుడూ మీ ఆశీస్సులు అందించి ఆశీర్వదించాలని పుట్టా మహేష్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీతో బాటు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, ట్రైకార్ ఛైర్మన్ బొరగం శ్రీనివాసరావు, ఇతర స్థానిక నేతలు పాల్గొన్నారు






# ఆచార సంప్రదాయాలు మనిషి జీవన గమనంలో కీలక పాత్ర ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్





**దెందులూరు చీఫ్ బ్యూరో ఆగస్టు 16 పల్లె వెలుగు**: “ఆచార సాంప్రదాయాలు మనిషి జీవన గమనంలో కీలక పాత్ర పోషిస్తాయని, అటువంటి ఆచార, సాంప్రదాయాలు పరిరక్షణకు కూటమి ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని” దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు శ్రీకృష? జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని, దెందులూరు శాసనసభ నియోజకవర్గ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ యాదవ్ తో కలిసి నియోజకవర్గంలోని పలు ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీకృష? జన్మదినోత్సవం సందరరేగా జరిగిన ఉత్సవాల ఏర్పాట్లు, భక్తుల సౌకర్యాలు, ఆలయాలలో ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందరరేగా ఆలయాలకు విచ్చేసిన ఏలూరు ఎంపీ పుట్ట మహేష్ యాదవ్ గారికి, దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ గారికి శ్రీకృష? జన్మాష్టమి వేడుకల నిర్వాహకులు, ఆలయ కమిటీ నిర్వాహకులు , స్థానిక కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఘన స్వాగతాలు పలికి, శాలువాలతో సత్కరించి, పూజల అనంతరం తీర్థప్రసాదాలు, జ్ఞాపికలు అందజేశారు..

దెందులూరు మండలంలోని చల్ల చింతలపూడి గ్రామం యాదవుల పేటలో జరిగిన శ్రీకృష? జన్మాష్టమి వేడుకల్లో ఏలూరు ఎంపీ పుట్ట మహేష్ యాదవ్ , దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి వేడుకల్లో భాగమయ్యారు.

అనంతరం దెందులూరు మండలం పోతునూరు గ్రామంలో జరిగిన శ్రీకృష? జన్మాష్టమి వేడుకల్లో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పాల్గొని స్వామివారి కే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందరరేగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ, “భగవాన్ శ్రీకృషు?డు ధర్మాన్ని నిలబెట్టిన మహనీయుడు అని, ఆయన బోధించిన గీతా ఉపదేశాలు నేటికీ సమాజానికి మార్గదర్శకాలు” అని పేర్కొన్నారు. అలాగే ప్రజలందరికీ శ్రీకృష? ఆశీస్సులు లభించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీ ,ఎమ్మెల్యే తో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# సర్దార్ గౌతు లచ్చన్న సేవలు మరువలేనివి

## కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు..



**కొత్తపేట చీఫ్ బ్యూరో ఆగస్టు 16 పల్లె వెలుగు**: 0ంతంతంతంతసర్దార్ గౌతు లచ్చన్న దేశానికి అందించిన సేవలు మరువలేనివని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కొనియాడారు. గౌతు లచ్చన్న జయంతి సందరరేగా శనివారం వాడపాలెంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాలో మారుమూల బారువ గ్రామంలో ఒక సామాన్య కుటుంబంలో పుట్టిన గౌతు లచ్చన్న మన దేశ స్వాతంత్రం కోసం గాంధీజీ, పటేల్, ఆచార్య ఎన్జీరంగా వంటి నాయకులతో కలిసి ఎన్నో ప్రజా ఉద్యమాలు చేశారన్నారు. ఆంగ్లేయుల కాలంలో తనదైన పోరాటాలతో జైలు జీవితం సైతం అనుభవించి ఉక్కు మనిషిగా పేరు పొందారని గుర్తు చేశారు. భారతదేశంలో సర్దార్ అనే బిరుదు ఇద్దరికీ మాత్రమే వుండగా వారిలో ఒకరు సర్దార్ వల్లభాయ్ పటేల్ కాగా రెండవ వారు సర్దార్ గౌతు లచ్చన్న అని కొనియాడారు.లచ్చన్న బడుగు, బలహీన వర్గాల కోసం ఎంతగానో తపించేవారని ఆయన కొనియాడారు. కొత్తపేట నియోజకవర్గంతో ఆయనకు ప్రత్యేక అనుబంధం ఉందని, తనపై ఆయన అభిమానం, వాత్సల్యం చూపేవారని పాత రోజుల్ని గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాస్,మిద్దె ఆదినారాయణ,గనిశెట్టి వీరేష్,బొక్క ప్రసాద్,బండారురాజేష్,గుబ్బల



మూర్తి,మెర్ల గోపాలం,కడలి భీమేశ్వరరావు మరియు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్



# ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణ

**ఏలూరుచీఫ్ బ్యూరో, ఆగస్టు 16 : పల్లె వెలుగు**: ఏలూరు పట్టణం ఏటిగట్టులోని యాదవ సంఘం భవన్ లో శ్రీకృషా?ష్టమి వేడుకల్లో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పాల్గొన్నారు. యాదవ సంఘం సభ్యులు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు ఘన స్వాగతం పలికారు. శ్రీకృషు?నికీ ప్రత్యేక పూజలు నిర్వహించిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అందరికి సౌభాగ్యం, ఆనందం, ఆరోగ్యం, విజయాలు కలగాలని కోరుకుంటూ శ్రీ కృషా?ష్టమి శుభాకాంక్షలు తెలుపడం జరిగింది.ప్రత్యేక పూజల అనంతరం తీర్థప్రసాదాలు తీసుకోని శ్రీకృషా?ష్టమి వేడుకలను ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష?య్య తో కలిసి ప్రారంభించడం జరిగింది. చిన్నారులు, మహిళలతో కలిసి ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్.ఈ సందరరేగా మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ.. కృషా?ష్టమి అంటే తనకు





# మన్యంలో విభిన్న వాతావరణం

బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో మన్యంలో శనివారం విభిన్నమైన వాతావరణం నెలకొంది. గత కొన్నాళు ్లగా ఏజెన్సీలో ముసురు వాతావరణం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. దానికి అల్పపీడనం తోడు కావడంతో ఎప్పుడు ఎటువంటి వాతావరణం నెలకొంటుందో తెలియని పరిస్థితి ఏర్పడింది. శనివారం తెల్లవారుజామున పొగమంచు కురవగా ఉదయం వేళలో జల్లులతో కూడిన వర్షం పడింది. కాని పది గంటల తర్వాత మబ్బు వాతావరణం నెలకొంది. మళ్లీ ఒంటి నుంచి వాతావరణం పూర్తిగా మారిపోయి భారీ వర్షం కురిసింది. అయితే జిల్లా కేంద్రం పాడేరులో కంటే ఘాట్ మార్గంలో కుండపోతగా వర్షం కురిసింది. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సుమారు గంట సమయం భారీ వర్షం కురిసింది. దీంతో ఘాట్‌లోని మంచు మేఘాలు అలముకున్నాయి. వాహనదారులు లైట్లు వేసుకుని రాకపోకలు సాగించారు. కేవలం గంటన్నర వ్యవధిలోనే స్థానిక ఘాట్ మార్గంలో భారీ వర్షం. మంచు మేఘాలతో విభిన్నమైన వాతావరణం నెలకొంది.

**స్థిరంగా గరిష‘ ఉషో?గ్రతలు**

మన్యంలో ముసురు వాతావరణం కొనసాగుతున్నా గరిష‘ ఉషో?గ్రతలు మాత్రం స్థిరంగానే కొనసాగుతున్నాయి. దీంతో శనివారం కొయ్యూరులో 32.9 డిగ్రీల సెల్సియస్ గరిష‘ ఉషో?గ్రత నమోదుకాగా జి.మాడుగులలో 28.8, అనంతగిరిలో 28.6, చింతపల్లిలో 27.7, పాడేరులో 27.6, పెదబయలులో 27.0, దుంబ్రిగుడలో 26.0, అరకులోయలో 25.7, ముంచంగిపుట్టులో 24.6 డిగ్రీల సెల్సియస్ ఉషో?గ్రతలు నమోదయ్యాయి.



## పాడేరు నుంచి వివిధ ప్రాంతాలకు వెలుతున్న మహిళా ప్రయాణికులు



సూపర్ సిక్స్ పథకాల్లో ఒకటైన స్త్రీశక్తి పథకం కింద మహిళలు ఉచిత బస్సు ప్రయాణానికి విశేష స్పందన వస్తోంది. తొలి రోజు బస్సుల్లో ప్రయాణించిన మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. ఏజెన్సీలోని అరకులోయ, అనంతగిరి, దుంబ్రిగుడ ప్రాంతాలకు చెందిన గిరిజనులు విజయనగరం జిల్లా శృంగవరపుకోటకు ఎక్కువగా వెళుతుంటారు. చింతపల్లి, జీకేవీధి, కొయ్యూరు ప్రాంతీయులు నర్సీపట్నం, తుని ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తుంటారు. పాడేరు, జి.మాడుగుల, హుకుంపేట, పెదబయలు, ముంచంగిపుట్టు ప్రాంత ప్రజలు చోడవరం, అనకాపల్లి, విశాఖపట్నం వెళు తుంటారు. ఈ క్రమంలో గిరిజన ప్రాంతం నుంచి ఆయా ప్రాంతాలకు రాకపోకలు సాగించే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఎంతగానో ఉపయోగపడుతోంది. ఉదాహరణకు ముంచంగిపుట్టు మండలానికి చెందిన పలువురు పిల్లలు విశాఖపట్నం మధురవాడ ప్రాంతంలో చదువుకుంటున్నారు. పిల్లలను చూడాలనుకునే తల్లులు నేరుగా ముంచంగిపుట్టు నుంచి మధురవాడ వెళ్లే బస్సులో ఉచితంగా రాకపోకలు సాగించవచ్చును. ఇలా ఏజెన్సీ నుంచి ఇతర మండలాలతో పాటు ఉమ్మడి విశాఖపట్నం ప్రాంతాల్లోనూ ఉచితంగానే రాకపోకలు సాగించే అవకాశం రావడంతో గిరి మహిళలు ఉబ్బితబ్బిబ్బయిపోతున్నారు. వారపు సంతలకు వెళ్లే గిరిజన మహిళలకు ఉచిత ప్రయాణంతో మరింత ఊరటగా ఉంటుంది.

**ఘాట్‌మార్గం ఆంక్షలు సడలింపుతో సంతోషం** మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంలో ఘాట్ మార్గాల్లో అవకాశం లేదనే విషయం తెలుసుకున్న గిరిజన మహిళలు తీవ్ర నిరాశకు గురయ్యారు. ఈక్రమంలో మన్యంలోని పరిస్థితులను ‘ఆంధ్రజ్యోతి’ ‘స్త్రీశక్తికి అడ్డంకి’ శీర్షికన ప్రచురించిన కథనానికి ప్రభుత్వం స్పందించింది. ఘాట్ మార్గం అనే ఆంక్షలను తొలగించింది. దీంతో ఏజెన్సీలోని మహిళలకు ఎక్కడికైనా ఉచిత ప్రయాణం చేసే అవకాశం దక్కడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఆర్‌టీసీ అధికారుల ప్రతిపాదనలతో స్థానిక డిపోకు 10 నుంచి 15 బస్సులు అదనంగా ప్రభుత్వం సమకూర్చితే మన్యంలో పూర్తిస్థాయిలో స్త్రీశక్తి పథకం అమలవుతుందని పలువురు అంటున్నారు.

**ఇచ్చిన మాట నేరవేర్చిన చంద్రన్న**గల్లంగి జయంతి, జాంకారవలస, దుంబ్రిగూడ మండలంఎన్నికల ముందు మహిళలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు అమలు చేస్తూ చంద్రన్న మాట నిలబెట్టుకున్నారు. మన్యంలో స్త్రీశక్తి పథకంలో భాగంగా ఏర్పాటు చేసిన ఉచిత బస్సు ప్రయాణం గిరిజన ప్రాంత మహిళలకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తున్నది. ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని సక్రమంగా అమలు చేయడంతో కూటమి ప్రభుత్వం ప్రజల మన్ననలను, ఆదరాభిమానాలను పొందుతుంది.

**ఆనందంగా ఉంది..**

**లకే తేజావతి, వర్తనాపల్లి, పాడేరు మండలం** గిరిజన మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం ఏర్పాటు ఎంతో ఆనందంగా ఉంది. ఆర్థికంగా ఇబ్బందులు పడే గిరిజన ప్రాంత మహిళలకు ఎక్కడికి వెళ్లిన ఫ్రీ బస్సు సౌకర్యం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు. పథకాల అమలులో కూటమి ప్రభుత్వం చొరవ చూపడం శుభపరిణామం.

**మహిళల పక్షపాతి కూటమి ప్రభుత్వం నిక్కుల గంగమ్మ, సీతగుంట, పెదబయలు మండలం** అల్లూరి జిల్లాలో అన్ని రూట్‌లకు ఉచిత బస్సులను ఏర్పాటు చేసి కూటమి ప్రభుత్వం మహిళల పక్షపాతిగా నిరూపించుకుంది. మహిళల సంక్షేమానికి ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్లు, డ్వాక్రా రుణాలు అందించారు. ఇప్పుడు ఎక్కడికి అయినా వెళ్లడానికి మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం కల్పించి మహిళల హృదయాల్లో చంద్రబాబు చెరగని ముద్ర వేసుకున్నారు.

# పావనతుంగాతీరం.. నిరంతర వేదసౌరభం.

### -అణువణువున ఆధ్యాత్మిక పరిమళాల సౌగంధం
### -వేద విశ్వవిద్యాలయానికి చేరువలో శ్రీమఠం విద్యాపీఠం

**మంత్రాలయం ఆగష్టు16 పల్లె వెలుగు: (ప్రతినిధి)** పావన తుంగాతీరంలో సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం ఆసాంతం వేదపరిమళాలతో, యగ్న యాగాదులు, క్రతువులతో సమ్మిళితమై ఆస్వాదకులకు పుణ్యధామమైంది. శ్రీరాఘవేంద్రస్వామి కొలువైన మంత్రాలయం శ్రీమఠం నేతృత్వంలో పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థుల సారథ్యంలో కొనసాగిన సంస్కృత విద్యాపీఠంలో వేదపరిమళాల గుబాలింపు దశదిశల వ్యాప్తి చెందింది. వివరాలలోకి వెళ్ళితే.... పరమపూజ్య శ్రీసుజయీంద్ర తీర్థుల ఆశయం మేరకు ఆయన వారసులైన పరమపూజ్య శ్రీసుశమీంద్ర తీర్థులు మంత్రాలయంలో శ్రీమఠానికి అనుబంధంగా శ్రీగురుసార్వభౌమ సంస్కృత విద్యాపీఠం ఏర్పాటు చేశారు. వేదాధ్యయణానికి విద్యార్థులు అంచెలంచెలుగా ఎదుగుతూ రావటం జరుగుతోంది. వందలాది మంది విద్యార్థులు సంస్కృతంతో పాటు ఇతర శాస్త్రాలను, వేదాలను అభ్యసిస్తున్నారు. సంస్కృతంలో నిషా?తులైన సుమారు 25 మందికిపైగా పండితులు ఇక్కడ అధ్యాపకులుగా విధులు నిర్వహిస్తున్నారు. ఈవిద్యా వనంలో నాలుగు వేదాలలో మాత్రమే విద్యార్థులు ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. ఈవేద విద్యాలయంలో ద్వైతవేదాంతం, తర్కశాస్త్రం, వ్యాకరణ శాస్త్రం, అలంకార శాస్త్రం మొదలగు శాస్త్రాలలో కూడా బోధన కొనసాగుతోంది. అంతే కాకుండా వేదభాష్యం, కంప్యూటర్ శిక్షణతో పాటు ఇక్కడి సంస్కృత విద్యాపీఠం విద్యార్థులకు సామాజిక పరిజ్ఞాణం కొరకు ఇతర పాఠ్యాంశాలను బోధించే ఏర్పాటు చేయటానికి శ్రీమఠం పీఠాధిపతులు శ్రీసుభుదేంద్ర తీర్థులు దృష్టి సారించడం వల్ల ఇక్కడి విద్యార్థులు సమాజంలోని అన్నిరంగాల్లో రాణించే అవకాశాలు ఉంటాయని చెప్పవచ్చు. ఇక్కడ విద్యాధ్యయనం చేసిన వేద విద్యార్థులు తిరుపతి, చెన్నై, అనంతపురం, హైదరాబాదు, గుల్బర్గా, మహబూబ్ నగర్ తదితర ప్రాంతాల్లో ఉన్న సంస్కృత విద్యాపీఠాలలో,ఆలయాలలో, మఠాల్లో అధ్యాపకులుగా, పురోహితులుగా కొనసాగు తున్నారు. ఈవేద విద్యాలయంలో భారత, భాగవత, రామాయణ ఇతిహాసాలతో పాటు అష్టాదశ పురాణాలు, వేదాంతంకు సంబంధించిన తాలపత్ర గ్రంథాలు 200 పైగా,1000కి పైగా లిఖిత గ్రంథాలు ఉన్నట్లు శ్రీమఠం పండితులు పేర్కొంటున్నారు. ఇక్కడ వేద విద్యను అభ్యసించే విద్యార్థులకు ఉచిత విద్య, భోజన, వసతి సదు పాయాలను శ్రీమఠం యాజమాన్యమే కల్పిస్తోంది. ఈవిద్యాపీఠం ప్రిన్సిపాల్ గా డాక్టర్ వాదిరాజాచార్యులు కొనసాగుతున్నారు. ఇదిలా ఉండగా గతంలో కర్నాటక రాష్ట్ర అప్పటి ముఖ్యమంత్రి హోదాలో యడ్యూరప్ప సంస్కృత విద్యాపీఠం స్థాయిని కల్పిస్తామని హామీనివచవడం జరిగింది. ఈకారణంగా శ్రీమఠం రు 3.50 కోట్ల అంచనాతో శ్రీమఠం గోశాల సమీపంలో సువిశాలమైన స్థలంలో విశ్వవిద్యాలయ భవన నిర్మాణానికి అంకురార్పన జరిగింది. వేదవిద్యార్థులకు భవిష్యనిధి- (డాక్టరు వాదిరాజాచార్యులు, ప్రిన్సిపాల్)సంస్కృత విద్యాపీఠం. శ్రీరాఘవేంద్రస్వామి మఠం ఆధ్వర్యంలో గురుసార్వభౌమ సంస్కృత విద్యాపీఠంలో విద్యను అభ్యసించిన విద్యార్థులకు భవిష్యనిధి ఏర్పాటుచేసి విద్యార్జన పూర్తిచేసిన విద్యార్థులకు సంస్కృత విద్యాపీఠం ప్రత్యేకత అని ఆయన పేర్కొన్నారు. శ్రీరాఘవేంద్ర స్వామికి భక్తులు సమర్పించిన విరాళంలో ప్రతి పేద విద్యార్థికి రు 38 వేల రూపాయలను వారివారి పేరున బ్యాంకులో ఫిక్సెడ్ డిపాజిట్ చేయడం జరిగిందని డాక్టరు వాదిరాజా చార్యులు పేర్కొన్నారు. వేదవిద్యార్థి చివరి ఘట్టం శ్రీమన్యాయసుదాధ్యయనం పూర్తి చేసేసరికి 12 సంవత్సరాలు పడుతుందని ఈలోగా ఫిక్సెడ్ డిపాజిట్ లక్ష రూపాయలకు పైగా అవుతుందని ఆ డబ్బు విద్యార్థి బయటకు వెళ్ళిన తర్వాత ఏదైనా ఉద్యోగం వచ్చేవరకూ పోషణకు ఉపయోగపడుతుందన్నది పీఠాధిపతులు శ్రీసుభుదేంద్ర తీర్థుల ఆశయమని ప్రిన్సిపల్ డాక్టరు వాదిరాజాచార్యులు వివరించారు. దీనికి అదనంగా పీఠాధిపతులు మరో లక్ష రూపాయలను ఇవ్వడం జరుగుతోందని ప్రిన్సపాల్ డాక్టరు వాదిరాజాచార్యులు తెలిపారు.

## గొట్టాలు పట్టుకొని తిరిగే వారు, -యూట్యూబ్ ఐడి పెట్టుకొని చెలామణి అవుతున్నవారు

### -అసలు జర్నలిస్టులు కారు:

**మంత్రాలయం ఆగష్టు16 పల్లె వెలుగు: (ప్రతినిధి)** హైకోర్టు తీర్పు. రిపోర్టర్ అని చెప్పు కొనే వారికి చెంపపెట్టు. యూట్యూబ్, ఆర్ఎన్ఐ లేని పత్రికల ఐడి కార్డులా ఆర్ఎన్ఐ లేకుంటే పత్రిక కాదు, పాంప్లెట్ అదికనీస డిగ్రీ అర్హత లేకుంటే రిపోర్టర్ కానే కాదు. పదవ తరగతి చదవని వారు కూడా ప్రదాన పత్రికలకు రిపోర్టర్లు అయ్యారు.దాదాపు 75 శాతం మంది అర్హత లేని వాళ్లే రిపోర్టర్ గా చలామణి. వీళ్లకు సమస్యలు అసలే రాయడానికి రాదు, వాట్సాప్ గ్రూప్ బ్యాచ్ రిపోర్టర్లు వాళ్లకు ఓ అర్హత ఉండదు, ఓఅక్షరం రాయటానికి రాదు, ఒక సమస్య గుర్తించడం తెలియదు, యూట్యూబ్ ఛానల్ పెట్టుకొని సీఈఓలు అంటారు, ఆర్ ఎన్ ఐ అనుమతులు లేని పత్రికలు పాంప్లెట్. వాటికి కూడా ఐడి కార్డు సృష్టించి రిపోర్టర్లను జాయిన్ చేసుకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. పాంప్లెట్లోకి కూడా రిపోర్టర్లను పెట్టుకోవడం ఇప్పుడు సర్వసాధారంగా మారంది.మార్కెట్లో చాలా పత్రికలకు ఆర్.ఎన్.ఐ గుర్తింపు లేదు. వాటిలో పనిచేసే రిపోర్టర్లు నకిలీ రిపోర్టర్ గా పరిగణించబడతారు. జర్నలిస్ట్ అని చెప్పు కొనే వారికి తగిన అర్హతలు ఉండాలి. నేడు పుట్ పాత్ పూలబండి నడుపు వారినుంచి.మెకానిక్ పని చేసే పరిశ్రమలో వారు కూడా జర్నలిస్టు అంటూ చెప్పుకు తిరుగు తున్నారు. జర్నలిజంలో ఉండే వారు కనీస విద్యా అర్హత డిగ్రీ ఉండాలి. అది కూడా సంస్థ ఐడి పొంది ఉండాలనే నియమాలు ఉన్నాయి. కనీసం న్యూస్ ఏ విదంగా రాయలేని వారు కూడా జర్నలిస్టు అంటూ చెప్పు కొను చున్నారు. కొన్ని ప్రధాన పత్రికలలో పనిచేసే వారు కనీసం పదవ తరగతి కూడా పాస్ కానీ వాళ్లు చాలామంది జర్నలిస్టులు అయిపోయారు. ప్రభుత్వ స్థలాలు కొట్టేస్తున్నారు. రిపోర్టర్ అని చెప్పుకోని తిరుగు తున్నారు. వారికి కనీస విద్యార్హత లేకున్నా జర్నలిస్టు బోర్డు పెట్టుకొని ప్లాట్స్ మింగేస్తున్నారు. నేడు జర్నలిజంలో నైతిక విలువలు లేకుండా పోతున్నాయి. కనీస విద్యార్హత లేని వారుసంస్థలకు డబ్బులు కట్టి అక్రీడిడేషన్ కార్డు కొనుక్కొని జర్నలిజం అంటే చులకన భావం తెస్తున్నారు. అక్షరం విలువ తెలియని వారు కూడా జర్నలిస్టులుగా కొత్త అవతారం ఎత్తుతున్నారు. కనీస విద్యా అర్హత లేని ఇలాంటి వారు తెలంగాణ, ఆంధ్ర వ్యాప్తంగా చాలామంది ఉన్నారు. దాదాపు 75 శాతం మంది నకిలీ రిపోర్టర్లే రాజ్యమేలు తున్నారు. వాట్సప్ గ్రూపులలో వచ్చిన వార్తలు యధావిధిగా పెట్టి రిపోర్టర్ అంటూ పెటరేగిపోతున్నారు.

కనీసం వాట్సప్ వార్తలు కూడా ఎడిట్ చేయలేని దరిద్రులు వీళ్లు. జర్నలిజం పేరున చెలామణిలో ఉన్నారని తెలుస్తోంది. యూట్యూబ్ ఛానల్, ఆ టీవీ, ఆర్ ఎన్ ఐ అనుమతి లేని పత్రికలకు రిపోర్టర్లు అనుకునే వాళ్ళు కోర్టు చెప్పిన తీరులో జర్నలిస్టు కారని స్పష్టం అవుతుంది. జర్నలిజం పేరు చెప్పుకొనే వారికి కోర్టు తీర్పు కనువిప్పు తెచ్చింది. వార్త రాయలేని వ్యక్తులు టివిల సంస్థల పేరున జర్నలిజం పేరును దిగజార కుండ తగిన చర్యలు చేపట్టాలి. రాష్ట ప్రభుత్వం స్పందించి

జర్నలిస్టు అనే పదం విలువలు పెంచాలి. కనీస డిగ్రీ అర్హతలు ఉన్న వాళ్లకు డిపిఆర్ఓల సమక్షంలో రాత పరీక్షలు నిర్వహించి పాసైన వారికే అక్రిడేషన్ కార్డు జారీ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలి.

## ఆళ్లగడ్డ రోటరీ క్లబ్ లో 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు 15 పల్లె వెలుగు:** 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం నాడు ఆళ్లగడ్డ పట్టణంలో ఘనంగా జరిగాయి. పట్టణ పట్టణంలోని రోటరీ క్లబ్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసి జెండాను రోటరీ క్లబ్ అధ్యక్షుడు సత్యనారాయణ జెండా ఎగురవేసి జెండా వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు రోటరీ క్లబ్ ప్రధాన కార్యదర్శి బైసాని రవి ప్రకాష్, రిటైర్డ్ ప్రిన్సిపాల్ శంకర్ రెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్త టిఎంసి వేణుగోపాల్ బ్యాంకు సుబ్బారెడ్డి, శబరిష్ సత్యనారాయణ పేరూరు విజయకుమార్ , జూనియర్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ మల్లేశ్వర్ రెడ్డి, రామయ్య, వై సురేష్ కుమార్, మాటీవీ ప్రసాద్, విన్నర్ వీల్ సభ్యులు గాయత్రి కవిత ఉమామహేశ్వరి, ఉషారాణి మిగతా సభ్యులు పాల్గొన్నారు ఈ సందరరేగా 79 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు గురించి అధ్యక్షులు సత్యనారాయణ, మాజీ అధ్యక్షులు టీఎంసీ వేణుగోపాల్ క్లుప్తంగా వివరించారు.




## రోడ్డు ప్రమాదాలపై డ్రైవర్లకు అవగాహన కల్పించిన ఆళ్లగడ్డ సబ్ డివిజన్ పోలీసులు





**ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు 16 పల్లె వెలుగు:** కర్నూల్ రేంజ్ డీఐజీ కోయ. ప్రవీణ్ ఆదేశాలమేరకు నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా సూచనలతో ప్రతి శనివారం “రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం” నిర్వహించబడుతుంది. ఈ సందరరేలో డీఎస్పీ ఆళ్లగడ్డ కే. ప్రమోద్ పర్యవేక్షణలో ఆళ్లగడ్డ సబ్‌డివిజన్ పరిధిలో రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రేవనూరు కోవెలకుంట్ల పోలీస్ స్టేషన్ పరిధిలలో పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత , ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందనిమైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా లైసెన్సులు వాహనాలకు సరైన ధ్రువపత్రాలు కలిగి ఉండాలని మరియు పరిమితికి మించి ప్రయాణికులను సరుకులను రవాణా చేయరాదనిబైక్ లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా , ఓవర్ స్పీడ్ , ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించారు.



## జన్మదిన శుభాకాంక్షలు, ముజిప్ ..




**పల్లె వెలుగు: ఆగస్టు 16 వెలుగోడు:** ఐ టి డి పి శ్రీశైలం నియోజకవర్గం రాజకీయ నేతల స్నేహబంధం షేక్ హుస్సేన్ సాహెబ్ తమ సోదర సమానుడు మరియు అత్యంత సన్నిహితుడైన ముజిప్ కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షల సందేశం యొక్క ప్రాముఖ్యత:షేక్ హుస్సేన్ సాహెబ్ ఈ శుభాకాంక్షల సందేశం రాజకీయ నాయకుల మధ్య వ్యక్తిగత సంబంధాల ప్రాముఖ్యతను చూపుతుంది. ఐ టీడీపీ శ్రీశైలం నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తల మధ్య ఉన్న స్నేహబంధం మరియు సహకారం ఈ సందేశంలో ప్రతిబింబిస్తుంది. ముజిప్ ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్న పాత్ర మరియు వారి జన్మదినం సందరరేగా వచ్చిన ఈ శుభాకాంక్షలు స్థానీయ రాజకీయ నాయకత్వంలో ఉన్న ఐక్యతను సూచిస్తున్నాయి.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com